అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్లటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :224 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 18 - ఫిబ్రవరి - 2026

## వైసీపీ నేతల్లారా... సిగ్గుపడండి!:



లడ్డూ కల్తీని నాటి టీటీడీ ఛైర్మనే ఒప్పుకున్నారన్న అచ్చెన్న

వైసీపీ నేతలు సిగ్గులేకుండా ఎదురుదాడి చేస్తున్నారని విమర్శ

హెరిటేజ్‌పై ఆరోపణలకు దమ్ముంటే సభలో ఆధారాలు చూపాలని సవాల్

జగన్ డిక్లరేషన్ ఇవ్వకపోవడాన్ని ప్రశ్నించిన మంత్రి

తప్పు చేసిన వారు శిక్ష అనుభవిస్తారని హెచ్చరిక

అమరావతి : తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో వైసీపీ నేతలపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ.. లడ్డూలో కల్తీ జరిగిందని నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డే స్వయంగా ఒప్పుకున్నాక కూడా, మిగతా..2లో

## ఆపరేషన్ చేయూత ప్రభావం.. లొంగిపోయిన కీలక మావోయిస్టు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిషేధిత మావోయిస్టు సంస్థకు చెందిన కీలక సభ్యుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సీఆర్‌పీఎఫ్ అధికారుల సమక్షంలో లొంగిపోవడంతో అతడికి ప్రభుత్వ సహాయాన్ని అందజేశారు.

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి17 : నిషేధిత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)కు చెందిన బీజాపూర్ ఏరియా కమిటీ సభ్యుడు తాటి మూక అలియాస్ చూటి (25) పోలీసుల ఎదుట లొంగిపోయాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ 81, 141 బెటాలియన్ అధికారుల సమక్షంలో అతను అధికారికంగా సరెండర్ అయ్యాడు. లొంగిపోయిన మావోయిస్టుకు ప్రభుత్వం తక్షణ సహాయం కింద రూ.25,000 ఆర్థిక సహాయం అందజేసింది. ప్రభుత్వ పునరావాస విధానంలో మిగతా..2లో

## కాంగ్రెస్ దాడులకు దిగింది
## ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు



★ మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక సందర్భంగా అధికార పార్టీ కాంగ్రెస్ దాడులకు దిగిందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ నేతలు ఇవాళ (మంగళవారం) ఫిర్యాదు చేశారు.

★ ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ నేతలు కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

## పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖపై
# సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
## త్వరలో ప్రతి జోన్‌లో పర్యటిస్తా

▶▶ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి

▶▶ రోడ్లు శుభ్రంగా లేకుంటే అధికారులపై చర్యలు తీసుకుంటా

▶▶ జీహెచ్‌ఎంసీ విభజనలో తలెత్తిన సమస్యల పరిష్కారాలపై పలు సూచనలు చేసిన సీఎం



హైదరాబాద్: హైదరాబాద్ లోని పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. జీహెచ్‌ఎంసీ విభజనలో తలెత్తిన సమస్యల పరిష్కారాలు సూచించారు. సీఎస్, సీఎంవో సెక్రటరీ, హెచ్‌ఎండీఏ కమిషనర్‌తో కలిసి సీఎం సమీక్ష జరిపారు. పీపీపీ విధానంలో నిర్మాణాలు : హైదరాబాద్‌లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ఆయన సీఎం ఆదేశించారు. ట్రాఫిక్ అధికంగా ఉన్న చోట స్కైవాక్ బ్రిడ్జిలు నిర్మించాలని సూచించారు. అవసరమైన చోట పీపీపీ విధానంలో స్కైవాక్‌లు నిర్మించాలని తెలిపారు. నెక్లెస్‌రోడ్ రైల్వేస్టేషన్ వద్ద మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఆదాయానికి గండి పడకుండా చర్యలు : ప్రకటన బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలని

వివరాలు 2లో..

## కేసీఆర్‌ది ఏ జాతి, జాతిపిత ఎలా అవుతారని
## ఇటీవల రేవంత్ రెడ్డి వ్యాఖ్య

మాది రాణీ రుద్రమ, సమ్మక్క-సారక్కల జాతి అన్న కేటీఆర్

సమైక్యాంధ్ర సంచులు మోసిన వారికి జాతి గురించి ఏం తెలుస్తుందని ప్రశ్న



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి కొంతమంది విమర్శలు గుప్పిస్తున్నారని, ఆయన ఏ జాతికి జాతిపిత అని ఎద్దేవా చేస్తున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమది రాణీ రుద్రమ, సమ్మక్క సారక్క, దొడ్డి కొమురయ్య వంటి తెలంగాణ మహాపురుషుల జాతి అని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, తాము ప్రతిపక్షంలోకి వచ్చాక కేసీఆర్‌ను తూలనాడుతూ కొంతమంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా..2లో

## (ఏఐ) సమ్మిట్ లో నిర్వహణ లోపం వల్ల దేశానికి తలవంపులు



2

★ డిజిటల్ ఇండియా సదస్సులో నగదు చెల్లింపులా

★ బెంగళూరు టెక్ సమ్మిట్ ను చూసి నేర్చుకోండి

★ మోదీ సర్కార్ పై కాంగ్రెస్ విమర్శలు

## ఫ్రాన్స్ సహాయంతో ఎవరెస్టుపైకి
## వెళ్లగలిగే హెలికాప్టర్ తయారు చేస్తాం
### ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ తో భేటీలో మోదీ

● భారత్‌లో తయారయ్యే హెలికాప్టర్లు ప్రపంచమంతా ఎగుమతి అవుతాయి

● క్లీన్ ఎనర్జీ, స్పేస్ వంటి రంగాల్లో భారత్, ఫ్రాన్స్ కలసి పనిచేస్తాయి



ఢిల్లి : భారత్- ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్-ఫ్రాన్స్ దేశాల మధ్యే కాకుండా, ప్రజల మధ్య కూడా సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. పరిశ్రమలే కాదు ఆవిష్కరణల్లోనూ ఫ్రాన్స్, భారత్ సహకరించు కుంటా యన్నారు. ఫ్రాన్స్ దశాబ్దాల తరబడి వ్యూహాత్మక భాగస్వామిగా ఉందని గుర్తు చేశారు. ఫ్రాన్స్ సహాయంతో ఎవరెస్టుపైకి వెళ్లగలిగే హెలికాప్టర్ తయారు చేస్తామని, భారత్‌లో తయారయ్యే హెలికాప్టర్లు ప్రపంచమంతా ఎగుమతి అవుతాయన్నారు. క్లీన్ ఎనర్జీ, స్పేస్ వంటి రంగాల్లో భారత్, ఫ్రాన్స్ కలసి పనిచేస్తాయని వెల్లడించారు. ముంబయిలో జరిగిన భారత్ ఫ్రాన్స్ ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా ఇరువురు దేశాధినేతలు సమావేశమయ్యారు.

## విశాఖ చేరుకున్న
# రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
### స్వాగతం పలికిన గవర్నర్

● విశాఖలో జరిగే ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

● 2026లో పాల్గొనేందుకు నగరానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము


● స్వాగతం పలికిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్, పవన్ కల్యాణ్, డోలా బాల వీరాంజనేయస్వామి



2లో..

అమరావతి : బుధవారం నుంచి విశాఖ సాగర తీరంలో జరిగే ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ-2026లో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ చేరుకున్నారు. రాష్ట్రపతికి గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఇన్ ఛార్జీ మంత్రి డోలా బాల వీరంజనేయ స్వామి, ఎంపీ శ్రీ భరత్, విశాఖ మేయర్ శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్,

## విశాఖలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



2

★ విశాఖపట్నం చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

★ అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026లో ముఖ్య అతిథిగా హాజరు

★ నగరంలో కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు

★ మిలన్ పరేడ్‌తో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్రపతి

## కాంగ్రెస్, బీజేపీలపై
# హరీశ్ రావు ఫైర్

● జెండాలు, అజెండాలు పక్కనపెట్టి దిగజారుడు రాజకీయాలు చేశారని విమర్శ

● ఆ రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేక టీమ్

● కల్వకుంట్ల కుటుంబాన్ని రేవంత్ కాపాడుతున్నారని విమర్శ



వివరాలు 2లో..

హైదరాబాద్: కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం జెండాలు, అజెండాలు పక్కనపెట్టి దిగజారుడు రాజకీయాలు చేశారని విమర్శించారు. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీటీమ్ అంటూ

## ధవలేశ్వరం బ్యారేజ్ గేట్లకు
# రూ.150 కోట్ల నిధులు

ధవలేశ్వరం బ్యారేజ్ గేట్ల మరమ్మతుల కోసం రూ.150 కోట్లు మంజూరు చేసినట్టు మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు.

పాడైపోయిన గేట్లను తొలగించి కొత్త గేట్లను అమర్చనున్నట్లు ఏపీ అసెంబ్లీలో మంత్రి తెలిపారు..



2 లో

రాజమండ్రి, ఫిబ్రవరి 17: ధవలేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ గేట్ల దుస్థితిపై ఏబీఎన్ ఛానల్‌లో వరుసగా కథనాలు ప్రసారం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కీలక ప్రకటన చేశారు. నాడు బ్యారేజ్‌కు నిధులు ఇచ్చిన చంద్రబాబే.. మళ్లీ నేడు ధవలేశ్వరం బ్యారేజ్ కొత్త గేట్ల ఏర్పాటుకు రూ.150 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పాడైపోయిన గేట్లను తొలగించి కొత్త గేట్లను అమర్చనున్నట్టు వెల్లడించారు. బ్యారేజ్‌లోని 117 గేట్లను తొలగించి వాటి స్థానంలో అధునాతనమైన కొత్త గేట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ పనుల ద్వారా గోదావరి జలాలు సమర్థవంతంగా నిల్వ ఉండి, డెల్టా ప్రాంత రైతులకు సాగునీటి సమస్యలు తగ్గుతాయని ఆయన తెలిపారు.

# విశాఖ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

## మొదటి పేజీ తరువాయి

పోలీస్ కమిషనర్ బాగ్చి స్వాగతం పలికారు. నేరుగా ఈస్టర్న్ నావెల్ కమాండ్ చోళకు రాష్ట్రపతి చేరుకున్నారు. ఈ రాత్రి అధికారిక విందులో రాష్ట్రపతి పాల్గొంటారు. ఈ విందులో గవర్నర్ అబ్దుల్ నజీర్, పవన్ కల్యాణ్ తో పాటు భారత నౌక దళ ఉన్నతాధికారులు, విదేశీ నౌకాదళాధిపతులు పాల్గొంటారు. బుధవారం ఉదయం 10 గంటలకు విశాఖలో జరిగే ఫ్లీట్ రివ్యూలో రాష్ట్రపతి పాల్గొంటారు. ఇది ద్రౌపది మర్ముకి విశాఖలో రెండో సారి పర్యటన. ద్రౌపది మర్ము సుప్రీం కమాండర్ గా నేవీ విన్యాసాల్లో పాల్గొనున్నారు. విశాఖ సాగర తీరం ప్రపంచ యుద్ధ నౌకాదళ ఉత్సవానికి భారత నౌకాదళం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో వివిధ దేశాల నౌకల రాక సైతం మొదలైంది. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, మిలన్ 2026, నేవీ చీఫ్ ల కాన్ క్లేవ్ కి విశాఖ నగరం వేదికైన తరుణంలో ఏర్పాట్లపై గత 3 నెలలుగా జిల్లా యంత్రాంగం పెద్ద కసరత్తే చేసింది. ఫిబ్రవరి 18న అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష (ఫ్లీట్ రివ్యూ-2026), 19న ఇంటర్నేషనల్ సిటీ పరేడ్, మిలన్ , 20న 'ఐయాన్స్ కాన్ క్లేవ్ ఆఫ్ చీఫ్స్' కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆకట్టుకునేలా 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్': 19వ తేదీ సాయంత్రం ఆర్కే బీచ్ రోడ్డులో 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్' నిర్వహిస్తారు. వివిధ దేశాల నౌకా దళాల కవాతు ఆకట్టుకునేలా ఉంటుంది. ప్రపంచ దేశాల సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తాయి. ఈ కవాతు బీచ్ రోడ్డులోని పార్క్ హోటల్ నుంచి కోస్టల్ బ్యాటరీ వరకు నిర్వహిస్తారు. భారత నౌకాదళ ఫైటర్ జెట్స్, పారాచూట్లు, హెలికాప్టర్లతో ఆకాశంలో అద్భుత విన్యాసాలు ప్రదర్శించనున్నారు. ఆ తర్వాత నౌకాదళ లేజర్ షోలు, బ్యాండ్ ప్రధాన ఆకర్షణగా ఉంటాయి. ఈనెల 20న 'ఇండియన్ ఓషన్ నేవల్ సింపోజియం కాన్ క్లేవ్ ఆఫ్ చీఫ్స్' నిర్వహించనున్నారు. 7000 మంది పోలీసులతో బందోబస్తు: ఫ్లీట్ రివ్యూ, మిలాన్ ల కోసం జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు సిద్ధం చేసింది. 7,000 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తోంది. 64 డ్రోన్లతో నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు జీవీఎంసీ ఆధ్వర్యంలో 119 అభివృద్ధి, సుందరీకరణ పనులను రూ.19 కోట్లతో చేపట్టి పూర్తి చేశారు. ఆర్కే బీచ్ లో ప్రధాన ప్రాంగణం ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రముఖులు, వీఐపీలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వీక్షకులు విన్యాసాలు చూసేందుకు గ్యాలరీలు సిద్ధం చేస్తున్నారు. వివిధ దేశాలకు చెందిన 23 యుద్ధనౌకలు: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ఐఎఫ్



ఆర్ కు ఈఎన్ సీ చీఫ్ వైస్ అడ్మిరల్ ఆహ్వానించారు. ఈ ఫ్లీట్ రివ్యూలో ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ విక్రాంత్, ఐఎన్ ఎస్ నీలగిరి, ఢిల్లీ, విశాఖ, రాజ్ పుత్, శివాలిక్, ఆర్నాలా, బ్రహ్మపుత్ర, తల్వార్ తరగతికి చెందిన స్వదేశీ పరిజ్ఞానంతో చేసిన యుద్ధ నౌకలు, అణు జలాంతర్గాములతో పాటు వివిధ దేశాలకు చెందిన దాదాపు 23 యుద్ధనౌకలు పాల్గొననున్నాయి. అందుకు తగ్గట్లు సన్నద్ధత ఏర్పాట్లు పూర్తి చేశారు.

# విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించి, శారీరక ఆరోగ్యాన్ని పెంచడమే లక్ష్యం

## మొదటి పేజీ తరువాయి

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కోన నాగబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల కోసం 'కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్ (సీజీపీఎస్)' అనే వినూత్న విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. ఆటస్థలాలు లేక నాలుగు గోడల మధ్యే చదువుకు అంకితమవుతున్న విద్యార్థుల శ్రేయస్సు కోసం ఈ చర్యలు అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, "పిల్లల్లో ఉండే అపారమైన శక్తిని సరైన మార్గంలోకి మళ్లిస్తే వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. వారంలో కనీసం మూడు రోజులైనా వారికి ఫిజికల్ ఫిట్‌నెస్, ఆటలు, ఇతర సహ పాఠ్యాంశ కార్యకలాపాల్లో శిక్షణ ఇవ్వాలి. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. దీనివల్ల మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒత్తిడి తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన విషాద సంఘటనలు కూడా ఉన్నాయి. ఆటలు ఆడటం వలన ఈ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా ప్రైవేట్



విద్యాసంస్థలకు సొంతంగా ఆటస్థలాలు లేవని, ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం విశాలమైన మైదానాలు అందుబాటులో ఉన్నాయని నాగబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో "కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్"ను అమలు చేయాలని సూచించారు. ఈ విధానం ద్వారా జిల్లా పరిషత్, మునిసిపల్, కార్పొరేషన్ పాఠశాలల్లోని మైదానాలను ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు కూడా ఉపయోగించుకోవచ్చని వివరించారు. దీనికోసం ప్రైవేట్ యాజమాన్యాల నుంచి కనీస రుసుము వసూలు చేయాలని, ఆ మొత్తాన్ని సంబంధిత ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య సిబ్బంది నియామకం, మైదానాల నిర్వహణకు వినియోగించాలని సూచించారు. దీనివల్ల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల మధ్య సత్సంబంధాలు, అవగాహన కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. శారీరక దృఢత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లను ఆయన ఆదర్శంగా చూపారు. "70 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఎంతో చురుకుగా ఉన్నారు. ప్రతిరోజూ యోగా చేస్తూ ఉత్సాహంగా పరిపాలన సాగిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తిస్తూనే మార్షల్ ఆర్ట్స్ సాధన కొనసాగిస్తున్నారు. ఇటీవల 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' అనే అంతర్జాతీయ బిరుదు కూడా పొందారు" అని నాగబాబు ప్రశంసించారు. "ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన యువత ఈ దేశానికి కావాలి" అన్న స్వామి వివేకానంద మాటలను ఉటంకిస్తూ, మన విద్యార్థులను కేవలం పుస్తకాల పురుగులుగా కాకుండా శారీరకంగా, మానసికంగా బలమైన యువతగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. చదువుతో పాటు ఫిజికల్ ఫిట్‌నెస్, మార్షల్ ఆర్ట్స్, సెల్ఫ్ డిఫెన్స్, యోగా వంటివి పాఠ్యాంశాల్లో భాగం చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ లను సభ ద్వారా కోరుతున్నానని చెబుతూ నాగబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

# కేసీఆర్‌ది ఏ జాతి, జాతిపిత ఎలా అవుతారని ఇటీవల రేవంత్ రెడ్డి వ్యాఖ్య

## మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ జాతి గురించి అడుగుతున్నారని, కానీ తెలంగాణ మట్టితో మమేకమైన వారికి, ఉద్యమాల ఉగ్గుపాలు తాగిన వారికి, ఆత్మగౌరవ పోరాటంలో కలిసి నడిచిన వారికి మాత్రమే జాతి అంటే ఏమిటో తెలుస్తుందని అన్నారు. కానీ సమైక్యాంధ్ర సంచులు మోసిన వారికి జాతి గురించి ఏం తెలుస్తుందని అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్‌ది ఏ జాతి, ఎవరికి జాతిపిత అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో తెలంగాణ వాదుల జాతి, తెలంగాణ ద్రోహుల జాతులు ఉన్నాయని అన్నారు. "సమైక్యాంధ్రవాదుల సంచులు మోసే సన్నాసులకు జాతి తెలియదు. నీతి తెలియదు. లాఠీ దెబ్బలు తిన్నవారికి, జైళ్లకు వెళ్లిన వారికి, తుపాకీలకు ఎదురొడ్డి నిలబడ్డ వారికి జాతి అంటే, జాతి అస్థిత్వం అంటే ఏమిటో తెలుసు. ఉద్యమకారుల పైకి తుపాకులు తీసుకెళ్లిన ద్రోహులకు జాతి నిర్వచనం ఎలా తెలుస్తుంది. రక్తంలో పౌరుషం ఉంటే, డీఎన్ఏలో ఉద్యమం ఉంటే ఆత్మాభిమానం అనేది ఎక్కడైనా నీ శరీరంలో ఉంటే నీకు జాతి అంటే ఏమిటో, జాతి చరిత్ర అంటే ఏమిటో తెలుస్తుంది. కానీ జై తెలంగాణ నినాదం ఇవ్వడానికే భయపడేవారికి, తెలంగాణ సోయిలేని సన్నాసులకు జాతి విలువ ఎన్నటికీ తెలియదు" అని కేటీఆర్ ధ్వజమెత్తారు. "కొందరు అడుగుతున్నారు నీది ఏ జాతి అని. ఏ జాతికి జాతి పిత అని అడుగుతున్నారు. వారికి నేను సమాధానం చెబుతున్నాను. ఏ జాతి అనే అల్పుడికి నేను చెబుతున్నాను. రాజ్యతంత్రం నడిపిన రుద్రమ జాతి మాది. జల్ జంగల్ జమీన్ అని కొట్లాడిన కొమురంభీం, అస్తిత్వం కోసం అమరులైన సమ్మక్క, సారక్క, కోటల మీద జెండా ఎగురవేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న, భూస్వాముల దోపిడి మీద కొట్లాడిన దొడ్డి కొమురయ్య, బరిలో బందూకు పట్టి దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ, సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డి వర్మ, సిపాయిల తిరుగుబాటు బావుటా ఎగురవేసిన తుర్రెబాజ్ ఖాన్, ప్రాంతం వాడు మోసం చేస్తే ప్రాంతంలోనే ఉప్పుపాతర వేస్తామన్న కాళోజీ, నా తెలంగాణ కోటి రతనాల అన్న



దాశరథి, విద్యార్థి అమరవీరుల జాతి మాది" అని కేటీఆర్ ఉద్ఘాటించారు.

# (ఏఐ) సమ్మిట్ లో నిర్వహణ లోపం వల్ల దేశానికి తలవంపులు

## మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో ఏర్పడిన గందరగోళం, నిర్వహణ వైఫల్యాలు మోదీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. దీని వల్ల అంతర్జాతీయ స్థాయిలో మన దేశ ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆరోపించారు. "భారతదేశ డిజిటల్ , ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ సమ్మిట్ ను ఒక గొప్ప వేదికగా ఉపయోగించుకోవాల్సి ఉంది. కానీ మోదీ సర్కార్ పీఆర్ ఆకలి వల్ల తీవ్ర గందరగోళానికి, అస్తవ్యస్త నిర్వహణకు వేదికగా మారింది."

**- మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు**

'భారత్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' ఐదు రోజులపాటు జరగాల్సి ఉంది. అయితే మొదటి రోజైన సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ కేవలం ఫోటోలు ఇవ్వడం కోసం అకస్మాత్తుగా అక్కడకు రావడంతో, వ్యవస్థాపకులు, ప్రదర్శకులు, సందర్శకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మోదీ రాకతో ఏర్పడిన ఈ గందరగోళం వల్ల డిజీ యాత్ర



దారుణంగా విఫలమైంది. ప్రదర్శనకు ఉంచిన ఉత్పత్తులు దొంగతనానికి గురయ్యాయి. ఎగ్జిబిటర్స్ కు కనీసం ఆహారం, నీరు అందించలేదు. చివరకు ల్యాప్ టాప్ లు, వ్యక్తిగత ఎలక్ట్రానిక పరికరాలను, బ్యాగ్ లను కూడా నిషేధించారు. డిజిటల్, యూపీఐ చెల్లింపులకు బదులుగా కేవలం నగదు రూపంలో మాత్రమే పేమెంట్స్ స్వీకరించారు. స్టార్టప్ ఫౌండర్ల నుంచి భారీ మొత్తంలో వసూలు చేసి కూడా, వారికి కనీస సౌకర్యాలు కూడా కల్పించలేకపోయారు. మోదీ సర్కార్ అసమర్థత కారణంగా మన దేశ అంతర్జాతీయ స్థాయిలో పరాభవాన్ని ఎదుర్కోవాల్సి రావడం అత్యంత దురదృష్టకరం"అని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఇలాంటి భారీ స్థాయి డిజిటల్ , టెక్ సమ్మిట్ లను ఎలా నిర్వహించాలో ఏటా నిర్వహించే బెంగళూరు టెక్ సమ్మిట్ (బీటీఎస్ )ను చూసి మోదీ సర్కార్ నేర్చుకోవాలని ఆయన సూచించారు. సమ్మిట్ మోదీ ఫోటో షూట్ లా మారిపోయింది! కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ లో మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది. "ఏఐ సమ్మిట్ పేరుతో జరిగిన ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఫోటో షూట్ లా మారిపోయింది. ఇందుకోసం ప్రధాన హాల్ ను ఖాళీ చేయించారు. భద్రతా సిబ్బంది సమ్మిట్ కు వచ్చిన వారిపట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఫౌండర్లు తమ వస్తువులు పోయాయని ఫిర్యాదు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో డబ్బులు కట్టి స్టాల్స్ ర్పాటు చేసుకున్న వారిని అక్కడి నుంచి గెంటేశారు" అని ఆరోపించింది. ఒక టెక్నాలజీ ఈవెంట్ అయ్యిండి కూడా ఇంటర్నెట్ సరిగ్గా లేకపోవడంలో చాలా డెమోలు విఫలమయ్యాయని కాంగ్రెస్ విమర్శించింది. మరీ దారుణంగా ఒక డిజిటల్, టెక్ ఈవెంట్ కు ల్యాప్ టాప్ లను, కెమెరాలను నిషేధించడం విడ్డూరంగా ఉందని పేర్కొంది. చివరికి ఫుడ్ స్టాల్స్ లో కూడా డిజిటల్ పేమెంట్లు చేయడానికి ఒప్పుకోలేదని, కేవలం నగదు రూపంలో డబ్బులు చెల్లించాలని కోరం సిగ్గు చేటని కాంగ్రెస్ విమర్శల వర్షం కురిపించింది.

# భారత్‌తోనే కాదు ప్రపంచ అగ్రగామి క్లస్టర్లతో పోటీపడుతున్నాం

హైదరాబాద్ హైటెక్స్‌లో బయో ఆసియా సదస్సును ప్రారంభించిన సీఎం రేవంత్ - లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగ నిపుణులను సత్కరించిన సీఎం - జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును బ్రూస్ లెవిన్‌కు అందించిన రేవంత్‌రెడ్డి

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. 23 సంవత్సరాల క్రితం బయో ఆసియా ప్రారంభమైనప్పుడు హైదరాబాద్ అంటే చార్మినార్, బిర్యానీ, ఔషధ తయారీ, సాఫ్ట్‌వేర్ నగరం అన్న గుర్తింపు ఉండేదని, ప్రస్తుతం ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా మారిందని అన్నారు. హైదరాబాద్ హైటెక్స్ వేదికగా జరగుతున్న బయో ఆసియా సదస్సును రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో పలు సంస్థలతో ఒప్పందాలు జరగనున్నాయి. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రకటించాం : లైఫ్ సైన్సెస్, ఫార్మా, మెడ్ టెక్ రంగాల వేదిక ఆయిన బయో ఆసియా సదస్సు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. ఫార్మా, లైవ్ సెన్సెస్ రంగంలో దేశ విదేశాలకు చెందిన సీఈఓలు శాస్త్రవేత్తలు, నిపుణులు సమ్మిట్‌లో పాల్గొన్నారు. ముందస్తు విజన్, ప్రభుత్వ పాలసీలతో రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. గత రెండు సంవత్సరాల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో 73 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఇటీవల తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రకటించామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం లక్ష్యమని, భారత్‌తోనే కాదు ప్రపంచ అగ్రగామి క్లస్టర్లతో పోటీపడుతున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలలో మీరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా నిలిచింది. రెండేళ్లలో జీవవిజ్ఞాన రంగంలో రూ.73 వేల కోట్లకు పైగా పెట్టుబడులు. ఇటీవల దావోస్‌లో కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీ ప్రకటించాం. ప్రపంచస్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో' ప్రారంభించాం. ఇటీవల తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రకటించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం లక్ష్యం. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టి జీసీసీలను స్థాపించాలి. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, యువత మీ విజయ భాగస్వాములుగా ఉంటారు. హైదరాబాద్ ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుంది."- రేవంత్ రెడ్డి, సీఎం ప్రపంచ ఆరోగ్య భద్రతకు తెలంగాణ దోహదపడుతోందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెడికల్ టూరిజం పాలసీతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తోందని, అతి తక్కువ ధరలతో అత్యాధునిక చికిత్సలు అందుతున్నందున 40 దేశాలకు పైగా ప్రజలు చికిత్స కోసం హైదరాబాద్‌కు వస్తున్నారని తెలిపారు. "ఫార్మా రంగంలో హైదరాబాద్ అగ్రగామిగా ఉంది. హైదరాబాద్ కేంద్రంగా 14 బిలియన్ వ్యాక్సిన్ల ఉత్పత్తి. ప్రపంచ ఉత్పత్తిలో మూడో వంతు ఇక్కడే తయారవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య భద్రతకు తెలంగాణ దోహదపడుతోంది. తెలంగాణ బలం పరిశోధన, ఆవిష్కరణ కేంద్రాలకే పరిమితం కాదు. గ్లోబల్ హెల్త్ కేర్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ నిలుస్తోంది. సంక్లిష్ట హృద్రోగ, ఐవీఎఫ్, మోకీళ్ల మార్పిడి చికిత్సలు జరుగుతున్నాయి. అతి తక్కువ ధరలతో అత్యాధునిక చికిత్సలు అందుతున్నాయి."- శ్రీధర్‌బాబు, మంత్రి హైదరాబాద్‌లో ప్రత్యేక ఇన్నోవేషన్ హబ్ : హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని విధాల సహకారం అందించేందుకు కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. ఇప్పటికే అనేక ప్రముఖ లైఫ్ సైన్సెస్ సంస్థలు హైదరాబాద్ నగరం గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జీసీసీఎస్ ) స్థాపించాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, భవిష్యత్తు దృష్ట్యా భారత్ ఫ్యూచర్ సిటీలో జీసీసీల కోసం ప్రత్యేక జోన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. ముఖ్యంగా అంతర్జాతీయ లైఫ్ సైన్సెస్ సంస్థల ఇన్నోవేషన్ సెంటర్ల స్థాపనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ హైటెక్స్ వేదికగా జరుగుతున్న బయోఏసియా -2026 సదస్సు సందర్భంగా పలు అంతర్జాతీయ జీవ విజ్ఞాన సంస్థల ఉన్నతాధికారులు, ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబును కలిసి పెట్టుబడులపై చర్చించారు. ఈ భేటీలో పలు సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఒపెల్లా హెల్త్‌కేర్ అనే గ్లోబల్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ సంస్థ 42,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో జీసీసీ కార్యకలాపాలను విస్తరించుతూ వచ్చే ఏడాదిలో 500 ఉద్యోగాలను సృష్టించనుంది. అనే సంస్థ, జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ ఎల్ -3 టీకా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, పందులు జలచరాల కోసం టీకాలు తయారు చేస్తోంది. ట్రైడెన్స్ ఇంక్ సంస్థ, హైదరాబాద్‌లో ప్రత్యేక ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం ఏఐ ఆధారిత ఆరోగ్య సంరక్షణ మరియు లైఫ్ సైన్సెస్ విశ్లేషణలపై దృష్టి సారించనుంది. ఈ కేంద్రం సుమారు 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండి, సంస్థ యొక్క గ్లోబల్ కార్యకలాపాలకు మద్దతు అందిస్తుంది. =×ాతీశీజూవశ్రీశ్రీఖత్ (=×్రూ) సంస్థ, హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారత లైఫ్ సైన్సెస్ రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో కొత్త భారీ లైఫ్ సైన్సెస్

## మొదటి పేజీ తరువాయి

# కాంగ్రెస్, బీజేపీలపై హరీశ్ రావు ఫైర్

కాంగ్రెస్... కాంగ్రెస్ కు బీఆర్ఎస్ బీటీమ్ అంటూ బీజేపీ.... గత 12 ఏళ్లుగా చేసిన ప్రచారమంతా తప్పుడు ప్రచారమేనని తేలిపోయిందని అన్నారు. ఆ రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేక టీమ్ అని తేలిపోయిందని చెప్పారు. "మార్పు అంటే బీజేపీతో కలవడమా? ఇదేనా మీరు తెస్తానన్న మార్పు?" అని సీఎం రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీలో కొట్టుకున్నట్టు నటిస్తూ... గల్లీలో చేతులు కలుపుకుని వాటాలు పంచుకుంటున్నారని ఆరోపించారు. సిర్పూర్ కాగజ్ నగర్, మెట్ పల్లి, అమన్ గల్, అలియాబాద్, నర్సాపూర్ ఫలితాలే దీనికి సాక్ష్యమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఉన్న బలాన్ని చూసి భయపడే ఈ రెండు పార్టీలు సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి కుట్రలకు తెరలేపాయని, రాబోయే రోజుల్లో ప్రజలే వీళ్లకు బుద్ధి చెబుతారని హరీశ్ రావు గట్టిగా చెప్పుకొచ్చారు.

# ధవళేశ్వరం బ్యారేజ్ గేట్లకు రూ.150 కోట్ల నిధులు

ఈ సీజన్‌లోనే అన్ని పనులు పూర్తి చేసి, కొత్త గేట్లను పూర్తి స్థాయిలో అమర్చనున్నట్లు మంత్రి రామానాయుడు ప్రకటించారు. టెండర్లు, ఇతర చర్యలు వేగంగా పూర్తి చేసి త్వరితగతంగానే కొత్త గేట్లను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గతంలో 2014-19లో ధవళేశ్వరం గేట్లు ప్రమాదకరంగా ఉన్నాయని.. టీడీపీ ప్రభుత్వంలో 58 కొత్త గేట్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. తిరిగి ఇప్పుడు మిగిలిన 117 గేట్లను కూడా కొత్తవి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2019-24 మధ్య కాలంలో ధవళేశ్వరం గేట్లు ప్రమాదకరంగా ఉన్నాయని సీడబ్ల్యూసీ హెచ్చరించినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

# విశాఖలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేటి సాయంత్రం విశాఖపట్నం చేరుకున్నారు. నగరంలోని ఐఎన్ఎస్ డేగా నౌకాదళ విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆమెకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సాదరంగా స్వాగతం పలికారు. ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాస్, ఉన్నతాధికారులు కూడా రాష్ట్రపతిని ఆహ్వానించిన వారిలో ఉన్నారు. మంగళవారం (ఫిబ్రవరి 18) విశాఖ తీరంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026'కు రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్‌గా ఆమె ఈ సమీక్షను పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమంలో భారత నౌకాదళంతో పాటు పలు విదేశీ యుద్ధనౌకలు కూడా పాల్గొంటాయి. ఈ పర్యటనలో భాగంగా, ఫిబ్రవరి 19న జరిగే 'మిలన్ అంతర్జాతీయ సిటీ పరేడ్', 20న నిర్వహించే 'కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్' కార్యక్రమాల్లో కూడా రాష్ట్రపతి పాల్గొంటారు. ఆమె పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో పోలీసులు, నౌకాదళ అధికారులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ అంతర్జాతీయ ఈవెంట్, భారత నౌకాదళ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించడంతో పాటు, మిత్రదేశాలతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# వైసీపీ నేతల్లారా... సిగ్గుపడండి!

వైసీపీ నేతలు సిగ్గులేకుండా ఎదురుదాడి చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. "తప్పు ఒప్పుకున్నాక కూడా బుకాయిస్తారా? వైసీపీ నేతల్లారా సిగ్గుపడండి" అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసి, పవిత్ర ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వైసీపీకి ధర్మం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో జగన్ తిరుమల పర్యటనను మంత్రి గుర్తుచేశారు. హిందూ సంప్రదాయాల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వడానికి జగన్ ఎందుకు భయపడ్డారని ప్రశ్నించారు. అంతేకాకుండా, హెరిటేజ్ సంస్థపై అడ్డగోలు ఆరోపణలు చేయడం మానుకోవాలని, దమ్ముంటే కనీసం ఒక్క ఆధారమైనా చూపాలని వైసీపీకి సవాల్ విసిరారు. వ్యవస్థలను భ్రష్టు పట్టించి, హిందూ ధర్మంపై దాడులకు పాల్పడిన ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. సత్యం గెలిచి తీరుతుందని, తప్పు చేసిన వారు తప్పకుండా శిక్ష అనుభవిస్తారని ఆయన స్పష్టం చేశారు.

# పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం ప్రకటన బోర్డులు కేటాయించాలని తెలిపారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి ఏడాదికోసారి ఫీజు వసూలు చేయాలని అన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేకదృష్టి : నగరంలో వీధిదీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూడు కార్పొరేషన్లలో పారిశుధ్యంపై ప్రత్యేకదృష్టి సారించాలని అధికారులకు సూచించారు. త్వరలో ప్రతి జోన్‌లో పర్యటిస్తానని వెల్లడించారు. రోడ్లు శుభ్రంగా లేకుంటే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు పొద్దున్నే ఫీల్డ్‌లో ఉండాలని సీఎం ఆదేశించారు. సీఎస్, సీఎంవో సెక్రటరీ, హెచ్ఎండీఏ కమిషనర్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష జరిపారు.

# ఆపరేషన్ చేయూత ప్రభావం.. లొంగిపోయిన కీలక మావోయిస్టు


భాగంగా లొంగిపోయే మావోయిస్టులకు ఆర్థిక సహాయం, పునరావాసం, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ చేయూత' కార్యక్రమం ప్రభావంతో మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వస్తున్నారు. జనవరి నుంచి ఇప్పటివరకు వివిధ హోదాలకు చెందిన మొత్తం 359 మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా మావోయిస్టులను హింస మార్గం నుంచి దూరం చేసి, సమాజంలో సాధారణ జీవితం గడపడానికి ప్రభుత్వం సహాయం అందిస్తోంది. పోలీసుల చర్యలు, ప్రభుత్వ పునరావాస విధానాల వల్ల మావోయిస్టు కార్యకలాపాలు తగ్గుముఖం పడుతున్నాయని అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ దాడులకు దిగింది: ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు

హైదరాబాద్, ఫిబ్రవరి17 : మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక సందర్భంగా అధికార పార్టీ కాంగ్రెస్ దాడులకు దిగిందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ నేతలు ఇవాళ (మంగళవారం) ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ నేతలు కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతల, కౌన్సిలర్ల దౌర్జన్యం, ఇబ్రహీంపట్నం ఎన్నిక స్టే అంశంపై ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్విట్టర్(ఎక్స్) వేదికగా స్పందించారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌తో పాటు, పార్టీ నాయకులపై కాంగ్రెస్ గుండాల రాళ్ల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకున్నా, కౌన్సిలర్లు చైర్మన్ ఎన్నికల్లో పాల్గొనకుండా అడ్డుకొని వాయిదా వేయడం దుర్మార్గమైన చర్య అని అభిప్రాయపడ్డారు. కొందరు పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారి, అన్యాయాన్ని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపైనే లాఠీచార్జీకి దిగడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఫైర్ అయ్యారు. న్యాయం కోసం నిరసనకు దిగిన ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పైనే కేసులు బనాయిస్తామని బెదిరించడాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. అటు జనగామలోనూ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో బీఆర్ఎస్‌కి మద్దతు తెలుపుతూ చేయి ఎత్తిన దళిత మహిళా కౌన్సిలర్ పట్ల కాంగ్రెస్ కౌన్సిలర్లు అసభ్యంగా ప్రవర్తించడం చాలా దారుణమని అన్నారు. పంచాయతీ ఎన్నికల నాటి నుంచి మున్సిపల్ ఎలక్షన్స్ దాకా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో అడుగడుగునా అరాచక పర్వాన్ని సాగిస్తున్న అధికార కాంగ్రెస్‌కి ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.

# వేగంగా వెళ్తున్న రైలుపై విమానం ల్యాండింగ్.. ఇటలీ పైలట్ అరుదైన ప్రపంచ రికార్డు

విమానయాన చరిత్రలో నిలిచిపోయే ఒక అద్భుతమైన సాహస విన్యాసం తాజాగా టర్కీ వేదికగా జరిగింది. ఇటలీకి చెందిన ప్రముఖ పైలట్, రెడ్ బుల్ అథ్లెట్ డారియో కోస్టా గాలిలో దూసుకెళ్తున్న విమానాన్ని, పట్టాలపై వేగంగా వెళ్తున్న రైలుపై కొన్ని సెకన్ల పాటు ల్యాండ్ చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశారు. రెడ్ బుల్ (=వఎ దీబశ్రీశ్రీ) ఆధ్వర్యంలో టర్కీలోని అఫ్యోంకరాహిసార్‌లో ఈ సాహసమైన ఈవెంట్ జరిగింది. డారియో



కోస్టా తన 'జివ్కో ఎడ్జ్ 540' ( 540) విమానంతో దాదాపు 120 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తున్న కార్గో రైలును వెంబడించారు. ఈ నేపథ్యంలోనే రైలు చివరి కంటైనర్‌పై విమానాన్ని అత్యంత చాకచక్యంగా ల్యాండ్ చేసి , వెంటనే మళ్లీ గాల్లోకి ఎగిరారు. ఈ మొత్తం ఉత్కంఠభరిత ప్రక్రియ కేవలం 50 సెకన్లలోనే పూర్తయినట్లు నిర్వాహకులు చెబుతున్నారు.

# సింగరేణి సంస్థలో ఎస్సీ & ఎస్టి కార్మికుల ఎదుర్కుంటున్న పలు సమస్యలపై చర్చించిన

ఎస్సీ ఌ ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు.



**విజేత బెల్లంపల్లి :** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ ని అలాగే, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఐ ఈ డి కిరణ్ కుమార్ ని, నూతనంగా ఏరియాకు బదిలీ పై వచ్చిన డీ.జీ.మ్ పర్సనల్ సిహెచ్.అశోక్ ని మర్యాద పూర్వకంగా కలిసి,సింగరేణి లోని కార్మికులు ఎదుర్కుంటున్న పలు సమస్యలపైన మాట్లాడడం జరిగినది ముఖ్యంగా సింగరేణి సంస్థలో ఎస్సీ ఌ ఎస్టి కార్మికులు ఎదుర్కుంటున్న పలు సమస్యలు.అలగే సింగరేణి కార్మికులకు రావలసిన పదోన్నతుల విషయం ఆర్ ఓ ఆర్ రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ లో కార్మికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రమోషన్లు వచ్చే విధంగా చూడాలని. జిఎం ని కోరడం జరిగినది. జిఎం సానుకూలంగా స్పందిస్తూ ఆర్ ఓ ఆర్ విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూస్తానని అర్హులైన కార్మికులకు తక్షణమే రిజర్వేషన్ ఫలాలు అందేలా చూస్తానని అన్నారు ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

# ముడుమాల పాఠశాల ఆదర్శ పాఠశాల

జిల్లా విద్యాశాఖాధికారి యం గోవిందరాజు



**విజేత కృష్ణ :** నేడు కృష్ణ మండలంలోని ప్రాథమిక పాఠశాల ముడుమాలను జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు మండల విద్యాధికారి నిజాముద్దీన్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను, ఉపాద్యాయుల హాజరు,విద్యార్థుల హాజరు, ఎఫ్ఎల్ఎక్స్ మోక్ టెస్ట్ -1 & 2 ఫలితాలు,ఎఐ -ఎక్సిల్ ల్యాబ్ , సీసీటీవీ ఆర్ఓ వాటర్ ప్లాంట్ తరగతి గదులను, పాఠశాల ప్రాంగణం తదితర విషయాలను పరిశీలించారు స్కూల్ సిబ్బంది ని అభినందించి ఆదర్శ పాఠశాలగా తయారు చేశారు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పిఆర్టిఎస్ టి ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధనరెడ్డి, జిల్లా మద్యాహ్న భోజన ఇంచార్జీ యాదయ్య శెట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాద్యాయులు భారతి,రవికుమార్, శిరీష,సోఫి తదితరులు పాల్గొన్నారు



# ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేసీఆర్ జన్మదిన వేడుకల్లో 2000 మంది మహిళలకు చీరల పంపిణీ







**విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు కాలేదని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. ఓల్డ్ బోయినిపల్లి తాజా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 2000 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని ఆరోపించారు. మహిళలకు ఇస్తామన్న తులం బంగారం, రూ.2500 ఆర్థిక సహాయం ఎప్పుడు అందిస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన 'కేసీఆర్ కిట్' వంటి పథకాలు ఇప్పుడు కనిపించడంలేదని విమర్శించారు. కూకట్పల్లి నియోజకవర్గంపై సీఎం రేవంత్ రెడ్డి పగ పట్టారని, నియోజకవర్గాన్ని మూడు భాగాలుగా విభజించి తన రాజకీయ లాభం పొందారని ఆరోపించారు. గ్రేటర్ ఎన్నికల్లో మహిళలు ఏకమై కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, మహిళలు సరైన సమయం కోసం ఎదురుచూస్తున్నారని, తమ ఆశీర్వాదం ఎల్లప్పుడూ కేసీఆర్‌కు, కారు పార్టీకి ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఇర్ఫాన్ భాయ్, హరినాథ్, బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం

రజినీకి చైర్మన్ పదవి ఇవ్వకపోవడం పట్ల మీడియా సమావేశం



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** రాష్ట్ర సగర అధ్యక్షులు, తెలంగాణ బీసీ జేఏసీ కో చైర్మన్ శేఖర్ చీర్ల రజినీకి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వనందుకు మీడియా సమావేశం ఏర్పాటు జరిగింది.రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన ముగ్గురు నాయకులు బీసీలను యంత్రాలుగా చూస్తున్నారని, రాజకీయంగా బీసీలను అణగదొక్కడానికి చైర్ పర్సన్ నియామకం అద్దం పట్టినట్లు కనబడుతుందని ఎమ్మెల్యే మేగా రెడ్డి, డిసిసి ప్రెసిడెంట్ శివసేనారెడ్డి, చిన్నారెడ్డి ఈ ముగ్గురు రెడ్లు కలిసి ఒక బీసీ బిడ్డను రాజకీయంగా నమ్మించి గొంతు కోశారని పేర్కొన్నారు.మేగా రెడ్డి రాజకీయంగా మీరు ఎక్కడి నుండి వచ్చారని, ఒక గ్రామ ఎంపీటీసీగా గెలిచిన మీరు ఎంపీపీ అయి శాసనసభలో అడుగుపెట్టింది బీసీల ఓట్లతో కాదా అని ప్రశ్నించారు.కామారెడ్డి డిక్లరేషన్లు బీసీలు నమ్మి మోసపోయి ఓట్లు వేశారని, వనపర్తి లో బీసీలు రాజకీయంగా ఎదగవద్దా, కేవలం ఓటర్లుగా ఉండాల్సిందేనా అని అన్నారు.నీవు ఇచ్చే బిచ్చపు పదవి మాకు అవసరం లేదని గంటలోపు రాజీనామా చేసి విసిరి పడేశామని, డబ్బులకు అమ్ముడుపోయి అగ్రవర్ణాలకు పదవులు ఇస్తారా అని ప్రశ్నించారు.చీకటి ఒప్పందాలతో చేసే బ్రతుకు నీది, భవిష్యత్తులో మేము ఏంటో చూపిస్తామని, దమ్ముంటే నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్, మా బీసీల శక్తి ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.రేపటినుండే కార్యాచరణ ప్రారంభం చేస్తామని పేర్కొన్నారు.

# పేద కుటుంబానికి 'యలమందల' ఆపన్నహస్తం



నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, 25కిలోల బియ్యం, 2వేలు నగదు

పేదలకు యలమందల జగదీష్ సేవలు ఆదర్శప్రాయం



**విజేత ఖమ్మం :** ఆపదలో ఉన్న ఓ పేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, బియ్యం, ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్న మంచి మనసున్న నాయకులు, నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్. ఖమ్మం అర్బన్ మండలం, కైకొండాయిగూడెం, 1వ డివిజన్ కు చెందిన ఆంగోత్ భద్రు అంధుడు. అతనికి ప్రమాదం జరిగి కాలు ఇంపెక్షన్ తో నడవలేని పరిస్థితిలో కుటుంబ భారంతో ఉన్నాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు. కుటుంబం గడవడమే కష్టంగా ఉంది. భద్రు కుటుంబ పరిస్థితిని గమనించిన నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మానవత్వంతో మంగళవారం ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా నెలకు సరిపోయే నిత్యావసర వస్తువులు, 25కిలోల బియ్యంతో పాటు 2వేల రూపాయల నగదు ఇవ్వడం జరిగింది. పేద కుటుంబాన్ని ఆదుకున్న విషయం గ్రామమంతా చర్చిని అంశంగా మారింది. మానవత్వం ఇంకా బ్రతికే ఉంది. మంచి మనసులు మన మధ్యనే ఉన్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కనీసం బంధువులు కూడా ఇటువంటి సహాయాన్ని అందించరని బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. పేద కుటుంబానికి సాయం అందించిన యలమందల జగదీష్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, లాంబాడీ హక్కుల పోరాట సమితి భద్రు నాయక్, నూర్ భాషా జిల్లా ప్రధాన కార్యదర్శి మీరా, నూర్ భాషా అధికార ప్రతినిధి అన్వర్ పాషా, ఆంగోతు కిషోర్, తేజావత్ రాంకోటి, వీరస్వామి, పుల్లయ్య, శ్రీనివాస్, ఉబ్బనపల్లి రాము, తేజావత్ రమేష్, మహిళలు, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏడుపాయల దుర్గమ్మను స్మరిస్తూ...తరిస్తూ...



వరాల తల్లి వనదుర్గకు వందనం

మంజీరలో భక్తులపుణ్యస్నానాలు

లక్షల భక్తులతో జనసంద్రం

ఏడుపాయల్లో ఉప్పొంగిన భక్తిపారవశ్యం

జానపదుల జాతర అద్భుతం...అవిష్కృతం

వనదుర్గమ్మను దర్శించుకున్న మాధవానంద సరస్వతీ స్వామి





**విజేత,పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత జాతర ఉత్సవాలలో భాగంగా మూడవరోజైన మంగళవారం లక్షలమంది భక్తులు వనదుర్గ కు జేజేలు పలుకుతూ దర్శించుకున్నారు. తెలంగాణ కుంభమేళాగా పేరొందిన ఏడు పాయల ప్రధానఘట్టాలు జాతర మంగళవారం తో ముగియనున్న దృష్ట్యా చివరి రోజు సైతం రాష్ట్ర నలుమూలల నుండే కాక పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్,తదితర ప్రాంతాల నుండి భక్తులు వెల్లువలా వివిధ వాహనాల్లో ఏడుపాయలు తరలివచ్చి తీరొక్క మొక్కులు తీర్చుకొన్నారు. మంగళవారం ఉదయం రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి వారు దర్శించుకున్నారు. దుర్గమ్మ తల్లీ అందరినీ చల్లంగా చూడాలన్నారు.ఏడుపాయల ప్రాంతమంతా భక్తజనంతో నిండిపోయింది. మంజీర నదీపాయల్లో,స్నానఘట్టాలు, షవర్ బాత్ ల వద్ద భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ఆలయ గర్భాలయంలో దుర్గాదేవి అమ్మవారు బంగారు హారాలతో, కోటిసూర్య ప్రభ కాంతులతో దగదగలాడుతూ, అత్యంత సుందరంగా భక్త జనావలికి దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనం కోసం వేలాది భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులు భక్తిశ్రద్ధలతో దుర్గా దేవి అమ్మవారి దర్శించుకుని కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. అశేష జనవాహిని భక్తులు దుర్గా దేవి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి ఒడిబియ్యం, బోనాలను, తలనీలాలను, కొబ్బరికాయలు చీరలు రవికలను సమర్పించి ఆలయంలో తొట్టేళ్లను కట్టారు. కొందరు భక్తులు మేకలు గొర్రెలు కోళ్లను బలిచ్చే మొక్కులు తీర్చుకున్నారు. మహిళా భక్తులు భారీ ఊరేగింపులతో బోనాల తో లయబద్ధంగా డప్పు చప్పుళ్ళ మధ్య నృత్యాలు చేస్తూ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా అమ్మవారి ఆలయం వైపు సాగుతున్న దృశ్యాలు భక్తులను ఎంతో ఆకర్షిస్తున్నాయి.జాతరలో రెవెన్యూ, వైద్యఆరోగ్య, ఆర్డబ్ల్యుఎస్,పంచాయతీ రాజ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, పోలీసు, జిల్లా పౌర సంబంధాల శాఖ, వివిధ శాఖల అధికారులు క్యాంప్ లను ఏర్పాటు చేసుకొని భక్తులకు సేవలందిస్తున్నారు. ఏఎస్పీ మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తూ భద్రతా చర్యలు చేపట్టారు. జాతర ప్రత్యేక అధికారి అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్,ఆలయ ఈఓ వీరేశం, లు కార్యాలయంలో అందుబాటులో వుండి ఎప్పటికప్పుడు ఏర్పాటులను పర్యవేక్షిస్తూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.

**వనదుర్గాదేవికి బోనం సమర్పించిన జోగిని శ్యామల**

శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారికి జోగిని శ్యామల బోనం సమర్పించారు. భారీ డబ్బు చప్పుళ్లు, భాజా భజంత్రీలు ఊరేగింపుల మధ్య బోనం ఎత్తుకొని నృత్య ప్రదర్శన డాన్స్ లతో అమ్మవారి ఆలయానికి వచ్చి అర్చకుల విశేష పూజల మధ్య బోనం సమర్పించారు

# ఉద్యోగుల స్ఫూర్తికి ఖమ్మం టీఎన్జీవో కేరాఫ్ అడ్రస్ : మారం జగదీశ్వర్



ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ 2026 డైరీని ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్







**విజేత ఖమ్మం :** టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా శాఖ రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీని మంగళవారం హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల కేంద్ర సంఘ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. టి ఎన్ జి ఓ స్ ' కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎమ్. హుస్సేనీ ముజీబ్ ఈ డైరీని విడుదల చేశారు. ఉద్యోగుల స్ఫూర్తికి ఖమ్మం కేరాఫ్ అడ్రస్: మారం జగదీశ్వర్ ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ఉద్యోగులకు నిత్యం ఉపయోగపడే సమాచారంతో డైరీని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ఖమ్మం జిల్లా కార్యవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కేంద్ర సంఘం ఇచ్చే ప్రతి పిలుపును ఖమ్మం జిల్లా ఉద్యోగులు అంకితభావంతో విజయవంతం చేస్తారని కొనియాడారు. జిల్లాలోని ప్రతి ఉద్యోగికి ఈ డైరీ అందేలా చూడాలని ఆయన సూచించారు.

**ముఖ్య అతిథులు మరియు పాల్గొన్న నాయకులు:**

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కి సంబంధించి రాష్ట్ర కార్యదర్శి జెడ్ . ఎస్.జైపాల్ మరియు ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్ తమ కార్యవర్గం తో కలిసి పాల్గొన్నారు. ఖమ్మం ఉద్యోగుల పోరాట పటిమను, ఐక్యతను ప్రధాన కార్యదర్శి ముజీబ్ ఈ సందర్భంగా ప్రశంసించారు.

**ఈ కార్యక్రమంలో ఇంకా పాల్గొన్న వారు:**

ముత్యాల సత్యనారాయణ గౌడ్ (కేంద్ర సంఘ కోశాధికారి)

కస్తూరి వెంకటేశ్వర్లు (అసోసియేట్ అధ్యక్షులు)


జైపాల్ (కేంద్ర సంఘ కార్యదర్శి)

ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు, ఫోరం ప్రతినిధులు మరియు మహిళా విభాగం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏడుపాయల వనదుర్గాదేవి ని దర్శించుకున్న శ్రీశ్రీశ్రీ మాదవానంద సరస్వతీ స్వామి







**విజేత,పాపన్నపేట :** ఏడుపాయల శ్రీ వనదుర్గాదేవి అమ్మవారిని మంగళవారం ఉదయం రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాదవానంద సరస్వతీ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ- అర్చకులు పూర్ణకుంభంతో శ్రీశ్రీశ్రీ మాదవానంద సరస్వతీ స్వామివారి కి ఘన స్వాగతం పలికారు. అలయ గర్భాలయంలో వన దుర్గాదేవి అమ్మవారికి మాదవానంద సరస్వతీ స్వామి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ వీరేశం, ఆలయ ప్రధాన అర్చకులు శంకర్ శర్మ, అర్చకులు పార్థీవశర్మ, మురళీధర్,రాజేశ్వర్ శర్మ తదితర అర్చకులకు, భక్తులకు మాధవానంద సరస్వతీ స్వామివారు ఆశీస్సులు అందజేశారు. ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ మాదవానంద స్వామి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచమంతా ప్రశాంతంగా ఉండేలా అందరికీ మంచి మనసును ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఏడుపాయల మహాశివరాత్రి వనదుర్గాదేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయన్నారు. ఏడుపాయల ఆలయానికి ఎంతో విశిష్టత ఘన ఘన చరిత్ర ఉందని ఈ ఆలయం మన దగ్గర ఉండటం మనఅదృష్టంగా బావించాలన్నారు. ఏడుపాయల ఆలయాన్ని అభివృద్ధి చేయాలని,నూతనంగా ఆధునీకరించాలని ప్రభుత్వానికి మదనానంద సరస్వతీ స్వామి సూచించారు. ఏడుపాయల మహోత్సవాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించడం పట్ల మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సమాజాన్ని జాగ్రత్తపరిచేవి కలలు







కవులకు- కళాకారులకు మెట్టినిల్లు మెదక్ జిల్లా
జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు
మూడు రోజులు పాటు భక్తులను అలరించిన
సాంస్కృతిక కార్యక్రమాలు
డిపిఆర్ఓ రామచంద్ర రాజు

**విజేత,పాపన్నపేట :** ఏడుపాయల వనదుర్గమ్మ అమ్మ వారి జాతర వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు మూడు రోజులు పాటు ఆహూతులను అలరించాయి. ఏడుపాయల జాతర ఉత్సవాలు ఎంతో వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగాయి. జాతర సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్థానిక కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, జానపద గీతాలు, కొలాటం వంటి సంప్రదాయ కళారూపాలు ప్రేక్షకుల మదినిఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా యువతుల బృందం ప్రదర్శించిన సంప్రదాయ నృత్యం అందరినీ ఆకర్షించింది. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ప్రశంసలు అందుకున్నాయి. జాతర ప్రాంగణంలో భక్తులతో కిటకిటలాడుతూ ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. నిర్వాహకులు కళాకారులకు సన్మానాలు నిర్వహించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ. నేటి సమాజాన్ని జాగ్రత్తపరిచేవి కలలని కౌవులు కళాకారులకు మెట్టినిల్లు మెదక్ జిల్లా అని, ఇలాంటి కార్యక్రమాలు భక్తి, సంస్కృతిని పరిరక్షించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళలకు ఉందని అన్నారు.మంచి నైపుణ్యం గల ,కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారని, వారు చేసే సాంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి కనువిందు చేస్తాయని చెప్పారు తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వం విశేష ఆదరణ కలిగిస్తుందని అన్నారు. జాతర ఉత్సవాలు భక్తి, సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయని తెలిపారు. జిల్లా పాలనయంత్రణంగా తరఫున భద్రతా చర్యలు, తాగునీటి సదుపాయం, పారిశుధ్య ఏర్పాట్లు సమర్థంగా చేపట్టినట్లు భక్తుల నుండి ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్పి మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ పటేల్..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్ళపల్లి మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది వనపర్తి తిరుపతి గుండెపోటుతో మరణించగా వారి ఇంటికి వెళ్లి ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన టిఆర్పి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ పటేల్. అయన మాట్లాడుతు గ్రామ పరిశుభ్రత మరియు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన చూపిన కృషి అభినందనీయమని, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారికి స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

## సాంబయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్



**విజేత ఖమ్మం :** కామేపల్లి మండలం కొమ్మినేపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చల్ల సాంబయ్య మంగళవారం నాడు అనారోగ్యంతో మరణించారు. వారి భౌతిక కాయానికి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకులహనుమంతరావు, సర్పంచ్ ధరావత్ అనురాధ జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, తోటకూరి శివయ్య, గుజ్జర్లపూడి రాంబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మరి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు, ఒక ఇంటి యజమాని కోల్పోవడం ఇంటి వాళ్లకు తీరని లోటుగా ఉంటుందని, మల్లి బాబు యాదవ్ విచారం వ్యక్తం చేశారు. వారికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చల్ల సాంబయ్య మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ చివరి వరకు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగానే మరణించారని, వారు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, షేక్ రబ్బానీ పాషా, ధరావత్ లాలు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్,చల్ల మల్లయ్య చల్ల నాగేశ్వరరావు, చల్ల పెద్ద మల్లయ్య, బండి నాగేశ్వరరావు, దేరంగుల తిరపయ్య, రామచంద్రు, మొగిలి శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ జలవిలయం.. అర్ధరాత్రి పగిలిన తాగునీటి పైప్ లైన్

పార్క్ చేసిన కార్లు, ద్విచక్ర వాహనాలు వరద నీటిలో







**విజేత రాజేంద్రనగర్ :** మణికొండ వాసులకు మంగళవారం తెల్లవారుజామున ఊహించని షాక్ తగిలింది. సింగూర్ రిజర్వాయర్ నుండి నగరానికి తాగునీటిని సరఫరా చేసే భారీ పైపులైన్ ఒక్కసారిగా పగిలిపోవడంతో..ఆ ప్రాంతంలో 'మినీ సునామీ' లాంటి దృశ్యాలు కనిపించాయి.తెల్లవారుజామున సుమారు 2:30 గంటల ప్రాంతంలో పైపులైన్ భారీ శబ్దంతో పగిలిపోయింది.సెకన్ల వ్యవధిలోనే లక్షలాది లీటర్ల నీరు ఎంప్లాయీస్ కాలనీ, శివ సాయి కాలనీలను ముంచెత్తింది. అపార్ట్మెంట్ బేస్మెంట్లు నీట మునిగాయి. పార్క్ చేసిన కార్లు, ద్విచక్ర వాహనాలు వరద నీటిలో తేలియాడటంతో నివాసితులు భయాందోళనకు గురయ్యారు. స్థానికుల సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, హైడ్రా బృందాలు, మున్సిపల్ అధికారులు రంగంలోకి దిగారు. పైపులైన్ పగిలిన ధాటికి రోడ్డు పూర్తిగా కొట్టుకుపోవడంతో ఆ ప్రాంతంలో రాకపోకలు నిలిచిపోయాయి. అదృష్టవశాత్తూ సమీపంలోని పండెన వాగు వరద నీటిని తనలోకి మళ్లించుకోవడంతో పొరుగు కాలనీలు మునిగిపోకుండా భారీ ప్రమాదం తప్పింది.

## కృష్ణ మండలంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**విజేత కృష్ణ :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత గౌరవనీయులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా కృష్ణ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గుడెబాల్లూరు గ్రామ టైరోడ్ దగ్గర కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం భారీ బాణా సంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రం ప్రాసెసింగ్‌లో అనుమానాలు

అధికారి పాత్రపై విచారణ కోసం డిమాండ్




**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా ఏదుల మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో గతంలో మద్యం, మాంసం అమ్మిన మీసేవ షాపు ప్రాసెస్ చేస్తున్న కొత్త ఈడియం చెన్నారంలో ఒక మీసేవ అనేక లొకేషన్‌లో నడిపిస్తూ మద్య మాంసం అమ్మినందున 2023 సంవత్సరంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ మీ సేవను తనిఖీ చేసి చర్య తీసుకున్నారు. అప్పటినుంచి అ మీసేవ ఇనాక్టివ్‌లో ఉంది, నడపడం లేదు. ఇప్పుడు ఆ మీ సేవను చేన్నారం మెయిన్ రోడ్డు మీద కొత్తగా వచ్చిన ఈడీఎం వెంకటేష్ ప్రాసెస్ చేసి ఎనేబుల్ చేశారు. ఈ విషయం గురించి ఈడీఎంను అడగగా తను ప్రాసెస్ చేసి వెరిఫికేషన్ చేస్తున్నామని అన్నారు. దీనిపైన భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. అందులో రికార్డు పరిశీలించకుండా ప్రాసెస్ అనేది చేశాడని తనే వెల్లడించాడు. మళ్లీ ప్రాసెస్ చేయలేదని తెలుపుతున్నాడు. కావున దీన్నిబట్టి ఆయన స్వలాభం పొందినట్లు తెలుస్తుంది.కావున అధికారులు పై విషయంపై విచారణ చేసి సదరు అధికారిపై చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయగలరని కోరుతున్నారు.

## సీఎం కప్ 2025-26 రాష్ట్రస్థాయికి అర్హులైన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు





**విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణంలోని సమీక్ష ఆర్ట్స్ అకాడమీ కి చెందిన ఎరవెల్లి సమీక్ష యోగ ఆర్టిస్ట్ సింగిల్ అండర్ 14, ఎరవెల్లి శ్రీహర్ష కరాటే ఉష్ అండర్ 17, బూరెల సాయి తేజ యోగ రిథమిక్ అండర్ 14, బూరెల అక్షయ ట్రెడిషనల్ ఉష్ అండర్ 17, ఐశ్వర్య ద్వితీయ స్థానం ఉష్ అండర్ 14, సీఎం కప్ లో జరిగిన జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి కి అర్హులుగా కావడం జరిగింది. వీరు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ యాకూబ్, రాజయ్య పిటి, డిఓవైఎస్, చేతుల మీదుగా మెడల్స్ అందుకోవడం జరిగింది. ఫిబ్రవరి 21 వ తారీకు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి కాంపిటీషన్లో పాల్గొంటున్నారు. ఇందుకుగాను ఆల్ఫాన్సా హై స్కూల్ ప్రిన్సిపాల్, తవక్కల్ హై స్కూల్ ప్రిన్సిపాల్, మందమర్రి మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్ పర్సన్ కి అభినందనలు తెలియజేయడం జరిగినది. సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్ పర్సన్ మెర్సీ రాణి మాట్లాడుతూ అతి తక్కువ టైంలోనే పిల్లలు మంచిగా శిక్షణ పొంది ఎస్ డి ఎఫ్ సీఎంకప్ లో మేము రాష్ట్రస్థాయి వరకు వెళ్తున్నందుకు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాము. దీనిలో తల్లిదండ్రుల ప్రోత్సాహానికి గురువుల యొక్క ప్రోత్సాహం స్కూల్ ప్రోత్సాహాలకి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇంకా ముందు ముందు ఇలాగే పిల్లలు అన్ని రంగాలలో ముందుకు కొనసాగాలని తన యొక్క అభినందనలు తెలియజేయడం జరిగింది.

## మాఘ అమావాస్య సందర్భంగా గో దాణా వితరణ కార్యక్రమం

శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఖమ్మం.



**విజేత ఖమ్మం :** మాఘ బహుళ అమావాస్య (విశేషమైన తిథి. భౌమ అమావాస్య మౌని అమావాస్య గా ప్రత్యేకం) సందర్భంగా స్థానిక నగర పెద్దలు, దాల్ వ్యాపారులు, మార్కెట్ వ్యాపారులు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారముతో రూ.83,000/-ల విలువ కలిగిన గో గ్రాసమును గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాల వారికి రూ.52,000/-, టేకులపల్లి గోశాలకు రూ.14,000/-, భద్రాచలంలోని కల్పతరు సాలగ్రామ శ్రీ నరసింహ స్వామి గోశాలకు రూ.12,000/-, 3వ పట్టణములోని శ్రీ గుంటి మల్లేశ్వర స్వామి గోశాల, శ్రీ శారదాంబ గోశాల, శ్రీ రంగనాథ స్వామి గోశాల మరియు శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి గోశాలల వారికి రూ 5,000/-ల విలువ గలిగిన దాణా ను దాతల పక్షనా వితరణ చేయడమైనది. ఈ అమావాస్య నాడు గో దాణా కు ధన - వస్తు రూపేణా సహకరించిన యావన్మంది దాతలకు, వారి కుటుంబ సభ్యులకు శ్రీ స్థంభాద్రి వాసుని మరియు నడిచే ప్రత్యక్ష దైవం శ్రీగోమాతల అనుగ్రహం, ఆశిస్సులు కలుగవలెనని ఆయా గోశాలల యజమాన్యముల వారి తరపున కృతజ్ఞతలు, ధన్యవాదములుతెలియచేసినారు. ఇట్టి గో సేవా కార్యక్రమం లో తూములూరి లక్ష్మీ నరసింహారావు, సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, జంగిలి రమణ, ఆత్మకూరి రామారావు,గజ్జి సూర్యనారాయణ, పులిపాటి సంపత్, వంగవీటి నవీన్,బుర్రి చంద్రం, కటకం భాస్కర్, సుంకర యల్లారావు, దాల్ యజమానులు శ్రీ వజినేపల్లి నరసింహ రావు, జల్లేపల్లి శ్రీరామ్ రావు, పెనుగొండ ఉమాశంకర్ రావు, కొత్తా రాజేశ్వరరావు, యు .మల్లిఖార్జున రెడ్డి, చల్లా రమేష్, ఎ స్ . శ్రీనివాసరెడ్డి, మోతుకూరి రవి, జూలకంటి సంతోష్ తదితరులు గోసేవలో పాల్గొన్నారు.

## కె.సి.ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సాధకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు కె.సి.ఆర్ 72వ జన్మదినాన్ని పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించబడ్డాయి.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో కె.సి.ఆర్ బర్త్ డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ కె.సి.ఆర్ పాలననే తెలంగాణకు శ్రీరామ రక్ష అని ప్రజలు భావిస్తున్నారని, మళ్ళీ సారు రావాలి అని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన కె.సి.ఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి, కౌన్సిలర్స్ మురలీ సాగర్, శ్రీకర్ గౌడ్, మాజీ జెడ్.పి.టి.సి రఘుపతి రెడ్డి, జాత్రు నాయక్, హేమంత్ ముదిరాజ్, సునీల్ వాల్మీకి, సయ్యద్.జమీల్, నందిమల్ల.రమేష్, సూర్యవంశం.గిరి, జె.శ్రీనివాసులు, జోహెబ్ హుస్సేన్, బండారు.కృష్ణ, డాక్టర్.డ్యానియల్, చిట్యాల.రాము, నీలస్వామిమహేశ్వర్ రెడ్డి, గాలిగల్ల. క్రాంతి, వెంకట్ సాగర్, హారీఫ్, గంధం.వి విజయ్, వగ్రాల.సాయిబాబా, పార్థసారథి గౌడ్, లోకాజీ, ఖాదర్శ తదితరులు పాల్గొన్నారు.

## రేవల్లి మండలంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

క్యాలెండర్ ఆవిష్కరణ



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలు వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలో జరిగాయి. ఈ సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేసీఆర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందిందని మాజీ సర్పంచ్ గౌతమి శివరాం రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అబ్బాస్ , కో ఆప్షన్ నెంబర్ ఎండి కాజా, ప్రస్తుత ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి,అన్నారు.

## ఘనంగా అమావాస్య అన్న ప్రసాదం



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఆర్యవైశ్య సంఘం బోయిన్పల్లి వారి ఆధ్వర్యంలో అస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తాలో అమావాస్య సందర్భంగా అన్న ప్రసాదం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్పల్లి మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, ఆయన తనయుడు యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ హాజరై అన్న ప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు భక్తులతో కలిసి ప్రసాదం పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని అభినందించారు. సమాజంలో ఐక్యత, సేవా భావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం బోయిన్పల్లి కమిటీ సభ్యులు బాలేశం, రాము, వీరేశం, రమణ, శివకుమార్, రామచంద్రం, విజయ్ కుమార్, శ్రీనివాస్, వెంకటేశం, శ్యామ్, ఈశ్వరయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


## గోదావరి ఇసుక ఆపండి



**విజేత బెల్లంపల్లి :** గోదావరి నుండి ఇసుక సరఫరా చేయడం ద్వారా భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాపీ కార్మిక రెండవ సంఘం అధ్యక్షులు బాణయ్య అన్నారు. మంగళవారం బెల్లంపల్లి కాంట చౌరస్తా వద్ద కార్మికులతో కలిసి నిరసన తెలిపారు.గోదావరి ఇసుక మందం ఉండడం ద్వారా జల్లెడ పడితే తక్కువ ఇసుక వచ్చి కూలీలకు పని దొరకడం లేదని వాపోయారు.ఖర్జీ నుండి ఇసుక సరఫరా అయ్యేలా చేయాలని ఎమ్మెల్యేను కోరారు.

## ఉపాధి హామీ పనులతో నిరుపేద కుటుంబాలకు జీవనోపాధి..

పోతుగల్లు సర్పంచ్ ఏలేటి తిరుపతి..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి ఉపాధి హామీ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉపాధి హామీ పనులతో నిరుపేద ప్రజలకు జీవనోపాధి కలుగుతుందన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని..ఉపాధి పొందాలన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు అందుబాటులో మంచినీటి సౌకర్యం, వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు.

# హల్దీరామ్ స్వీట్ హౌస్ పై కేసు నమోదు

గడువు ముగిసిన ఫుడ్ పదార్థాలను ఆఫర్ పేరుతో అమ్మకాలు

కల్తీ స్వీట్ల విక్రయం..









**విజేత రాజేంద్రనగర్ :** అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హల్దీరామ్ స్వీట్ హౌస్‌లో స్వీట్లు కొనుగోలు చేసిన వినియోగదారులు.. అవి పాడైపోయి స్వీట్ పై బూజు పట్టి ఉండటాన్ని గమనించారు. పాడైపోయిన స్వీట్ల గురించి నిర్వాహకులని ప్రశ్నించగా, వారు బాధ్యతారాహిత్యంగా, నిర్లక్ష్యంగా సమాధానం.. హల్ది రామ్ స్వీట్ హౌస్ లో గడువు ముగిసిన ఫుడ్ పదార్థాలను ఆఫర్ పేరుతో అమ్ముతున్నారని. బాధితులు ఆరోపించారు.యాజమాన్యం తీరుతో విసిగిపోయిన బాధితులు వెంటనే అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు హల్దీరామ్ స్వీట్ హౌస్‌పై కేసు నమోదు చేశారు. పాడైపోయిన స్వీట్లను పోలీసులు స్వాధీనం చేసుకుని, పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (FSL)కి పంపారు. ల్యాబ్ రిపోర్ట్ వచ్చిన తర్వాత, నివేదికలో కల్తీ జరిగిందని తేలితే యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# వరుసగా రెండవసారి కౌన్సిలర్ గా ఘనవిజయం

పోలు ఉమాదేవి శ్రీనివాస్ విజయోత్సవ ర్యాలీ



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మున్సిపాలిటీ 33వ వార్డు కౌన్సిలర్‌గా స్వతంత్ర అభ్యర్థి పోలు ఉమాదేవి ఘన విజయం ఘన విజయం సాధించారు నేడు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం 33 వ వార్డులో భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు డి.జే పాటలు బాణాసంచా తో మహిళలు వార్డు ప్రజలతో కలిసి అట్టహాసంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బస్తీ వాసులు పోలు ఉమాదేవి శ్రీనివాస్ కు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలు ఉమాదేవి శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రజలు తమపై ఉంచి మళ్లీ గెలిపించినందుకు 33 వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని వాడ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలి శ్రీనివాస్ యూత్ సభ్యులు, మహిళలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా రథోత్సవం





**విజేత,రాయికల్ :** మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆఖరి ఘట్టమైన శివపార్వతుల రథోత్సవం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. రాయికల్ మండలం కొత్తపేట గ్రామ శ్రీరాజరాజేశ్వర స్వామి(నాగాలయం)ఆలయ మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి ఘట్టమైన రథోత్సవ కార్యక్రమాన్ని మంగళవారంరోజున ఆలయ అర్చకులు చెరకురాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో పండితులు రాంగోపాల్ బృందం శ్రీ రాజరాజేశ్వరస్వామికి 'బిల్వార్చన' గావించి, స్వామి రథమునకు ప్రత్యేకపూజలను చేశారు. అనంతరం జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులు మంగళ వాయిద్యాలు మంగళహారతులతో ఓం నమశ్శివాయ!ఓం నమశ్శివాయ! హర హర మహాదేవ! శంభో శంకర!అంటూ భక్తి పారవశ్యంతో రథాన్ని లాగుతుంటే రథం ముందర శివసత్తుల పూనకాలు, ఒగ్గు కళాకారుల డప్పు వాయిద్యాల నృత్యాలతో,పిల్లల కేరింతలతో భక్తుల శివనామ స్మరణ,భజనలతోరథము లాగుతుంటే నిర్వాహకులు ఆలయం చుట్టు ప్రదక్షిణ గా కిక్కిరిసిన భక్తుల ఆనందోత్సవాలతో వైభవంగా రథోత్సవంను నిర్వహించారు. స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాయికల్ ఎస్సై సి.హెచ్.సుదీర్ రావు తన సిబ్బంది ఏఎస్ఐ దేవేందర్ నాయక్ తో కలిసి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయకమిటీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని 3 రోజులపాటు ఘనంగా నిర్వహించగా భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ రథోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీనుగుఅంజయ్య,ఆలయ చైర్మన్ జి.రాము,ఈవో.ఎం.విక్రమ్ గౌడ్, ఆలయ పాలక కమిటీ,మూటపల్లి గ్రామసర్పంచ్ సంగెంకీర్తన రమేష్ ,శివాజీ నగర్(వడ్డెరకాలనీ)గ్రామసర్పంచ్ బోదాసుచంద్రశేఖర్,ఇరు గ్రామాల పాలకవర్గం మరియు జిల్లా నలుమూలల నుండి వచ్చిన వేలాదిమంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలవికాస ఆధ్వర్యంలో అనాథ పిల్లల జన్మదిన వేడుకలు



**విజేత : చిగురుమామిడి :** హుస్నాబాద్ పట్టణంలోని వైశ్య భవనంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో బాలవికాస (అనాథ) పిల్లల జన్మదిన వేడుకలు నిర్వంహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి హాజరై మాట్లాడుతూ హుస్నాబాద్ ఏరియాలోని బాలవికాస సంస్థ పని చేసే గ్రామాల్లోని తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను బాలవికాన సంస్థ గత 30 సంవత్సరాల నుండి దాదాపు 1500 మంది వికాస పిల్లలను అక్కున చేర్చుకొని వారిని చదివిస్తూ బాగోగులు తెలుసుకుంటూ ప్రతి సంవత్సరం జన్మదిన వేడుకలు జరుపుతూ అండగా బాలవికాస సంస్థ నిలిచిందని అన్నారు. బాలవికాస రాష్ట్ర అధ్యక్షులు కేడం లింగమూర్తి బాలవికాస ద్వారా వాటర్ ప్లాంట్లు, ఎంతోమంది పిల్లలకు చదివిస్తున్నారని అన్నారు. బాలవికాస సంస్థ మహా అభివృద్ధి పథకం ప్రాజెక్ట్ కో ఆర్టినేటర్ జ్యోతి మాట్లాడుతూ బాలవికాస సంస్థ వ్యవస్థాపకురాలు బాలక్క ఎన్నో స్వచ్ఛంధ కార్యక్రమాలు చేస్తూ పేదప్రజలకు అండగా ఉంటుందని, రైతులకు సేంద్రీయ వ్యవసాయం, వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి శుద్దితో త్రాగునీరు, పలు కార్యక్రమాల ద్వారా సేవలందించడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో మాలపల్లి సర్పంచ్ వెన్న స్వర్ణలత, కౌన్సిలర్లు పూదరి వరప్రసాద్, చెన్నబోయిన అనూష,సావుల మంజుల ,జేఏసీ నాయకులు గంపల శ్రీనివాస్, వెన్న రాజు, విద్యాసాగర్, బాలవికాస సంస్థ ఫీల్డ్ కో ఆర్డినేటర్స్ జ్యోతి, అమూల్య హుస్నాబాద్ ఆఫీస్ మేనేజర్ పిల్ల జ్యోతి, అలుమల్ల నిర్మల, తలపాక శ్రీమతి, వర్గన్నపేట, హాసనపర్తి, బెజ్జంకి సెంటర్ల మేనేజర్లు రాణి, రమ, అన్న మేరీ, దాతలు, విలేజి లీడర్లు సుజాత ,వినీత ,గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జమాఅతె ఇస్లామ్ హింద్ మహిళా శాఖ ఆధ్వర్యంలో రమజాన్ స్వాగత సభ





**విజేత ఖమ్మం :** దివ్యఖుర్ఆన్ బోధనలు మానవాళికి ఇహంలోనూ, పరంలోనూ దారిచూపుతాయని, మంచి, చెడుల విచక్షణ చూపే ఈ గ్రంథం రమజాన్ నెలలో అవతరించిందని అందుకుగాను రమజాన్ నెలకు ప్రాముఖ్యం లభించిందని జమాఅతె ఇస్లామీ హింద్ జాతీయ కార్యవర్గ సభ్యురాలు నాసిరా ఖానమ్ సాహిబా అన్నారు. జమాఅతె ఇస్లామీ హింద్ ఖమం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అధ్యక్షతన స్థానిక ఉర్దు ఘర్ షాదీఖానా నందు నిర్వహించిన రాబోయే రమజాన్ నెలను పురస్కరించుకొని రమజాన్ నెల స్వాగత సమావేశంలో ఆమె మాట్లాడుతు దివ్యఖుర్ఆన్ సమస్త మానవాళికంతటికి మార్గదర్శక గ్రంధమన్నారు. దైవుని అభీష్టం, మానవుని జీవన విధానం తెలియజేసే పవిత్ర గ్రంధమే దివ్య ఖుర్ఆర్. అల్లాహ్ ఆదేశాలు బోధనలు లోకానికి అందించిన అధ్యాత్మిక సారం. ఖుర్ఆన్ అంటే పఠించే గ్రంధం. ఈ మాసంలో అధికంగా ఖుర్ఆన్ ఏకాగ్రతతో అర్ధం చేసుకుంటూ పఠించాలి దైనందిన కార్యక్రమాలకు తక్కువ సమయాన్ని కేటాయిస్తు మిగిలిన కాలమంతా దైవనామ స్మరణ, ఖుర్ఆన్ పఠన ఆరాధనల్లో గడపాలని అన్నారు. ప్రకృతి వనరులైన గాలి, నీరు, సూర్యరశ్మి ఏవిధంగా మానవాళి సొంతమో ఖుర్ఆన్ గ్రంథమూ అందరి సొంతమని, ఇది ఏ ఒక్కరి సొత్తూ కాదని ఆయన అన్నారు. అనంతరం జమాఅతె ఇస్లామీ హింద్ హైదరాబాద్ సభ్యురాలు అర్జుమన్డ్ రిజ్వి సాహెబా మాట్లాడుతు రంజాన్ మాసం అందరికి శుభాలు. క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రంజాన్ నెల అన్నారు. ఉపవాసాల ప్రత్యేకత, జకాత్ ప్రాముఖ్యత గురించి ముస్లిం మహిళలందరికి అవగాహన ఉండాలన్నారు.రంజాన్ నెలలో ఉపవాసం ఉంటు గర్వం, ఈర్ష్య, చాడీలు చెప్పడం, అసత్యాన్ని పలకడం, అసత్యాన్ని ఆచరించడం మాననివారు ఉపవాసం పాటిస్తున్నట్లు కాదన్నారు. అందుకే ప్రతి వ్యక్తి భక్తిశ్రద్ధలతో ఉపవాసం పాటించాలని అన్నారు. రంజాన్ నెలలో ఉపవాసాలు ఉంటూ ఏ విధంగా అయితే సత్కార్యాలు ధానధర్మాలు చేస్తున్నాము మిగతా కాలంలో కూడా అలాగే ఉండాలని అన్నారు.అనంతరం జమాఅతె ఇస్లామి హింద్ సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, నార్త్ అధ్యక్షురాలు హుస్నేన్ బి , సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం ,వెస్ట్ అధ్యక్షురాలు ఫర్జానా రమజాన్ నెల గొప్పతనం మరియు మహిళలు పాటించవలసిన నియమాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ జిల్లా మహిళా పబ్లిక్ రిలేషన్ కన్వీనర్ హాజీరా సదఫ్ ,కో కన్వీనర్ జహిరా, సెంట్రల్ ఉపాధ్యక్షురాలు షాజియా , సభ్యులు సైదా భాను , గౌసియా , వహెదా , ఆరిఫా, అతియా, సమీనా , రాఫిఖా, ఖాసిమ షాహిన్, నస్రీన్ , నసీమున్నిసా,తస్లీమ్ సుల్తానా, అబిదా సల్మా , అఫ్రోజ్, నూరీ అఫ్ష , అయిషా , సుమయ్య, ఫర్జానా,ఫాతిమా, సీమ అతహర్, సల్మ అఫ్ రోజ్, నూర్జహన్, షభానా, సబిహే మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఏడుపాయలలో భక్తి జ్వాలలు - లక్షలాది జనసందోహంతో జాతర మహోత్సవం








మొన్న ఒక పొద్దుల వైభవం... నిన్న బండ్ల ఊరేగింపు

అద్భుతం... ఈ రాత్రి రథోత్సవం అఖండ ఆధ్యాత్మిక వేడుక

**విజేత మెదక్ :** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత విశిష్టమైన ఆధ్యాత్మిక క్షేత్రాల్లో ఒకటైన ఏడుపాయల దుర్గ భవాని దేవాలయం పరిసర ప్రాంతం ప్రస్తుతం భక్తి సముద్రంగా మారింది. ప్రతి ఏడాది జరిగే జాతర ఈసారి మరింత వైభవంగా మరింత ఘనంగా మరింత భక్తి పరవశంతో కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తుండటంతో ఏడుపాయల ప్రాంతం పండుగ నగరంగా కళకళలాడుతోంది. మంజీరా నది ఏడుపాయలుగా విడిపోయి ప్రవహించే ఈ పవిత్ర క్షేత్రం ప్రకృతి అందాలు ఆధ్యాత్మిక వాతావరణం సంప్రదాయ వైభవం కలిసి ఒక మహోత్సవ వేదికగా నిలుస్తోంది తెల్లవారుజామున నుంచే అమ్మవారి దర్శనం కోసం భారీ క్యూలు కనిపిస్తున్నాయి. జై దుర్గామాత నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోతోంది. మొన్న జరిగిన ఒక్క పొద్దుల కార్యక్రమం జాతరలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచింది. ఉదయం సూర్యోదయానికి ముందే భక్తులు మంజీరా నది తీరానికి చేరుకుని పవిత్ర స్నానం చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పూలతో కొబ్బరికాయలతో బోనాలతో అమ్మవారిని అలరించారు. ప్రతిజ్ఞలు తీర్చుకోవడానికి వచ్చిన కుటుంబాలు పెద్ద సంఖ్యలో కనిపించాయి. రోజు ఆలయ పరిసర ప్రాంతం భక్తి సంగీతంతో, డప్పుల నాదాలతో, గంటల ఘంటికలతో మారుమోగిపోయింది. నిన్న జరిగిన బండ్ల ఊరేగింపు జాతరలో అత్యంత ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయ ఎద్దుల బండ్లను రంగురంగుల పూలతో, జెండాలతో అలంకరించి ఊరేగింపుగా తీసుకువచ్చారు. బండ్లపై అమ్మవారి చిత్రాలు ప్రతిష్ఠించి గ్రామాల నుంచి భక్తులు ఊరేగింపుగా తరలివచ్చారు. నాదస్వరాలు, డప్పులు, తాళాలతో సాగిన ఈ ఊరేగింపు భక్తుల్లో ఉత్సాహాన్ని నింపింది. పోతరాజుల వేషధారణలో కళాకారులు నృత్యాలు చేయడం, యువత డప్పులు వాయిస్తూ ఊరేగింపుకు ఉత్సాహం తీసుకురావడం జాతర వైభవాన్ని రెట్టింపు చేసింది. మార్గమధ్యంలో భక్తులు హారతులు ఇస్తూ అమ్మవారిని ప్రార్థించడం ఒక అపూర్వ దృశ్యంగా నిలిచింది. ఈరోజు రాత్రి జరగబోయే రథోత్సవం కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పూలతో, విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించిన రథం సిద్ధంగా ఉంది. రాత్రి వేళల్లో రథం ఊరేగింపుగా సాగేటప్పుడు వేలాది మంది భక్తులు పాల్గొని జై దుర్గామాత నినాదాలతో మారుమోగించనున్నారు. రథం ముందుకు కదులుతుండగా భక్తులు హారతులు ఇస్తూ, కొబ్బరికాయలు కొడుతూ తమ భక్తిని వ్యక్తపరుస్తారు. రాత్రి వెలుగుల్లో మెరిసే రథం దృశ్యం ప్రతి సంవత్సరం జాతరలో అత్యంత ఆధ్యాత్మిక ఘట్టంగా నిలుస్తుంది. జాతర సందర్భంగా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాలు, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా చూస్తున్నారు. మంజీరా నది వద్ద ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించేందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. జాతరతో ప్రాంతీయ వ్యాపారాలు కూడా ఉత్సాహంగా సాగుతున్నాయి. పూజా సామగ్రి, బొమ్మలు, మిఠాయిలు, పండ్లు, గ్రామీణ కళల వస్తువులు అమ్మే దుకాణాలు ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి. చిన్న వ్యాపారులకు ఈ జాతర ఒక పెద్ద ఆదాయ వనరుగా మారింది. తాత్కాలిక హోటళ్లు, టీ దుకాణాలు, వినోద స్టాళ్లు సందడి పెంచుతున్నాయి. సాయంత్రం నుంచి రాత్రి వరకు ఆలయం వెలుగుల కాంతులతో మెరిసిపోతుంది. మంజీరా నది మీద పడే దీపాల ప్రతిబింబం, గాలిలో వినిపించే భక్తి గీతాలు, డప్పుల నాదాలు కలిసి ఒక ఆధ్యాత్మిక ప్రపంచాన్ని సృష్టిస్తున్నాయి. కుటుంబాలతో వచ్చిన భక్తులు దర్శనం అనంతరం కొంతసేపు ఆలయ ప్రాంగణంలో గడుపుతూ ఆ అనుభూతిని ఆస్వాదిస్తున్నారు. ఏడుపాయల జాతర అనేది కేవలం ఒక పూజా కార్యక్రమం మాత్రమే కాదు ఇది తెలంగాణ సంస్కృతికి ప్రతీక. గ్రామీణ సంప్రదాయాలు, కుటుంబాల కలయిక, భక్తి, విశ్వాసం కలిసి ఈ జాతరను ఒక మహోత్సవంగా నిలబెడుతున్నాయి. మొన్న జరిగిన ఒక పొద్దుల కార్యక్రమం, నిన్న జరిగిన బండ్ల ఊరేగింపు, ఈరోజు రాత్రి జరగబోయే రథోత్సవం కలిసి ఈసారి జాతరను మరింత విశిష్టంగా మార్చాయి. అమ్మవారి ఆశీస్సులు పొందాలనే కోరికతో వచ్చిన ప్రతి భక్తుడి మనసులో ఈ జాతర ఒక చిరస్మరణీయ అనుభూతిగా నిలుస్తోంది. జాతర ముగిసిన తరువాత కూడా అక్కడి భక్తి వాతావరణం, ఆధ్యాత్మిక అనుభూతి, సంస్కృతి వైభవం భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

# తెలంగాణలో ప్రమాణ స్వీకారం చేసిన మున్నూరుకాపుసోదరి,సోదరు లకు శుభాకాంక్షలు

శెట్టి రంగారావు, మున్నూరు కాపు జిల్లా నాయకులు.

**విజేత ఖమ్మం :** ఖమ్మం జిల్లా ఖమ్మం పట్టణ రాపర్తి నగర్ కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు మాట్లాడుతూ- ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఏడు కార్పొరేషన్లకు, 116 మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికలలో మున్నూరు కాపు కుల బాంధవులు సోదరీ, సోదరులగా గెలుపొందిన అభ్యర్థులు మేయర్లు,డిప్యూటీ మేయర్లు ,కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు ,వైస్ చైర్మన్లు , కౌన్సిలర్లు గా ప్రమాణ స్వీకారం చేసిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన శెట్టి రంగారావు.

**మేయర్లుగా** :1)కరీంనగర్ - కొలగాని శ్రీనివాస్,2)మంచిర్యాల - ధర్ని మధుకర్'

**చైర్మన్లుగా** : 1)గజ్వేల్ - గంగిశెట్టి చందన రవీందర్. 2)బెల్లంపల్లి - దావ స్వాతి రమేష్. 3)జగిత్యాల - సమిండ్ల వాణి శ్రీనివాస్. 4)భైంసా -తుమ్మెల్లదత్తాత్రి. 5)నిర్మల్-అప్పాల కావ్య గణేష్. 6)మెదక్- కానుగ రాధిక. 7)నాగర్ కర్నూల్- తీగల సునీంద్ర. 8)చెన్నూరు- పెద్దింటి పద్మా శ్రీనివాస్. 9)బాన్సువాడ- కాసుల విజయ బాలరాజు.

10ములుగు- చింతనిప్పుల చంద్రకళ. 11)వేములవాడ- పుల్కాం రాజు. 12)పెద్దపల్లి -నుగిళ్ళ మల్లన్న. 13)ఆదిలాబాద్- బండారి అనూష సతీష్.

14)కోస్గి - నాగులాపల్లి నరేందర్.

15)తాండూర్ - పట్లోళ్ల నీరజ.

16)భీంగల్ - బోదిరే నాగమణి.

మన మున్నూరు కాపు కులస్తులు మరియు ఇంకా మిగిలిన నాలుగు ఐదు కొన్ని పెండింగ్లో ప్రమాణ స్వీకారం ఉన్నా కార్పొరేషన్ చైర్మన్లు గా మరియు మున్సిపల్ చైర్మన్ లు గా ఎన్నుకోబడేది ఉన్న వారందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను



అని ఈ సందర్భంగా శెట్టి రంగారావు సంతోషం వ్యక్తం చేసినారు.

# కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో మానవహక్కుల అవగాహన సమావేశం






**విజేత. వెంకటాపురం :** (నూగురు ) ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో, మానవహక్కుల కమిటీ సహకారంతో మానవహక్కులపై అవగాహన సమావేశం కాఫెడ్ సంస్థ ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి మానవహక్కుల కమిటీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానవహక్కుల కమిటీ అధ్యక్షులు మొగుల్ల భద్రయ్య తమ బృందంతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు హరీకృష్ణ , మండల కమిటీ అధ్యక్షులు జయరాజు , జిల్లా జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు. రాష్ట్ర ఈసీ మెంబర్ ఏడుకండలు , మంగపేట మండల అధ్యక్షులు మరియు వారి బృందం, అలాగే వెంకటాపురం మండల మానవ హక్కుల సంఘం మండల అధ్యక్షులు మరియు వారి బృందం ఈ సమావేశంలో హాజరయ్యారు. కాఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు మాట్లాడుతూ, మానవహక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా వర్తిస్తాయని, అవి ఎక్కడ ఉల్లంఘించబడినా వాటికి వ్యతిరేకంగా చట్టపరంగా పోరాడే హక్కు ప్రతి వ్యక్తికి ఉందని తెలిపారు. ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మానవహక్కుల కమిటీ అధ్యక్షులు మొగుల్ల భద్రయ్య మాట్లాడుతూ, మానవహక్కుల ఉల్లంఘనలు చాలా వరకు కుటుంబ స్థాయిలోనే ప్రారంభమవుతున్నాయని, ప్రతి కుటుంబంలో పరస్పర గౌరవం, సమానత్వం ఉంటే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎక్కడైనా మానవహక్కులు ఉల్లంఘించబడితే తమ కమిటీ ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలబడుతుందని తెలిపారు. ఈ సమావేశానికి సుమారు 350 మంది ప్రజలు హాజరై మానవహక్కులపై అవగాహన పొందారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో మానవహక్కుల పట్ల చైతన్యం పెంపొందించడంలో కాఫెడ్ సంస్థ మరియు మానవహక్కుల కమిటీ కీలక పాత్ర పోషించాయి.

# జర్నలిస్ట్ కప్--2026కు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆహ్వానం అందించిన జర్నలిస్టులు





**విజేత,పినపాక :** పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి జర్నలిస్ట్ కప్--2026 క్రికెట్ టోర్నమెంట్ కు ఆహ్వానం అందజేశారు.పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ టోర్నమెంట్ జర్నలిస్టులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మధ్య స్నేహభావం, క్రీడాస్ఫూర్తి మరియు ఐక్యతను పెంపొందించే ఉద్దేశంతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జర్నలిస్టులు తమ వృత్తి బాధ్యతలతో పాటు క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి దిశానిర్దేశం చేసే వర్గమని, వారిలో ఐక్యత మరియు సత్సంబంధాలు పెంపొందించేందుకు ఇటువంటి క్రీడా కార్యక్రమాలు అవసరమని అన్నారు. టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి, సిఐ నాగబాబు, ఎస్సైలను కలిసి ఆహ్వాన పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పినపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ బృహస్పతి, బిల్లా నాగేందర్, ముక్కు మహేష్ రెడ్డి, సనప భరత్, కట్టా శ్రీనివాసరావు, బూరా శంకర్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయలలో భక్తి జ్వాలలు -- లక్షలాది జనసందోహంతో జాతర మహోత్సవం

మొన్న ఒక పొద్దుల వైభవం... నిన్న బండ్ల ఊరేగింపు అద్భుతం... ఈ రాత్రి రథోత్సవం

అఖండ ఆధ్యాత్మిక వేడుక

**విజేత మెదక్ :** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత విశిష్టమైన ఆధ్యాత్మిక క్షేత్రాల్లో ఒకటైన ఏడుపాయల దుర్గ భవాని దేవాలయం పరిసర ప్రాంతం ప్రస్తుతం భక్తి సముద్రంగా మారింది. ప్రతి ఏడాది జరిగే జాతర ఈసారి మరింత వైభవంగా మరింత ఘనంగా మరింత భక్తి పరవశంతో కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తుండటంతో ఏడుపాయల ప్రాంతం పండుగ నగరంగా కళకళలాడుతోంది. మంజీరా నది ఏడుపాయలుగా విడిపోయి ప్రవహించే ఈ పవిత్ర క్షేత్రం ప్రకృతి అందాలు ఆధ్యాత్మిక వాతావరణం సంప్రదాయ వైభవం కలిసి ఒక మహోత్సవ వేదికగా నిలుస్తోంది తెల్లవారుజామున నుంచే అమ్మవారి దర్శనం కోసం భారీ క్యూలు కనిపిస్తున్నాయి. జై దుర్గామాత నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోతోంది. మొన్న జరిగిన ఒక్క పొద్దుల కార్యక్రమం జాతరలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచింది. ఉదయం సూర్యోదయానికి ముందే భక్తులు మంజీరా నది తీరానికి చేరుకుని పవిత్ర స్నానం చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పూలతో కొబ్బరికాయలతో బోనాలతో అమ్మవారిని అలరించారు. ప్రతిజ్ఞలు తీర్చుకోవడానికి వచ్చిన కుటుంబాలు పెద్ద సంఖ్యలో కనిపించాయి. రోజు ఆలయ పరిసర ప్రాంతం భక్తి సంగీతంతో, దప్పుల నాదాలతో, గంటల ఘంటికలతో మారుమోగిపోయింది. నిన్న జరిగిన బండ్ల ఊరేగింపు జాతరలో అత్యంత ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయ ఎద్దుల బండ్లను రంగురంగుల పూలతో, జెండాలతో అలంకరించి ఊరేగింపుగా తీసుకువచ్చారు. బండ్లపై అమ్మవారి చిత్రాలు ప్రతిష్ఠించి గ్రామాల నుంచి భక్తులు ఊరేగింపుగా తరలివచ్చారు. నాదస్వరాలు, దప్పులు, తాళాలతో సాగిన ఈ ఊరేగింపు భక్తుల్లో






ఉత్సాహాన్ని నింపింది. పోతరాజుల వేషధారణలో కళాకారులు నృత్యాలు చేయడం, యువత దప్పులు వాయిస్తూ ఊరేగింపుకు ఉత్సాహం తీసుకురావడం జాతర వైభవాన్ని రెట్టింపు చేసింది. మార్గమధ్యంలో భక్తులు హారతులు ఇస్తూ అమ్మవారిని ప్రార్థించడం ఒక అపూర్వ దృశ్యంగా నిలిచింది. ఈరోజు రాత్రి జరగబోయే రథోత్సవం కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పూలతో, విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించిన రథం సిద్ధంగా ఉంది. రాత్రి వేళల్లో రథం ఊరేగింపుగా సాగేటప్పుడు వేలాది మంది భక్తులు పాల్గొని జై దుర్గామాత నినాదాలతో మారుమోగించనున్నారు. రథం ముందుకు కదులుతుండగా భక్తులు హారతులు ఇస్తూ, కొబ్బరికాయలు కొడుతూ తమ భక్తిని వ్యక్తపరుస్తారు. రాత్రి వెలుగుల్లో మెరిసే రథం దృశ్యం ప్రతి సంవత్సరం జాతరలో అత్యంత ఆధ్యాత్మిక ఘట్టంగా నిలుస్తుంది. జాతర సందర్భంగా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాలు, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా చూస్తున్నారు. మంజీరా నది వద్ద ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించేందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. జాతరతో ప్రాంతీయ వ్యాపారాలు కూడా ఉత్సాహంగా సాగుతున్నాయి. పూజా సామగ్రి, బొమ్మలు, మిఠాయిలు, పండ్లు, గ్రామీణ కళల వస్తువులు అమ్మే దుకాణాలు ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి. చిన్న వ్యాపారులకు ఈ జాతర ఒక పెద్ద ఆదాయ వనరుగా మారింది. తాత్కాలిక హోటళ్లు, టీ దుకాణాలు, వినోద స్టాళ్లు సందడి పెంచుతున్నాయి. సాయంత్రం నుంచి రాత్రి వరకు ఆలయం వెలుగుల కాంతులతో మెరిసిపోతుంది. మంజీరా నది మీద పడే దీపాల ప్రతిబింబం, గాలిలో వినిపించే భక్తి గీతాలు, దప్పుల నాదాలు కలిసి ఒక ఆధ్యాత్మిక ప్రపంచాన్ని సృష్టిస్తున్నాయి. కుటుంబాలతో వచ్చిన భక్తులు దర్శనం అనంతరం కొంతసేపు ఆలయ ప్రాంగణంలో గడుపుతూ ఆ అనుభూతిని ఆస్వాదిస్తున్నారు. ఏడుపాయల జాతర అనేది కేవలం ఒక పూజా కార్యక్రమం మాత్రమే కాదు ఇది తెలంగాణ సంస్కృతికి ప్రతీక. గ్రామీణ సంప్రదాయాలు, కుటుంబాల కలయిక, భక్తి, విశ్వాసం కలిసి ఈ జాతరను ఒక మహోత్సవంగా నిలబెడుతున్నాయి. మొన్న జరిగిన ఒక పొద్దుల కార్యక్రమం, నిన్న జరిగిన బండ్ల ఊరేగింపు, ఈరోజు రాత్రి జరగబోయే రథోత్సవం కలిసి ఈసారి జాతరను మరింత విశిష్టంగా మార్చాయి. అమ్మవారి ఆశీస్సులు పొందాలనే కోరికతో వచ్చిన ప్రతి భక్తుడి మనసులో ఈ జాతర ఒక చిరస్మరణీయ అనుభూతిగా నిలుస్తోంది. జాతర ముగిసిన తరువాత కూడా అక్కడి భక్తి వాతావరణం, ఆధ్యాత్మిక అనుభూతి, సంస్కృతి వైభవం భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

# కరెంట్ షాక్‌తో వ్యక్తి తీవ్ర గాయాలు

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటూ భార్య పిల్లల వేదన





**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం పరిధిలోని నర్సింగ్ గాయి పల్లి గ్రామంలో కరెంట్ షాక్‌తో వ్యక్తి తీవ్ర గాయాలయ్యారు. మంగళవారం చోటుచేసుకున్న ఈ సంఘటనలో వ్యక్తి 90% కాలిన గాయాలతో బాధపడుతున్నారు.స్థానికులు వివరాల ప్రకారం, వనపర్తి జిల్లా మెట్టుపల్లి ఆరో వార్డు గోకంపాండు మండల పరిధిలోని నర్సింగ్ గాయపల్లి కిరాణం సామాను డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ కంపెనీ కాళీ చేస్తున్న క్రమంలో లోపల ఉన్న సిసి కెమెరాతో పాటు బయట ఉన్న బోర్డు తీసే క్రమంలో బోర్డు 11 కేవీ వైర్ల మీద పడి కరెంట్ షాక్ కొట్టి కిందపడ్డాడు.వ్యక్తిని వనపర్తి ప్రభుత్వ దావకాలకు తరలించగా పరిస్థితి విషమించడంతో హుటా హుటిన హైదరాబాద్ కుకట్పల్లిలోని రేంజ్ దావకానపు కి తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు.ఈ సంఘటనపై విచారణ జరిపి ఆ ప్రైవేట్ కంపెనీ పై చర్యలు తీసుకొని నా భర్తకు న్యాయం చేసి నా కుటుంబాన్ని కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నానని, తీవ్ర గాయాలతో ఉన్న విలపిస్తూ వ్యక్తికి న్యాయం చేయగలరని అతని భార్య పిల్లలు తీవ్ర దొక్కలో బాధపడుతూ వాపోయారు.

# చేవెళ్లలో భక్తిశ్రద్ధల మధ్య అన్నప్రసాద వితరణ

మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు సేవా కార్యక్రమం

మహాశివరాత్రి రోజున భక్తులకు సేవ చేయడం

ఆనందంగా ఉంది అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి

**విజేత,చేవెళ్ల :** అన్నదానం అత్యున్నత సేవ, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం మానవతను నిలబెడుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పుష్కరిణి ప్రాంగణంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన మున్సిపల్ చైర్మన్ దేవర సమతావెంకట్ రెడ్డి, డీసీసీబీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మంగలి కళ్యాణి యాదగిరి, ముడవత్ కృష్ణ నాయక్, దావల్గారి గోపాల్ రెడ్డి, దేవర (అత్తెల్లి) మనిషా అనంత్ రెడ్డి, ముడిమ్యాల్ పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి తదితర నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.భారతీయ సంస్కృతిలో అన్నాన్ని పరబ్రహ్మ స్వరూపంగా భావిస్తారని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని



నిర్వహించిన సామాజిక సేవకుడు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి సేవలను ప్రజాప్రతినిధులు అభినందించారు. జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.భక్తులకు సేవ చేయడం దైవ అనుగ్రహంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కొనసాగిస్తున్నామని చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో ప్రసాదాన్ని స్వీకరించారు. నాయకులు, గ్రామస్తులు సామూహికంగా పాల్గొన్న ఈ కార్యక్రమం భక్తి, సేవాభావాన్ని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీనాథ్ రెడ్డి, శ్రీమాన్ రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి, వీహా లతో పాటు సీఐ భూపాల్ శ్రీధర్, స్థానిక నాయకులు అత్తెల్లి అనంత్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్ యాసిన్, మద్దెల జంగయ్య, మహమ్మద్ జాహేద్, గుండన్నగారి వెంకట్ రెడ్డి, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, మున్నూరు శ్రీకాంత్, దుర్గాప్రసాద్, గుడిపల్లి శ్రీకర్ రెడ్డి, గొంగుపల్లి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దోపోత్సవం

చేవెళ్ళ లోనీ వెంకన్న దోపోత్సవం

కన్నుల పండువగా శ్రీ బాలాజీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఊరేగింపు

భారీగా తరలివచ్చిన భక్తులు.



**విజేత, చేవెళ్ల :** శ్రీ బాలాజీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి దోపోత్సవం కన్నుల పండువగా జరిగింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం రోజున నిత్యము,బలిహరణం, ప్రత్యేకఅర్చనలు పుష్పాభిషేకం, అనంతరం రాత్రి 9గంటల నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు చేవెళ్ల మున్సిపల్ లోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి దోపోత్సవాన్ని నిర్వహించారు. దోపోత్సవాన్ని దేవాలయ ప్రాంగణం నుంచి స్వామి వారి పుష్కరిణి వరకు ఊరేగింపుగా డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలివేలు మంగమ్మను సైతం పుష్కరిణి వరకు తీసుకొచ్చారు. అనంతరం చెంచు వారి ఆటపాటల మధ్య స్వామి ఆభరణాలు దోచుకున్నారు. దోపోత్సవాన్ని తిలకించేందుకు. జిల్లాలోని నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలోని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,ఆలయ ఈవో నరేందర్, ఆలయ అర్చకులు, దేవుని వామనాచార్యులు,చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకటరెడ్డి, కౌన్సిలర్స్, బండారి శైలజ ఆగిరెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, అత్తిలి,మనీషా అనంతరెడ్డి,గ్రామ పెద్దలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**విజేత ఖమ్మం :-** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వరాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. అజయ్ కుమార్ ఆదేశాల ప్రకారం ఖమ్మంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కెసిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి హాజరై కేసీఆర్ జన్మదిన కేకును కట్ చేసి ఆశ్రమంలోని వృద్ధులకు, పార్టీ కార్యకర్తలకు పంచారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిపోసి, కోట్లాది మంది ఆకాంక్షలకు స్వరూపం కల్పించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు నడిపి, తెలంగాణను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. స్వరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి



దేశానికే ఆదర్శంగా నిలిచారని చెప్పారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టులతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ ప్రసాద్ రావు పువ్వాడ అజయ్



కుమార్ వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్, ఆరో డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి,23వ డివిజన్ కార్పొరేటర్ మాగబుల్,బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ సురేష్ నాయక్, రఘునాథపాలెం మండల అధ్యక్షులు అజ్మీర వీరు నాయక్, రఘునాథపాలెం మండల నాయకులు పిన్ని కోటేశ్వరరావు, మెంటం రామారావు, నగర యువజన విభాగం త్రీ టౌన్ అధ్యక్షులు మాటేటి కిరణ్, నగర ప్రచార కార్యదర్శి సకిన, మహిళా విభాగం నాయకురాలు కొల్లు పద్మ,బీసీ సెల్ నాయకులు వీరేంద్ర గౌడ్, యువజన విభాగం నాయకులు కొమ్ము విజేత,తదితరులు పాల్గొన్నారు.

# తిప్పాపూర్ గ్రామ శివారులో పెద్దపులి సంచారం

మూడు ఆవు దూడలు మృతి





**విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులో, పెద్దపులి సంచారం స్థానికంగా తీవ్ర భయాందోళనలో గ్రామ ప్రజలు. ప్రక్కన ఉన్న సిద్దిపేట జిల్లా నుండి అటవీ మార్గం ద్వారా ఈ పులి తిప్పాపూర్ గ్రామ పరిధిలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది.గత రెండు రోజులుగా గ్రామ శివారులో పెద్ద పులి సంచరిస్తున్నట్లు ఆనవాలు కనిపివ్వడంతో రైతులు భయందోళనలో ఉన్నారు. ఇప్పటికే మూడు ఆవు దూడలపై దాడి చేసి చంపివేయడంతో, పశువుల కళేబరాలను చూసిన రైతులు భయాందోళనతో అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పులి అడుగుజాడలను పరిశీలించారు. పులి సంచారం వాస్తవమేనని ధృవీకరించారు అధికారులు, గ్రామ ప్రజలు మరియు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్లకూడదని, రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పులిని పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.

# కోర్టు ఆదేశానుసారమే-భూదాన భూముల్లో పేదల ఇళ్లు

న్యాయస్థానం ఆదేశాలను గౌరవించాలి

పోలీసుల జోక్యం మానుకోవాలి

ఇళ్లస్థలాలకు వెంటనే నీటి, విద్యుత్ వసతి కల్పించాలి

జస్టిస్ బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి

**విజేత ఖమ్మం:-** కోర్టు ఆదేశానుసారం భూదాన భూముల్లో పేదలు ఇళ్లస్థలాలను నిర్మించుకున్నారని, వారికి వెంటనే నీటి వసతి, కరెంట్ సౌకర్యం తక్షణమే కల్పించాలని మాజీ హైకోర్టు న్యాయమూర్తి బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 2014లో వెలుగుమట్ల భూదాన భూమిని పేదల ఇళ్లస్థలాల కోసం కేటాయించబడిందని, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ ఇళ్లస్థలాలకు కనీస వసతులు ఏర్పాటు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడం వారిని అక్కడ నుండి వెళ్లగొట్టేందుకు పోలీసుల ద్వారా బెదిరించే కార్యక్రమాలు చేయడం బాధాకరమని అన్నారు. భూదాన భూమిని కబ్జా చేసే ప్రయత్నంలో రాజకీయ నాయకులు ఉన్నట్లు ఆరోపించారు. అట్టి భూమి నుండి పేదలకు భయభ్రాంతులకు గురి చేసి వెళ్లగొడితే ఆ భూమిని కబ్జా చేసే అవకాశం ఉంటుందని




అనుకోవడం అమాయకత్వమన్నారు. జిల్లా అధికారులు కోర్టు ఆదేశాలను అనుసరించి వెలుగుమట్ల భూదాన భూముల్లో ఇళ్లస్థలాలు ఏర్పాటు చేసుకున్న వారికి తక్షణమే సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు ఒత్తిడి మేరకు పోలీసులు ఒత్తిడి చేసి పేదలను వెళ్లగొట్టాలని చూస్తే వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, వారే బాధ్యులవుతారని హెచ్చరించారు. విజ్ఞతతో రాజ్యాంగం ప్రకారం కోర్టు అదేశాలను అనుసరించి వెలుగుమట్ల పేదలకు న్యాయం చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. భూదాన భూములను అమ్మే




హక్కు, కొనే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా రాజకీయ నాయకులు, కొంతమంది అధికారులు వెలుగుమట్ల భూములను ఆక్రమిస్తే న్యాయస్థానం ముందు నిలబడక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో భారత, చైనా మిత్రమండలి ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డాక్టర్ మోహన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది లక్ష్మీనారాయణ, తెలంగాణ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి డి.విజయేందర్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు భద్రు నాయక్, బిసి, ఎస్‌సి, ఎస్‌టి జెఏసి నాయకులు రాంబాబు, యర్రా బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ అధినేత జన్మదిన వేడుకలు

**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు చేవెళ్ల విఠల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,పలు గ్రామాల సర్పంచ్ లు,కార్యకర్తలు తదితరులు కేకును కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# కొత్తగుంపులో తీరిన కరెంటు కష్టాలు





3,50,000 అంచనా వేయంతో 24 గంటల కరెంట్.

టౌన్ ఫీల్డర్ కు మార్చిన విద్యుత్ శాఖ అధికారులు.

**విజేత,పినపాక :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం, జానంపేట గ్రామపంచాయతీ పరిధిలోగల కొత్తగుంపు గ్రామంలో నివాసం ఉంటున్న ప్రజలు విద్యుత్ అంతరాయంతో అన్నా ఇక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంగళవారం విద్యుత్ శాఖ డి.ఇ జీవన్ కుమార్, ఏ ఈ వేణుగోపాల్ జానంపేట 24 గంటల విద్యుత్తును అందే విధంగా జానంపేట సర్పంచ్ పూనెం ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ దాట్ల రాజేష్ ఆధ్వర్యంలో విద్యుత్ కనెక్షన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఈ జీవన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టినటువంటి విద్యుత్ సమస్యలపై అధికారులు వచ్చి ప్రజల సమస్యను తెల్చుకొని తగిన పరిష్కారం లభించే విధంగా ప్రజా బాట, పొలం బాట కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులు విద్యుత్ సమస్యలు ఉంటే నేరుగా విద్యుత్ శాఖ అధికారుల సంప్రదించాలి కానీ, వారి సొంత ప్రయత్నాలతో విద్యుత్ జోలికి వెళ్ళొద్దని అన్నారు. వ్యవసాయ మోటర్లు వినియోగిస్తున్నటువంటి ప్రజలు ప్లాస్టిక్ సంబంధించిన స్టార్టర్లు, బాక్స్ ను ఉపయోగించాలి తెలిపారు. కొత్తగుంట గ్రామంలో సుమారు మూడు లక్షల 50 వేల రూపాయలతో పినపాక ఏ ఈ వేణుగోపాలరావు 24 గంటల విద్యుత్ అందించడంలో దగ్గరుండి విద్యుత్ పనులు జరిగే విధంగా చూసిన ఏ ఈ వేణుగోపాలన అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ వీరారెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ అహ్మద్, ఏ.ఎల్.ఎం. మురళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, ఆవుల సునీల్, జరుపుల రాము, విజయ క్రాంతి రిపోర్టర్ అత్తి లక్ష్మీనారాయణ, జానంపేట వార్డు సభ్యులు పాటిబండ్ల సత్యనారాయణ, పోలిశెట్టి హరీష్, పొనుగోటి చందర్ రావు, గ్రామస్తులు తాతనేని సుబ్బారావు, బద్దల మాధవరావు, చలసాని మొగిలయ్య, కందులు జయరాజు, అన్నం అనిల్, బాలకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నికలు



**విజేత/పరకాల :** పరకాల నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పరకాల మరియు నడికూడ మండలాల కమిటీ ఎన్నికలు పరకాల ఎఫ్ జె ఫంక్షన్ హాలులో నిర్వహించారు.ఈ సందర్భంగా ముల్కనూరి రాములు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ప్రతి కుటుంబ సభ్యులకి అండదండగా ఉంటూ కష్ట సుఖాలలో పాలు పంచుకోవడం జరుగుతుంది అన్నారు. సంఘం అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల కమిటీ అధ్యక్షులు గా ముల్కనూరి రాములు , ప్రధాన కార్యదర్శిగా చెన్న మహేందర్ ,మరియు నడికూడ మండల కమిటీ అధ్యక్షులు గా వరికోల్ రవి కురిమిండ్ల , ప్రధాన కార్యదర్శిగా చెన్న సాంబయ్య , మరియు రెండు మండలాలకు ఉమ్మడి కోశాధికారిగా ముల్కనూరి రఘు ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగినది.. రెండు మండలాలకు గాను కార్యవర్గ సభ్యులుగా నాగవెల్లి నరేష్,చిక్కుల ప్రశాంత్, ఓదెల స్వామి, తూముల విజయ్, నాగవెల్లి ఎల్లన్న, చెన్న సంజయ్కుమార్, ముల్కనూరి రాజ్కుమార్, చెన్న రాజేష్, మాచర్ల రాజు, చెన్న సుదర్శన్ నియమించారు.

# గ్రామ పాలన వ్యవస్థను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి

జిల్లా కలెక్టర్ కె. హైమావతి





**విజేత, సిద్దిపేట ప్రతినిధి :** రెండు రోజులు జిల్లాలోని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామ పాలన వ్యవస్థల పనితీరును, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించే పర్యటనలో భాగంగా మంగళవారం జిల్లాకు చేరుకున్న ప్రొబిషనరీ డిప్యూటీ కలెక్టర్లు, డీఎస్పీలు, ఎక్సైజ్ సూపరింటిండెంట్లు, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు, గ్రేడ్ 2 మున్సిపల్ కమిషనర్లు మొత్తం 37 మందితో కూడిన గ్రూప్ వన్ మొదటి బ్యాచ్ అధికారులకు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను తెలియజేశారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల ద్వారా గ్రామ పాలన వ్యవస్థ పనితీరు, త్రాగునీరు సరఫరా, గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా స్థానికంగా ఉపాధి, మహిళా సంఘాలకు ఐకెపి ద్వారా ప్రోత్సాహం, వైద్య ఆరోగ్య సేవలు, అంగన్వాడి ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య విధానం, పాఠశాల విద్య, గురుకులాలు, ఇతర సంక్షేమ వసతి గృహాలు, జాతీయ, రాష్ట్ర, గ్రామీణ మున్సిపల్ రహదారులు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి, మార్కెటింగ్ తదితర అంశాలపై ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా శిక్షణ గ్రూప్ వన్ అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి గ్రామాలు ప్రతిరూపమని అన్నారు. గ్రూప్ వన్ అధికారులు భవిష్యత్తులో ప్రజలకు మంచి పాలను అందించేందుకు ఈ క్షేత్రస్థాయి పర్యటన చాలా ఉపయోగపడుతుందని, గ్రామీణ పరిపాలన వ్యవస్థనే ప్రధానమైన మన దేశంలో తప్పనిసరిగా గ్రామీణ పరిపాలన విధానాన్ని మరియు గ్రామ పంచాయతీలకు వచ్చే ఆదాయము, ప్రజల సేవ కోసం చేసే వ్యయం వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని అన్నారు. అన్ని రకాల రికార్డ్లను గ్రామపంచాయతీ లెవల్లో పరిశీలించాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత కోసం అమలు చేస్తున్న పరిశుద్ధ కార్యక్రమాలు, పల్లె ప్రకృతి వనాలు, శెగ్రిగేషన్ షెడ్లు, నర్సరీలు, మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా వ్యవస్థ, అంగన్వాడి, విద్యా, వైద్యం, మహిళా సంఘాలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, రహదారులు, పాడి పరిశ్రమ తదితర అన్ని వివరాలను సమగ్రంగా పరిశీలించడంతోపాటు త్రాగునీరు సరఫరాలో ముఖ్య పాత్ర పోషిస్తున్న మల్లన్న సాగర్ వద్ద మంగోల్ లో ఉన్న దేశంలోనే అతిపెద్ద గ్రామీణ ప్రాంతాలకు త్రాగునీరు అందించే వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్లాంటును పరిశీలించాలని, దాని పక్కనే హైదరాబాద్ మహానగరానికి త్రాగునీరు సరఫరా చేసేందుకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయలలో అంగరంగ వైభవంగా దుర్గాదేవి రథోత్సవం



రథాన్ని లాగిన వేలాది భక్తజనం





**విజేత,పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గాదేవి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న మహోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి జరిగిన రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా - శోభాయమానంగా జరిగింది .రథోత్సవాన్ని తిలకించేందుకు తెలంగాణ రాష్ట్రం నుండే కాక పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర , కర్ణాటక ,ఆంధ్ర ప్రదేశ్, ఇతర ప్రాంతాల నుండి లక్షలాది యాత్రికులు తరలివచ్చారు. వనదుర్గాదేవి రథాన్ని వివిధ రకాల సుగంధ పుష్పాలతో, రంగురంగుల కాగితాలు, విద్యుత్ లైట్లు ,భారీగా విద్యుత్ అలంకరణ తో రథాన్ని ముస్తాబు చేశారు.రథంలో వనదుర్గా మాత ఉత్సవ విగ్రహాన్ని పెట్టి అత్యంత సుందరంగా భారీగా అమ్మవారిని అలంకరించి ,ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణ పండితుల ఘోషల మధ్య ప్రత్యేక పూజలు జరిగాయి. అంతకు ముందు రథము గొలి వద్ద ప్రదోషకాల పూజలు, హోమం,అనుష్టానాలు, ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాలను,రతాంగపూజ, రతాంగబలి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. వసంతాలతో నింపిన గుమ్మడి కాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, కుంభం స్వాతి, కబలి సమర్పించారు.అడిషనల్ కలెక్టర్ నగేష్,ఏడుపాయల జాతర ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, ఏఎస్పీ మహేందర్, డిఎస్పీ ప్రసన్నకుమార్, నాగసానిపల్లి గ్రామ పెద్దలు, వివిధ రకాల పనిబాటల పెద్దలు తదితరులు రథం గోలి వద్ద రథోత్సవం ప్రత్యేక పూజలు నిర్వహించి,లక్షలాదిమంది భక్తుల మధ్య రథోత్సవాన్ని ప్రారంభించారు. భక్తుల మధ్య రథం ముందుకు సాగింది.తాళ్లతో రథాన్ని లాగడానికి భక్తులు పోటీ పడ్డారు. అంగరంగ వైభవంగా జరిగిన రథోత్సవాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జై వన దుర్గ మాత కు జై జై అంటూ భక్తులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తూ తాళ్లతో రథాన్ని లాగారు. రథం ముందు భక్తుల డాన్స్ లు, యువకుల కేరింతలు, భక్తి తన్మయంతో దుర్గాదేవి అమ్మవారిని కొలుస్తూ, భక్తి గేయాలను ఆలపించారు. రంగురంగుల పూలు విద్యుద్దీపాల వెలుగులో రథంపై వన దుర్గ అమ్మవారు భక్తులకు కనువిందు చేశారు. శివసత్తుల, పోతరాజుల నృత్యాలు, విన్యాసాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బోనాలు, బండ్లఊరేగింపు, రథోత్సవ కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. డప్పు చప్పుళ్లు మంగళ వాయిద్యాలు దుర్గానామస్మరణలతో ఏడుపాయల మార్మోగింది. భారీ పోలీసు భద్రత మధ్య రథోత్సవం వన దుర్గా దేవి అమ్మవారి ఆలయానికి చేరుకుంది. రథానికి దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తజనం మంజీర లో పుణ్యస్నానాలు ఆచరించి, భక్తిశ్రద్ధలతో ఆలయంలో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడుగడుగున సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసు బందోబస్తుతో పోలీసులు శాంతి భద్రతలను పరిరక్షించారు.

# హైకోర్టుకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పంచాయితీ



అనూహ్యంగా కౌన్సిల్‌లో ప్రత్యక్షమైన ఆకుల యాదగిరి.

హైకోర్టు స్టేతో ఫలితంపై ప్రకటన వాయిదా.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియకు మంగళవారం ప్రత్యేక అబ్జర్వర్‌గా నియమితులైన రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి మయాంక్ మిట్టల్ మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. సోమవారం ఎన్నిక వాయిదాపై సీరియస్ అయిన రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో 10:45 గంటలకు ఎన్నిక నిర్వహించేందుకు ఆయన పర్యవేక్షణలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. అప్పటికే కౌన్సిలర్లు కార్యాలయానికి చేరుకున్నారు. 11 గంటలకు బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన 15 మంది కౌన్సిల్ సభ్యులు ఒకేసారి సమావేశం మందిరంలోకి చేరుకున్నారు. ఇందులో కిడ్నాప్ కి గురయ్యారని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్న ఆకుల యాదగిరి కూడా ప్రత్యక్షమయ్యారు. కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు కూడా హాజరు కాగా ఎన్నికల ప్రక్రియ అధికారి సమక్షంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభించగా పోడియంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య గొడవ జరిగింది. ఎన్నిక ప్రక్రియ చివరి నిమిషంలో హైకోర్టు నుండి స్టే వచ్చిందని ఎన్నికను ఆపివేశారు. ఇబ్రహీంపట్నం బి.ఎన్.ఎస్ 163 సెక్షన్ అమలులో ఉండగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మున్సిపాలిటీ వద్దకు వచ్చి ఆందోళన చేయగా పోలీసులు వారిని అదుపు చేశారు.

**స్టే కాపీ లేకుండ ఎన్నిక ఆపడం అన్యాయం.**
**బిఆర్ఎస్ నాయకులు సత్తు వెంకటరమణారెడ్డి.**

అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరించాలి అని బిఆర్ఎస్ నాయకులు సత్తు వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీకి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కావలసిన కోరం ఉన్నప్పటికీ ఎన్నిక జరగకుండా ఆపడం ఇదెక్కడి ప్రజాస్వామ్యం అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై ఇప్పటికీ ఇలాంటి హైకోర్టు ఉత్తర్వులు అందలేదని వైస్ చైర్మన్ ఎన్నిక ముందు కేవలం స్పెషల్ అడ్వకేట్ జనరల్ ఫోన్ చేసి చెబితే ఎన్నికల ప్రక్రియ నిలుపుదల చేసామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి చెప్పడం విడ్డూరమన్నారు. కేవలం స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఒత్తిడి వల్లనే సోమవారం 24 మంది కౌన్సిలర్ అభ్యర్థులు హాజరైన ఎన్నిక నిర్వహించలేదని, మంగళవారం రోజు అయిన ఎన్నిక జరుగుతుందని ఆశించామని అయినా ఇప్పటి కూడా హైకోర్టు నుంచి ఎలాంటి రాతపూర్వక ఉత్తర్వులు రాలేదని, ఈ ఎన్నిక ప్రక్రియ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైన పద్ధతిలో జరిగిందని దీని మేం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

**హైకోర్టు స్టే రావడంతో ఎన్నిక ప్రక్రియ నిలిపివేత.**
**ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి.**

ఎన్నిక ప్రక్రియ ప్రారంభించిన కొద్దిసేపటికి హైకోర్టు నుండి అడ్వకేట్ జనరల్ కార్యాలయం నుండి స్పెషల్ జిపి చరవాణి ద్వారా స్టే ఆర్డర్ గ్రాంట్ అయింది కాబట్టి ఎన్నిక ప్రక్రియ ఆపివేయాలని తెలిపారు. కాబట్టి చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ మధ్యలో ఆపివేశాము అన్నారు. ఆకుల యాదగిరి కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు ఆయన్ని కోర్టుకు హాజరు పరచాలని కోర్టు నుండి ఇబ్రహీంపట్నం ఎస్ హెచ్ ఓ కు బుధవారం 10 గంటల 30 నిమిషాలకు కోర్టులో హాజరు పరచమన్నారు. కాబట్టి ఎన్నిక కోర్టు ఆదేశాల ప్రకారం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ముందుకు సాగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తెలిపారు.

# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు.

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.



**విజేత దేవరకద్ర :** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని మంగళవారం టిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జట్టి నరసింహారెడ్డి వారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పదేళ్లలో మాజీ ముఖ్యమంత్రి తెలంగాణకు ఎంత అభివృద్ధి చేశారన్నారు. ఆయన చేసిన సేవలను ఇప్పటికీ తెలంగాణలో ప్రజలు మరువలేకపోతున్నారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత పరిపాలనతోనే ప్రజల విశ్వాసం :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** అవినీతికి తావులేకుండా సుపరిపాలన అందించడమే అధికారుల ప్రధాన ధ్యేయంగా ఉండాలని రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న నూతన ట్రైనీ గ్రూప్-1 అధికారులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా, జవాబుదారిగా పనిచేయాలని ఆయన సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఇంటరాక్షన్ కార్యక్రమంలో నూతన ట్రైనీ గ్రూప్-1 అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగ బాధ్యతల్లో నిజాయితీ, నిబద్ధత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. అవినీతి రహిత పరిపాలన ద్వారా మాత్రమే ప్రజల్లో మంచి గుర్తింపు సాధ్యమవుతుందని తెలిపారు. దేశ అభివృద్ధికి గ్రామీణ వ్యవస్థే పునాది అని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి దేశ ప్రగతికి దోహదపడుతుందని ఆయన అన్నారు. అధికారులు తమ సేవల్లో అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. పరిపాలనలో ఆధునిక సాంకేతికతను వినియోగించి సేవల పారదర్శకతను పెంచాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్డీఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న రాజమూరు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి..



**విజేత దేవరకద్ర :** దేవరకద్ర మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామిని నూతనంగా ఎన్నికైన దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి ఆలయాన్ని దర్శించుకొని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు వంటి పూజ కార్యక్రమాలను నిర్వహించి మొక్కలను తీర్చుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ హనుమంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ కుమార్, గోపాల్, ప్రేమ్ కుమార్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు:

మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**విజేత, హుస్నాబాద్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర శిల్పి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా. హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ. కేసీఆర్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి పాలన వరకు ప్రతి దశలో ఆయన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన లేకపోతే తెలంగాణ రాష్ట్రం సాధ్యమే కాదని చెప్పాలి. తెలంగాణ ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాల్లో న్యాయం అందించిన గొప్ప మహనీయుడు కేసీఆర్ అని అన్నారు. అలాగే రైతుబంధు, మిషన్ భగీరథ, ఆరోగ్యశ్రీ విస్తరణ, గురుకుల పాఠశాలల స్థాపన వంటి సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్లిన నాయకుడిగా కేసీఆర్ గారు ఎప్పటికీ గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు




**విజేత గజ్వేల్:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మర్కుక్ మండల ఎస్సై దామోదర్ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం గంగాపూర్ యూసఫ్ ఖాన్ పల్లి గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ బృందం వీరేశం,శేఖర్, ఉపేందర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ గడ్డం శ్యామల ప్రవీణ్, ఉప సర్పంచ్ విజయ్ సింగ్, వార్డ్ సభ్యులు దుర్జన్ సింగ్, రేణుకా రామచంద్రం,మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న చైన్ మెన్లు.?

రాజేంద్రనగర్ జోనల్ పరిధిలో సంచలనం






**విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ జోనల్ పరిధిలో పనిచేస్తున్న చైన్ మెన్లు పాండు సత్యనారాయణ బాల్ రాజ్, అనే ముగ్గురు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ముఖ్యంగా రాజేంద్రనగర్ మరియు అత్తాపూర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల విషయంలో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.?స్థానికుల ఆరోపణ ప్రకారం, అక్రమంగా భవనాలు నిర్మిస్తున్న వారితో ఒప్పందాలు కుదుర్చుకుని, ఒక్కో అంతస్తుకు రెండు నుండి మూడు లక్షల్లో డబ్బులు డిమాండ్ చేసి వసూళ్లకు పాల్పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి.? అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన బాధ్యతలో ఉన్న సిబ్బందే ఈ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి రేకెత్తిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు బహిరంగంగానే కొనసాగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇది సాధారణ నిర్లక్ష్యమా.? లేక ఉద్దేశపూర్వకంగా అక్రమ వసూళ్లకు సహకరిస్తున్నారా.? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాల ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోతుండగా, వ్యక్తిగత లాభాల కోసం వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికితీయాలని ప్రజలు విజిలెన్స్ అవినీతి నిరోధక శాఖ అధికారులను కోరుతున్నారు. ఆరోపణలు నిజమైతే సంబంధిత చైన్ మెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా విచారణ చేపట్టి బాధ్యులను విధుల నుండి తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే ఇలాంటి ఘటనలపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# ఘనంగామైలారం మల్లన్న ఉత్సవాలు

ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.



**విజేత దేవరకద్ర :** దేవరకద్ర మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామంలో మంగళవారం మైలారం మల్లన్న ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలలో భాగంగా శివరాత్రి అయిన మరసటి రోజు అమావాస్య రోజు మల్లన్నకు ప్రత్యేక పూజలు అభిషేకాలు పసుపు బండారం చల్లుకొని పూజలు ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాలలో భాగంగా మాజీ ఎమ్మెల్యేల వెంకటేశ్వర్ రెడ్డి ఆలయంలో మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి. మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతి పీత కెసిఆర్ జన్మదినం సందర్భంగా గిరిజన తండాలో బోరు వేయించిన అపర భగీరథుడు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!




**విజేత,శివంపేట :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన కారణజన్ముడు, తెలంగాణ తల్లి రుణం తీర్చుకున్న తెలంగాణ ముద్దుబిడ్డ, దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ కల నెరవేర్చిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదినం సందర్భంగా శివంపేట మండల కేంద్రంలోని బిక్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని సిత్య తండాలో శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధుల నుండి జాతిపిత కెసిఆర్ జన్మదిన సందర్భంగా బోరు వేయించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేనవత్ విజయ్ నాయక్ ఉప సర్పంచ్ దేవరాజ్ నాయక్,ఆరో వార్డ్ మెంబర్ శారద గోపాల్ నాయక్ మరియు మాజీ వార్డ్ కిషన్ నాయక్ సుశీల సురేష్ నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మోహన్ నాయక్ మాజీ వార్డ్ మెంబర్ సుశీల రవి నాయక్ మాజీ వార్డ్ మెంబర్ పింకు నాయక్ రాజు నాయక్ వేణు నాయక్ దేవుల నాయక్ బిక్య నాయక్ సురేష్ నాయక్ లాలూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శ్రీ భవాని సహిత గణపేశ్వరుడి గ్రామోత్సవం




**విజేత ,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివ కళ్యాణ మహోత్సవం అనంతరం మంగళవారం సాయంత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరుని గ్రామోత్సవం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాల మధ్య ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది. ఊరేగింపు మండల కేంద్రంలోని పురవీధుల్లో కొనసాగింది ఈ సందర్భంగా భక్తులు శ్రీ భవాని సహిత గణపేశ్వరుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లుఊరేగింపు లో పాల్గొన్నారు సందర్భంగా భక్తులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, కార్తిక్ఆశీర్వచనాలుతీర్థప్రసాదాలను అందజేశారు.

## చెన్నూరు వాగులో ఇసుక ఫిల్టర్ చేస్తున్న వ్యక్తులపై తాహసిల్దార్ తిలక్ కుమార్ రెడ్డి చర్యలు





**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల పరిధిలోని చెన్నూరు వాగులో ఇసుక ఫిల్టర్ చేస్తున్న సమాచారం అందుకున్న తాహసిల్దార్ తిలక్ కుమార్ రెడ్డి, పోలీసులతో కలిసి అక్కడికి వెళ్లి పరిశీలించారు. అకస్మాత్తుగా వెళ్లడంతో, అక్కడ ఇసుక ఫిల్టర్ చేస్తున్న ముగ్గురు నలుగురు వ్యక్తులు పారిపోయారు. కేవలం సురేందర్ అనే వ్యక్తి మాత్రమే దొరికాడు. మిగతా వ్యక్తులు ఎవరో విచారించగా, మండల కేంద్రానికి చెందిన కవెలరాములు, గొల్ల పుల్లయ్య మరికొందరు పారిపోయారని పోలీసులు సమాచారం ఇచ్చారు. పోలీసులకు సమాచారం ఇచ్చామని, బుధవారం అందరిని పిలిపించి మరోసారి హెచ్చరిస్తామని తాహసిల్దార్ తెలిపారు. ఇసుక ఫిల్టర్ చేస్తున్న మోటార్, పైపులను తీస్తున్న క్రమంలో పక్కనే ఇంకా ఇద్దరు ఫిల్టర్ ఇసుక మాఫియా చేస్తున్న వ్యక్తులు అలర్ట్ అయి వాళ్ళు మోటార్లు పైపులు తీసుకొని ఇది వ్యవసాయానికి సంబంధించినవి అన్నట్లు సెట్ చేసినట్లు స్థానిక ఎమ్మార్వో తెలియజేశారు.మండలంలో ఎంతటి రాజకీయ నాయకులైనా సరే అక్రమంగా ఇసుక ఫిల్టర్ చేసిన అమ్మినట్లు మాకు తెలిసిన చో వాళ్ళ మీద కఠిన చర్యలు ఉంటాయి అని తాహసిల్దార్ తిలక్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

## సిరిపురం యాదయ్య కు నివాళులర్పించిన : కాకి ఈశ్వర్ ముదిరాజ్



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య 37వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్, మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్, ఆల్లె బిక్షపతి, మహేశ్వరం గ్రామపంచాయతీ సభ్యులు ఒత్తుల శాలిని సన్నీ కుమార్, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పేయ్యల దేవేందర్, ఏపూరి సాయిలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు గద గూటి హరికృష్ణ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మండల్ చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్లగారి చందు, పేయ్యాల కృష్ణ, కాకి మల్లేష్ ముదిరాజ్, పీనమోని శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు. ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. మండల అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు మరియు పర్లపల్లి సర్పంచ్ జోరుక సదయ్య (మాజీ జెడ్పిటిసి ) మాట్లాడుతూ వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మళ్లీ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కెసిఆర్ తోనే సాధ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముల్క లపల్లి మాజీ సర్పంచ్ చదువు అన్నా రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కో డారి రమేష్ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దేవునూరి కుమార్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే బంగారు భవిష్యత్తు లభిస్తుంది...ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్



**విజేత,రాయికల్ :** విద్యార్థులకు చదువుతోనే బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఇటిక్యాల గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండల కేంద్రం ఇటిక్యాల జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో సాయంత్రం ప్రత్యేక తరగతులను పరిశీలించిన గ్రామ సర్పంచ్ నిరటి శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలలో శతశాతం ఫలితాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని, పాఠశాలకు ఏదైనా అవసరం మరియు విద్యార్థులకు విద్యా విషయంలో గాని మరేదైనా విషయంలో విద్యాపరంగా గ్రామ సర్పంచ్ గా అన్ని సౌకర్యాలను కల్పిస్తామని సర్పంచ్ అన్నారు. అనంతరం స్థానిక నాయకులు మాట్లాడుతూ నిరంతరం పాఠశాలకు హాజరు కావాలని చదువుతూనే బంగారు భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు.సాయంత్రం ప్రత్యేక తరగతులను సర్పంచ్, మాజీ ఎంపిపి, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, వార్డు సభ్యులు కొక్కెర రాజేందర్ యాదవ్, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, పాఠశాల హిందీ ఉపాధ్యాయులు, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పిట్లంలో రైతు నేస్తం కార్యక్రమం



**విజేత పిట్లం :** పిట్లం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) మోహన్ రెడ్డి హాజరై రైతులతో సమావేశమయ్యారు. పంటల నిర్వహణ, ఎరువుల వినియోగం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. రైతుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వీణ, రైతులు పాల్గొన్నారు.

## పాపన్నపేట్ మండలంలో ట్రైనీ గ్రూప్ వన్ అధికారుల పర్యటన




**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలంలోనీ మల్లంపేట్ గ్రామంలో ట్రైనీ గ్రూప్ వన్ అధికారులు మంగళవారం పర్యటించారు.గ్రామ స్థాయిలో గ్రామ పరిపాలన,గ్రామ పంచాయతీ పరిపాలన విధానం,మహిళా సంఘాలు, మహిళా సంఘాల పొదుపు, ఉపాధి హామీ ,గ్రామ ఆర్థిక వనరులు, గ్రామ స్థాయిలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు అమలు వాటి తీరు తేన్నుల పై అద్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ గ్రూప్ వన్ అధికారులు విజయ్ కుమార్,ప్రియాంజలి,ఆంజనేయులు,శంతన్ కుమార్ రెడ్డి, ఫహీమిన ఫైజ్,సాయి కమల్ లు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డీఏఓ అంబికా సోని....



**విజేత,తరిగొప్పుల :** మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని అంబికా సోని మంగళ వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వరి , హాకా 1, హాకా 2 ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి స్టాక్ వివరాలను పరిశీలించారు. మండలంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఏఈఓ లకు సూచించారు ఫార్మర్ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ఉపయోగాలను రైతులకు వివరించాలని తెలిపారు. బుధవారం నుండి ఈ నెల 25 వరకు క్లస్టర్ల వారిగా క్యాంపులు ఏర్పాటు చేసి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు , ఆధార్కు అనుసంధానమైన మొబైల్ నెంబర్ను తీసుకువెళ్లి ఆ గ్రామాల ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో మనోహిత విక్రమావు తదితరులు పాల్గొన్నారు.

## హైన దాడి లో లేగ దూడ మృతి



**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామం లోని జీల శంకరయ్య కు చెందిన లేగదూడపై హైన దాడి చేసి చంపివేసిందని రైతు తెలిపారు.రైతు శంకరయ్య రోజువారి లాగానే రాత్రి పొలం వద్ద లేగదూడను కట్టేసి మంగళవారం ఉదయం పొలానికి వెళ్లి చూసేసరికి లెగదూడ మృతిచెంది ఉన్నట్లు గుర్తించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా ఫారెస్ట్ సెక్షన్ అధికారి శేఖర్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి హైన దాడిలో మృతి చెందినట్లు నిర్ధారించారు. రైతు జీల శంకరయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక రైతులు కోరారు

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు...



**విజేత,తరిగొప్పుల :** మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పింగిలి జగన్ మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, అంకం రాజారాం, ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి,జొన్నగొని సుదర్శన్ గౌడ్, మల్యాల సుధీర్ , దామెర ప్రభుదాస్, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, దండెం శ్రీనివాస్, భూక్య జుమ్లాల్ నాయక్,పోషయ్య, భూక్య రవి,చెన్నూరి సంజీవ, సాయిల్ల రాజు, టోనీ , బూస యాదగిరి, అంకం శ్రీనివాస్, బత్తిని సురేందర్,సుంకరి రవి, నేతుల సత్తయ్య, భూక్య ధనుష్, పొగాకుల రవి, శ్రీనివాస్ , జైపాల్,తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గాదేవి ని దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి



**విజేత,పాపన్నపేట :** ఏడుపాయల శ్రీ వనదుర్గాదేవి అమ్మవారిని మంగళవారం రాత్రి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఈఓ వీరేశం, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే సునీతా రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అలయ గర్భాలయంలో వన దుర్గాదేవి అమ్మవారికి ఎమ్మెల్యే సునీతారెడ్డి కుంకుమార్చన, వివిధ విశేష పూజలు ను చేశారు. ఆలయ అర్చకులు అమ్మవారి అనుగ్రహాన్ని, తీర్థప్రసాదాలను సునీతారెడ్డి కి అందజేశారు. ఆలయ ఈఓ వీరేశం అలయమర్యాదలతో ఎమ్మెల్యే సునీతారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## సారంగాపూర్ లో ఘనంగా కేసీఆర్, బాజిరెడ్డి జన్మదిన వేడుకలు




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ల జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ సీనియర్ మైనార్టీ నాయకులు మహమ్మద్ అక్బర్ నవాజుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం నగరంలోని సారంగాపూర్ లో జడ్పీహెచ్ ఎస్ లో ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పరీక్ష ప్యాడ్ లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ అంశాల స్వామి, ఉప సర్పంచ్ స్వామి, శాస్త్రినగర్ బీఆర్ఎస్ అధ్యక్షులు పరుశురాం, గులాబ్ సింగ్ తదితరులున్నారు.

## తెలంగాణ యుద్ధ కిరణానికి ఘన నివాళులు

సిరిపురం యాదయ్య విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో అమరుడు సిరిపురం యాదయ్య 35 వ జయంతి సందర్భంగా సిరిపురం యాదయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి , మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో యువకిషోరం సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిదన్నారు, సమస్త తెలంగాణ ప్రజల మనస్సులలో యాదయ్య ఎప్పటికి నిలిచి నిలిచిపోయారని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో అమరుడు యాదయ్య కుటుంబ సభ్యులు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## పేదల సంక్షేమం, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** పేద ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండి రమేష్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనను సమర్థవంతంగా కొనసాగిస్తోందన్నారు. మంగళవారం మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 250 కుట్టు మిషన్లను స్థానిక నాయకులతో కలిసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక పథకాలను ప్రవేశపెడుతున్నామని తెలిపారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలు ఆర్థికంగా బలపడితే సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ లక్ష్యంతోనే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారుడు వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి



**విజేత, ఆర్మూర్ :** భారత రాష్ట్ర సమితి అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.మంగళవారం ఎర్రవల్లి నివాసంలో జీవన్ రెడ్డి కేసీఆర్ పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేసీఆర్ ను శాలువాతో సత్కరించి,ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,తెలంగాణ ప్రజల కోసం ఆయన మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ కొనసాగాలని అయన ఆకాంక్షించారు.

# పాములపర్తిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

రామాలయంలో ప్రత్యేక పూజలు

బిఆర్ఎస్ కార్యకర్తలు వైకుంఠరథం,ఫ్రీజర్ బాక్స్ గ్రామపంచాయతీకి బహుకరణ

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి




**విజేత గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం రోజు పాములపర్తి గ్రామంలో మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి అట్టహాసంగా నిర్వహించారు.మొదటగా బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉదయం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,కేకు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వైకుంఠరథం,ఫ్రీజర్ బాక్స్ ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో కలిసి గ్రామపంచాయతీకి బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాములపర్తి గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు వైకుంఠరథం ఫ్రీజర్ బాక్స్ గ్రామ పంచాయతీకి అందజేయడం అభినందనమని కొనియాడారు.రాబోయే కాలంలో మళ్ళీ తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ సీఎం కావాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,సీనియర్ నాయకులు బేతి నరేందర్ రెడ్డి,తలకొక్కుల రాములు, కిష్టయ్య గౌడ్,పోచయ్య గౌడ్, ఎడెల్లి మల్లేశం,చెక్కల రాములు,తాండ శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి రాజేష్ గౌడ్,సిలివేరి శ్రీనివాస్ గౌడ్,స్వామి గౌడ్,దుర్గాప్రసాద్ గౌడ్, నర్సింగరావు,మధుసూదన్ రెడ్డి,అజయ్ పటేల్,వార్డు సభ్యులు చిన్న బోయిన మల్లేశం,మ్యాకాల శ్రీనివాస్,దండు కరుణాకర్,దేగల ప్రభాకర్,నిరుడి రాజు,చెక్కల స్వామి,తాడూరి లక్ష్మణ్,కొండనోళ్ళ కర్ణాకర్,వెంకటేష్, లక్ష్మణ్, చంద్రశేఖర్,మురళి,పాములపర్తి కరుణాకర్, మహేశ్, వెంకటేష్, బాలస్వామి బిఆర్ఎస్ నాయకులు,పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా పిట్లంలో ప్రత్యేక పూజలు

బద్ది పోచమ్మకు బోనాలు ఘనంగా





**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి శివలింగానికి అభిషేకాలు నిర్వహించి, బిల్వదళాలు సమర్పించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య రుద్రాభిషేకం, లింగార్చన, మహామంగళహారతి కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా గ్రామ దేవత అయిన బద్ది పోచమ్మ అమ్మవారికి సంప్రదాయబద్ధంగా బోనాల కార్యక్రమం నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. డప్పుల మోగింపు, భక్తి గీతాల నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామ పెద్దలు, యువకులు స్వచ్ఛందంగా ఏర్పాట్లు చేపట్టారు. మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో ముగిశాయి.

## కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**అక్షర విజేత, దుండిగల్ :-** తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతోంది. ఈ సందర్భంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ గజ్వేల్‌లోని ఎర్రవల్లి ఫార్మహౌజ్ వద్ద కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి, రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకుడిగా నిలిచిన కేసీఆర్ నాయకత్వాన్ని శంభీపూర్ క్రిష్ణ కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు కేసీఆర్ దూరదృష్టి, సంకల్పబలం కీలకంగా నిలిచాయి. వారి నాయకత్వం మాకు స్ఫూర్తి” అని పేర్కొన్నారు.కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు, అభినందన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## బాల్య వివాహాల నివారణ, చట్టాలపై రథయాత్ర



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా న్యాయసేవ అధికార సంస్థ నిజామాబాద్ అధ్వర్యంలో సాధన సంస్థ ఎన్జీవో?ద్వారా బాల్య వివాహాల నివారణ, వాటి చట్టాలను పై అవగాహన కల్పించేందుకు రథయాత్రను ఏర్పాటు చేయగా జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఖుష్బు ప్రారంభించారు. మంగళవారం కోర్టు ఆవరణలో జండా ఊపి మేజిస్ట్రేట్ ప్రారంభించారు. ఈ రథయాత్ర నిజామాబాద్ జిల్లాలో నెల రోజుల పాటు ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ పద్మ, డీసీపీవో చైతన్య, సాధన సిబ్బంది మధుసుదన్, వినీష్, నిరీక్షణ తదితరులు పాల్గొన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లా న్యాయసేవాధికారి సంస్థ సూపరింటెండెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీడీఎస్ రైస్ పట్టివేత



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామంలో పీడీఎస్ రైస్ విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు సీసీఎస్ పోలీసులు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం పోలీసు కమిషనర్ సాయిచైతన్య, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ ఆలీ ఆదేశానుసారం సీసీఎస్ ఎస్సై గోవింద్ సిబ్బందితో కలిసి విశ్వసనీయ సమాచారం మేరకు పడకల్ గ్రామంలోని జక్రాన్ పల్లి శివారులో ఒక రేకుల షెడ్డులో పీడీఎస్ బియ్యం నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న దాడి నిర్వహించారు. ఈ దాడిలో సుమారు 9 నుంచి 10 క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకుని, మాకూర్ కు చెందిన మహ్మద్ మోహోఖాన్ ను అదుపులోకి తీసుకుని జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు ఎస్సై గోవింద్ తెలిపారు.

## జననేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుక!

గ్రామపంచాయతీ పాలకవర్గం పి ఎం జి యువసేన ఆధ్వర్యంలో!!





**విజేత,శివంపేట :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన కారణజన్ముడు, తెలంగాణ తల్లి రుణం తీర్చుకున్న తెలంగాణ ముద్దుబిడ్డ దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ కళ నెరవేర్చిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదినం సందర్భంగా శివంపేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్, గ్రామ తెరాస అధ్యక్షులు ముదగల లక్ష్మీ నరసయ్య, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు షేర్పల్లి నరేష్, పెద్దగోని శ్రీనివాస్ గౌడ్,రెడ్డి పల్లి అశోక్,మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి వెంకటేష్,వంజరి కొండల్,ముయ్యడ్డి సింహం, సీనియర్ నాయకులు,బసంపల్లి రామ గౌడ్,దొడ్ల అశోక్,ఎర్రబోయిన బలరాం,బసంపల్లి సుదర్శన్,పంబల్ల భూమెష్,దర్జా కొండల్, దర్జా శోభన్,లాస్కరి గొండస్వామి,కాముని నగేష్,పత్రాల త్రినేష్ గౌడ్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి నాయక్,పాతర్ల మహేష్ ముయ్యడ్డి నాగరాజు,అలీ, మరియు పబ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## గండిమైసమ్మ లో అక్రమ షెడ్డు నిర్మాణం



**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయన్న ఆరోపణలు మరోసారి వినిపిస్తున్నాయి గండిమైసమ్మ ప్రాంతంలో ప్రసిద్ధ పిస్తాహౌస్ పక్కనే భారీ షెడ్డు నిర్మాణం జరుగుతుండగా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని రోజులుగా వేగంగా ఈ షెడ్డు నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ, జిహెచ్ఎంసి అధికారులు మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది విభాగాల నుండి ఎలాంటి తనిఖీలు జరగలేదని నివాసితులు చెబుతున్నారు. సరైన అనుమతులు లేకుండానే నిర్మాణం చేపట్టారు.స్థానికుల ప్రకారం, వ్యాపార ప్రయోజనాల కోసం ఈ షెడ్డు నిర్మాణం జరుగుతుండగా, భవన నిర్మాణ అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై స్పష్టత లేదు. ఇప్పటికే గండిమైసమ్మ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయని ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, ఈ సంఘటన మరింత చర్చకు దారితీసింది.ప్రజలు సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులను తక్షణమే స్పందించి, అనుమతులు పరిశీలించాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయంలో అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్నామని స్థానికులు పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే నిర్మాణ పనులను నిలిపివేసి, సంబంధిత పత్రాలు పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటారా? లేదా రాజకీయ ఒత్తిడులకు లోనవుతారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి

## నాగపూర్ గ్రామంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు రాష్ట్ర నాయకులు నాదం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కేసీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందుంది అని పేర్కొన్నారు. వేడుకల్లో నాగం తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, నాగం ప్రతాపరెడ్డి, దొడ్డి కురుమయ్య, చిట్టి రాజుల నరసింహ సోషల్ మీడియా, మిద్దె రాంబాబు, ఉప సర్పంచ్ కుంట వెంకటేష్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పిట్లంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఆసుపత్రిలో రోగులకుపండ్ల పంపిణీ





**అక్షర పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో మండల సీనియర్ నాయకులు తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నారం వెంకటరామిరెడ్డి నర్సాగౌడ్ ప్రతాపరెడ్డి శ్రీనివాసరెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మరియు బొగ్గులకుంట తండాలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు, పిట్లం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాట్రోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు, పోరాటాలు మరియు ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలను స్మరించుకున్నారు. తెలంగాణ అభివృద్ధి దిశగా ఆయన చూపిన మార్గం ఎప్పటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సవాయి సింగి, బండపల్లి సొసైటీ మాజీ వైస్ చైర్మన్ కాట్రోత్ సరిచంద్, వార్డు మెంబర్ పేరెంగాన్, బండపల్లి ఉమ్మడి జిపి మాజీ వార్డ్ మెంబర్ మరోనీ భాయి హేమ్ సింగ్, కార్యకర్తలు నునావత్ జేమ్లా, కిషన్ దూప్ సింగ్, దేవి సింగ్, శ్రీకాంత్, మోతిలాల్, రెడ్డి వినోద్, రాజేష్, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివార్ వెంకట పూర్ లో ఘనంగా తెలంగాణ ప్రదాత మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్,



**విజేత గజ్వేల్:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మంగళవారం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకట పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్, ఆధ్వర్యంలోబి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేకు కట్ చేసి ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు తెలంగాణ ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా వారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ ఆగిన కృతనపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠానికి వాయిదా



**విజేత రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకు త్రివ్ర ఉద్రిక్తతల మధ్య వాయిదా పడింది. బి ఆర్ ఎస్, సిపిఐ కౌన్సిలర్లు పోలీసుల బందోబస్తు తో లోపలికి వెళ్లడం జరిగింది. తదుపరి కాంగ్రెస్ కౌన్సిలర్లు, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లోపలికి వెళ్లారు. కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం అనంతరం మళ్లీ వాయిదా పడడం జరిగింది. కాంగ్రెస్ కౌన్సిలర్లు వెళ్లిపోవడం జరిగింది. టిఆర్ఎస్, సీపీఐ కౌన్సిలర్లు కార్యాలయం లోపల నుండి నినాదాలు చేయడం జరిగింది. ఓటింగ్ పెట్టాలని ఓటింగ్కు రావాలని పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. పూర్తి మెజార్టీ ఉన్నందున చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు పెట్టలేదు అని వ్యక్తం చేశారు. బిఆర్ఎస్, సిపిఐ కౌన్సిలర్లు కార్యాలయం నుండి బయటకు వచ్చిన తర్వాత మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం చేసిన రోజే మా మీద దాడి జరిగింది. అక్కడే ఉన్న మినిస్టర్, ఎంపీ, చేతులు కట్టుకొని కూర్చున్నారు తప్ప ఆపడానికి ప్రయత్నం చేయలేదు. అధికారులు లోపలికి వస్తే అధికారులు లోపలికి ఎవరు రావద్దు అని మైక్ లో అనౌన్స్ చేశారని అలాగే కనీసం పోలీస్ వారైనా మాకు సహకరించకుండా ఉన్నారని వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం







**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివ గంగ రాజరాజేశ్వరి లో శివరాత్రి బ్రహ్మోత్సవాలు లో మహేశ్వరం మండల కేంద్రంలో స్వామివారిని ర్యాలీతో ఊరేగించి శివాలయానికి చేరుకొని శివపార్వతుల కళ్యాణం మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కళ్యాణ మహోత్సవానికి వివిధ గ్రామాల భక్తులు భారీ ఎత్తున హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడం జరిగింది, స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒకరిపై ఉండాలని స్వామి వారి భక్తులు కోరుకున్నారు, ప్రతి శివరాత్రికి నాలుగు రోజుల జాతర ఉంటుంది, ఆలయంలో ఒకటో రోజు శివరాత్రి పర్వదిన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శం చేసుకుంటారు, రెండవ రోజు స్వామి వారి కళ్యాణాన్ని తిలకిస్తారు , మూడవరోజు రథోత్సవం కార్యక్రమం ఉంటుంది, మహేశ్వరంలో జరిగే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు వివిధ స్టేట్ నుంచి, వివిధ నియోజకవర్గం నుంచి, అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారి దర్శనాన్ని చేసుకుంటారు, బ్రహ్మోత్సవాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి స్వామివారు చల్లగా చూడాలని, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు తెలియజేశారు, ఆలయ చైర్మన్ అల్లే కుమార్ ,ఈ కార్యక్రమంలో. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాద్ రెడ్డి గ్రామ పెద్దలు గ్రామస్తులు ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని కళ్యాణాన్ని విజయవంతం చేశారు .

## తెలంగాణ మాజీ సీఎం కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు

రేవల్లి మండల సోషల్ మీడియా చిట్టి రాజుల నరసింహ, బిఆర్ఎస్ మిద్దె రాంబాబు



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి ;** రేవల్లి మండలం సోషల్ మీడియా చిట్టి రాజుల నరసింహ, మిద్దె రాంబాబు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారని తెలిపారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.కెసిఆర్ దీర్ఘాయుష్మాన్ భవతు అని, ఆయన ఆరోగ్యం, సంతోషకరమైన పరిపూర్ణ జీవితాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నామని నరసింహ, రాంబాబు తెలిపారు.

## లేబర్ అడ్డ కామారెడ్డిలో డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం







**విజేత పిట్లం :** కామారెడ్డి పట్టణంలోని లేబర్ అడ్డ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు సైబర్ నేరాలపై పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోసాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కు ఫోన్ చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో డైల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికలు మరియు అనుమానాస్పద ూ్రాఖ యాప్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సుతోనే వాహనం నడపాలని సూచించారు. పోలీస్ కళాబృందం ఇంచార్జి రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ పీసీ సాయిలు పాటలు, మాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డైలీ లేబర్లు పాల్గొన్నారు.

# విద్యా క్రాంతికి సరికొత్త చిరునామా



ఛత్తీస్‌గఢ్‌లోని ధమతరి జిల్లా సమీపంలో ఉన్న బిరేతర గ్రామం నేడు దేశవ్యాప్తంగా ఒక వినూత్న విద్యా విప్లవానికి కేంద్రబిందువుగా మారింది. సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ధమతరి పట్టణం ఉన్నప్పటికీ, ఈ గ్రామం తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రమశిక్షణను అలవర్చుకుని వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా బోర్డు పరీక్షల సమయంలో ఈ గ్రామంలో కనిపించే దృశ్యాలు ఆశ్చర్యం కలిగిస్తాయి. ప్రతిరోజూ సాయంత్రం ఆరు గంటలు దాటిన వెంటనే ఈ చిన్న గ్రామం నిశ్శబ్ద సముద్రంలా మారిపోతుంది. విద్యార్థుల చదువు కోసం ఊరంతా ఏకమై తీసుకున్న నిర్ణయం అందరినీ ఆకట్టుకుంటోంది. గ్రామసభలో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం ప్రకారం, సాయంత్రం ఆరు గంటల తర్వాత పాఠశాల విద్యార్థులు ఎవరూ వీధుల్లో తిరగకూడదు. ఒకవేళ ఏ విద్యార్థి అయినా బయట కనిపిస్తే, వారి తల్లిదండ్రులను బాధ్యులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటారు. ఇది కేవలం శిక్షగా కాకుండా, పిల్లల భవిష్యత్తు పట్ల గ్రామస్తులకు ఉన్న సామూహిక బాధ్యతగా కనిపిస్తుంది. ఆరు గంటల తర్వాత గ్రామంలోని రోడ్లు, సందులు జనసంచారం లేకుండా ఖాళీగా ఉంటాయి. ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామ మహిళలు ముందుండి నడిపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు సైతం గ్రామస్తుల ఐక్యతను, పిల్లల విద్య పట్ల వారికున్న తపనను చూసి ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. బిరేతర గ్రామ క్రమశిక్షణ కేవలం చదువుకే పరిమితం కాలేదు. గ్రామాన్ని వ్యసన రహితంగా మార్చడానికి కూడా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు. మద్యం, ఇతర మత్తు పదార్థాల వాడకంపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఎవరైనా మత్తు పదార్థాలను వాడుతూ దొరికితే వారికి ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తారు. ఈ జరిమానా మొత్తంలో కొంత భాగాన్ని సమాచారం అందించిన వారికి బహుమతిగా అందిస్తారు. మిగిలిన సొమ్మును గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులకు వినియోగిస్తారు. ఈ విధానం వల్ల గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు తగ్గి, యువత సరైన మార్గంలో పయనించడానికి అవకాశం ఏర్పడింది. ప్రతిరోజూ మైకుల ద్వారా ప్రకటనలు చేస్తూ ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పిస్తున్నారు. 2011 జనాభా గణాంకాల ప్రకారం, బిరేతర గ్రామం సుమారు 959 మంది జనాభాతో కూడిన చిన్న గ్రామం. అయినప్పటికీ ఇక్కడ అక్షరాస్యత రేటు 82 శాతానికి పైగా ఉండటం విశేషం. ఇది ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సగటు అక్షరాస్యత కంటే ఎంతో మెరుగు. ధమతరి మండలంలో భాగంగా ఉన్న ఈ గ్రామం, 2026 ఫిబ్రవరి నుంచి ఈ సరికొత్త క్రమశిక్షణ విధానాన్ని అమలులోకి తెచ్చింది. విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీసే అంశాలను పక్కన పెట్టి, వారిని పరీక్షలకు సిద్ధం చేయడంలో ఈ గ్రామం ఒక పాఠశాలలా పనిచేస్తోంది. ఇప్పుడు ఈ నమూనాను పొరుగు గ్రామాలకు కూడా విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ఉద్యమం గ్రామీణ భారతదేశానికి ఒక దిక్సూచిలా నిలుస్తోంది. విద్య, క్రమశిక్షణ, సామాజిక సమన్వయం ఉంటే ఏ చిన్న గ్రామమైనా దేశానికే ఆదర్శంగా నిలవగలదని బిరేతర నిరూపించింది. గ్రామస్తుల సామూహిక కృషి, నిస్వార్థమైన త్యాగం భావి తరాలకు బంగారు బాటలు వేస్తున్నాయి. ఇలాంటి గ్రామాలు ప్రతి జిల్లాలోనూ ఏర్పడితే దేశంలో విద్యా ప్రమాణాలు గణనీయంగా పెరుగుతాయి. బిరేతర ప్రజలు చూపుతున్న ఈ మార్గం దేశవ్యాప్తంగా స్ఫూర్తిని రగిలిస్తోంది
(సి. హెచ్. ప్రతాప్)

# జీవన్గి కుస్తీ-పోటీలో ఫైనల్లో పైల్వాన్

## మొదటి బహుమతి గెలుపొందిన కర్ణాటక వాసి సేడం మహేష్







### రెండో బహుమతి మహారాష్ట్ర రామలింగ్

### బహుమతులు అందజేసిన ఆలయ కమిటీ పూజారులు

**విజేత తాండూర్ :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో కర్ణాటక సరిహద్దులో ఉన్న జీవన్గి గ్రామంలో వెలిసిన అతి పూర్వకమైన శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాల సందర్భంగా 40 సంవత్సరాల నుండి ఒక ఆనవాయితీగా వస్తున్న అవే ఈ కుస్తీ పోటీలు మంగళవారం కాగ్న నది ఒడ్డున వెలిసిన శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం దగ్గర ఇసుక దిమ్మెలలో కుస్తీ పోటీలు ప్రారంభమైంది ఇక్కడ చిన్నపిల్లల నుండి సుమారుగా పది సంవత్సరాల వారు పూజ టెంకాయ నుంచి ప్రారంభమై, ఇక నగదు రూపంలో నుండి కుస్తీల నగదు రూపాయలు పెరుక్కుంటూ పోతుంది, ఫైనల్ కి వచ్చేవరకు 4000 రూపాయల వరకు దేవస్థానం కమిటీ వారు అందజేయడం జరిగింది పక్క రాష్ట్రం నుండి కర్ణాటక, మహారాష్ట్ర గుల్బర్గా, బీదర్, వంటి జిల్లాల నుండి సుమారుగా 150 మంది యువకులు కుస్తీ పోటీలో పాల్గొనడానికి వచ్చారు, వికారాబాద్ జిల్లా నుండి, మరియు తాండూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుంచి కరణ్ కోట్, బషీరాబాద్, దామర్ చెడ్, గంగ్వార్, క్యాద్గిర, మైల్వార్, బషీరాబాద్, చంద్రవంచ, మంతటి, రెడ్డి ఘనపూర్, కొర్విచెడ్, మంతటి, రెడ్డి ఘనపూర్, దామర్చేడ్, అల్లాపూర్ ఇందర్ చెడ్, పలు గ్రామాల నుంచి భారీగా యువకులు 200 పైగా కుస్తీ పోటీలో పాల్గొనడం జరిగింది, ఆలయ కమిటీ వారు తాండూర్ డి.ఎస్.పి, సీఐ, ఎస్సైలు, కుస్తీ పోటీలను చూడడం జరిగింది ఇట్టి కుస్తీపోటులో గెలుపొందిన మొదటి బహుమతి సెడం మహేష్ కు 5తులాల వెండి కడియాన్ని, రెండవ బహుమతి మహారాష్ట్ర రామలింగ్ రెండున్నర తులాల వెండి కడియాన్ని ఆలయ కమిటీ పూజారులు గెలుపొందిన విజేతలకు శాల్వా పూలమాలతో సన్మానించి వెండి కడియాలను అందజేయడం జరిగింద జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర మహాశివరాత్రి నాలుగు రోజుల ఉత్సవాలకు సహకరించిన పూజారులకు, అగ్నిగుండంకు సహకరించిన పెద్దలకు, పల్లకి సేవ కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు యువకులకు, రథోత్సవం డెకరేషన్ కి సహకరించిన యువకులకు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియాకు,బషీరాబాద్ మండల్ ఎస్సై నుమున్ అలీ పోలీస్ సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బందికి, గుడికి లైటింగ్స్ మైక్ సెట్ సహకరించిన వారికి, ఇట్టి జాతర ఉత్సవాలకు సహకరించిన గ్రామ పెద్దలు, యువకులకు,కుస్తీ పోటీలకు సహాయ సహకారాలు అందించిన వారికి ,వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు భోజనాలు వడ్డించిన వారికి, మరియు శివరాత్రి జాతర ఉత్సవాల విరాళాలు దాతలుగా ఇచ్చిన వారికి,మహాశివరాత్రి జాతర ఉత్సవాలు విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# జననేత కెసిఆర్ జన్మదినం సందర్భంగా

# మహిళా కార్మికులకు చీరల పంపిణీ!!

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జాలిగం రాకేష్!!






**విజేత :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన కారణజన్ముడు, తెలంగాణ తల్లి రుణం తీర్చుకున్న తెలంగాణ ముద్దుబిడ్డ, దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ కళ తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జలిగం రాకేష్ పద్మనగర్ లోని మహిళా కార్మికులకు చీరలు మరియు పేజీ టు రింగ్ రోడ్డు వద్ద శానిటేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కష్టపడి నగరాన్ని శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కేసీఆర్ జన్మదిన సందర్భంగా చీరలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సమాజ సేవలోనే నిజమైన వేడుక ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు'జాతీయసేవాభావం' అలవర్చుకోవాలి




**విజేత,రాయికల్ :** రాయికల్ మండలం ఇటిక్యాలగ్రామ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు జగిత్యాల రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల ఆధ్వర్యంలో 'జాతీయసేవాపథక' (ఎన్.ఎస్.ఎస్)ప్రత్యేక శిబిరము ప్రారంభించారు. ఈ శిబిరానికి గ్రామ సర్పంచ్ నీరటి జశ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులలో జాతీయసేవాభావం, బాల్యంలోనే సేవాతత్వం విద్యార్థులకు అవసరమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదాశివ్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని, విద్యార్థులలో అంకితభావం సేవ దృక్పథం ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఇక నాయకులు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ గ్రామాన్ని ఎంచుకొని సేవ చేయడం చాలా ఆనందకరమని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. రామకృష్ణ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాఠశాల ఆవరణ క్రీడామైదానమును శుభ్రపరచారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు వాలంటీర్లు శ్రమదానంతో కూడిన సేవా పనులను అలవర్చుకొని ఎన్ఎస్ఎస్ ద్వారా సేవలను అందించాలని కోఆర్డినేటర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రామకృష్ణ కళాశాల ఎన్ఎస్ఎస్ పి.ఓ.ఎండి అప్సర్,జే.రాకేష్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సాయి చందు, గ్రామనాయకులుమాజీ ఎంపీపీ గంగారెడ్డి,మరిపెల్లి శ్రీనివాస్,వార్డ్ మెంబర్ రాజు కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ సర్కిల్ లో నాలాల పూడిక పిచ్చి మొక్కల తొలగింపు పనులు

### పనులను పర్యవేక్షించిన ఘట్కేసర్ సర్కిల్ డీసీ వాణి రెడ్డి..






**విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాపరిధిలో ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానుసారం ఏర్పాటైన మల్కాజ్ గిరి నగరపాలక సంస్థ ఉప్పల్ జోన్ పరిధిలోని ఘట్కేసర్ సర్కిల్--6లో (నాగారం) డివిజన్--5 (ఘట్కేసర్), డివిజన్--6 (ఎదులాబాద్), డివిజన్--7 (పోచారం), డివిజన్--8 ప్రాంతాల్లో వర్షాకాలంలో వరదకు గురై ముప్పు ప్రాంతాల్లో ఉన్న నాలలోనీ కూడికలు, పిచ్చి మొక్కలను తొలగించు పనులు జరుగుతూ ఉండటం వలన ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి అట్టి పనులను ఈ రోజు పర్యవేక్షించారు ఇందులో భాగంగా నాలలో ఉన్న పూడిక మరియు పిచ్చి మొక్కలను త్వరగా తొలగించి వర్షపు నీటికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా.వర్షపు నీరు సజావుగా వెళ్ళేటట్లు చెయ్యాలని సంబంధిత అధికారులను సూచించారు. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి , డి ఇ ఇ నరేష్ కుమార్ వర్క్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొనడం జరిగింది.

# బీఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా కే.సి.ఆర్ జన్మదిన వేడుకలు

### డివిజన్ అధ్యక్షులు బైరి నవీన్ ఆధ్వర్యంలో..







**విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలో ని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ కర్త, కె. చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాప్రా ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి, కేసీఆర్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు.తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ నాయకత్వం ఎల్లప్పుడూ మార్గదర్శకమని పలువురు

# రూ 91,000 వేలు పలికిన జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర పూజా కలశం

### మహాప్రసాదంగా స్వీకరించిన వడ్ల రాములు





**విజేత తాండూర్ :** జిల్లా బషీరాబాద్ మండలంలో జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాల నాలుగు రోజులుగా సుమారుగా 150 అభిషేక పూజలు చేసినటువంటి కలశం వేలంలో నువ్వా నేను అన్నట్టు 25 వేల నుంచి ప్రారంభమై జీవన్గీ వడ్ల రాములు 91 రూపాయలకు కైవసం చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు పూజారిలే పూజా కార్యక్రమం చేయించి వారికి కలశం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం







**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివ గంగ రాజరాజేశ్వరి లో శివరాత్రి బ్రహ్మోత్సవాలు లో మహేశ్వరం మండల కేంద్రంలో స్వామివారిని ర్యాలీతో ఊరేగించి శివాలయానికి చేరుకొని శివపార్వతుల కళ్యాణం మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కళ్యాణ మహోత్సవానికి వివిధ గ్రామాల భక్తులు భారీ ఎత్తున హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడం జరిగింది, స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒకరిపై ఉండాలని స్వామి వారి భక్తులు కోరుకున్నారు, ప్రతి శివరాత్రికి నాలుగు రోజుల జాతర ఉంటుంది, ఆలయంలో ఒకటో రోజు శివరాత్రి పర్వదిన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శం చేసుకుంటారు, రెండవ రోజు స్వామి వారి కళ్యాణాన్ని తిలకిస్తారు , మూడవరోజు రథోత్సవం కార్యక్రమం ఉంటుంది, మహేశ్వరంలో జరిగే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు వివిధ స్టేట్ నుంచి, వివిధ నియోజకవర్గం నుంచి, అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారి దర్శనాన్ని చేసుకుంటారు, బ్రహ్మోత్సవాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి స్వామివారు చల్లగా చూడాలని, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు తెలియజేశారు, ఆలయ చైర్మన్ అల్లే కుమార్ ,ఈ కార్యక్రమంలో. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాద్ రెడ్డి గ్రామ పెద్దలు గ్రామస్తులు ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని కళ్యాణాన్ని విజయవంతం చేశారు .

# రామంతపూర్ గ్రామంను సందర్శించిన గ్రూప్ వన్ ట్రైనీ అధికారులు:ఎంపీడీవో విఘ్నేశ్వర్




**విజేత , మాసాయిపేట్ :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామం ను ఎంపీడీవో విజ్ఞేశ్వర్ తో కలిసి గ్రూప్ వన్ ట్రైన్ ని అధికారులు సందర్శించారు. సందర్శనలో భాగంగా ప్రైమరీ పాఠశాల ను సందర్శించారు, నిర్మాణంలో ఉన్న మహిళా భవన్ ను గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు . అనంతరం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి రికార్డులను పరిశీలించారు. ఎంపీడీవో విగ్నేశ్వర్ మాట్లాడుతూ మండలంలోని రామంతపూర్ గ్రామం ఎంచుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ అనుభవం వాళ్లకు బాగా ఉపయోగపడుతుందని ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రామంతపురం సర్పంచ్ భవాని సౌందర్య రఘుపతి, ఉప సర్పంచ్ విజయ సంతోష్ రెడ్డి , మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గానికి ఫోటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఘనసన్మానం



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ లో నూతన ఎన్నికైనా మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందాన రవీందర్, ఒకటవ వార్డు కౌన్సిలర్ కప్ప మమత, ఆరవ వార్డు కౌన్సిలర్ బొగ్గుల స్వప్న సురేష్ లకు గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, అలాగే గజ్వేల్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో భాగంగా గెలిచిన జాలిగామ నాలుగవ వార్డు మెంబర్ మంకిడి కరుణాకర్, గిరిపల్లి గ్రామంలో ఐదు, ఆరు వార్డులలో గెలిచిన బండారి రేణుక - ప్రవీణ్ లకు సన్మానం చేసిన అనంతరం ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు బొల్లిబత్తుల నాగరాజు మాట్లాడుతూ నూతనంగా కొలువుదీరిన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని కోరారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాసేవలో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్ల కమిటీ పాలకవర్గం, సభ్యులు, తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# గౌరారం లో కేసీఆర్ జన్మదిన వేడుకలు --



**అక్షర పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో మండల సీనియర్ నాయకులు తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ నాయకులు ఎస్ రాములు కార్యకర్తలు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అనసూయ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు, పోరాటాలు మరియు ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలను స్మరించుకున్నారు. తెలంగాణ అభివృద్ధి దిశగా ఆయన చూపిన మార్గం ఎప్పటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో

### జింబాబ్వే చేతిలో మా పరువు...

# ఆస్ట్రేలియా కెప్టెన్ సంచలనం !

**శ్రీలంక చేతిలో ఓటమి పాలు కావడంపై మిచెల్ మార్ష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జింబాబ్వే చేతిలో తమ పరువు ఉందన్నారు.**




ఒకప్పుడు ప్రపంచ దేశాలను గడ గడ లాడించిన ఆస్ట్రేలియా పరిస్థితి ఇప్పుడు దారుణంగా తయారైంది. జింబాబ్వే లాంటి చిన్న జట్టు చేతిలో కూడా ఓడిపోతున్న ఆస్ట్రేలియా, ఇప్పుడు టీ20 వరల్డ్ కప్ నుంచి ఎలిమినేట్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఈ మేరకు తాజాగా ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించారు. తమ భవిష్యత్తు జింబాబ్వే చేతిలో ఉందని.. ఒకవేళ టీ20 వరల్డ్ కప్ నుంచి తమ జట్టు ఓడిపోతే ఘోర అవమానాన్ని ఎదుర్కొంటుందని ఎమోషనల్ అయ్యారు ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్.

శ్రీలంక చేతిలో చిత్తుగా ఓడిన ఆస్ట్రేలియా

టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా సోమవారం ఆస్ట్రేలియా, శ్రీలంక మధ్య కీలక మ్యాచ్ జరిగింది. శ్రీలంకలోని పల్లెకెలె స్టేడియం వేదికగా ఈ రెండు జట్లు తలపడ్డాయి. ఇక ఇది హోమ్ గ్రౌండ్ కావడంతో శ్రీలంక రెచ్చిపోయి ఆడింది. దానికి తగ్గట్టుగానే ఆస్ట్రేలియాను చిత్తు చేసి ఏకంగా ఎనిమిది వికెట్ల తేడాతో విక్టరీ అందుకుంది శ్రీలంక. ఈ విజయంతో సూపర్ 8 నాకౌట్ లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ఆస్ట్రేలియా మాత్రం గడ్డు పరిస్థితిలోకి వెళ్ళింది. సోమవారం జరిగిన మ్యాచ్ లో ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లు ఆడి, 181 పరుగుల వద్ద కుప్పకూలింది. ట్రావిస్ హెడ్ 56 పరుగులు సాధించగా కెప్టెన్ మిచెల్ మార్ష్ 54 పరుగులతో ఇరగదీశారు. ఈ ఇద్దరు మినహా ఎవరు కూడా ఆస్ట్రేలియాలో రాణించలేదు. దీంతో 181 పరుగుల వద్ద ఆగిపోయింది ఆస్ట్రేలియా. అయితే ఈ లక్ష్యాన్ని శ్రీలంక టీం అత్యంత వేగంగా ఛేదించింది. 18 ఓవర్లలోనే రెండు వికెట్లు నష్టపోయి కొట్టేసింది. ఇందులో నిస్సాంక సెంచరీతో రెచ్చిపోయాడు. కేవలం 52 బంతుల్లో సెంచరీ కొట్టాడు. ఈ దెబ్బకు ఆస్ట్రేలియా ఓడిపోయి శ్రీలంక విజయం సాధించింది.

శ్రీలంక చేతిలో ఓటమిపై మిచెల్ మార్ష్ కామెంట్స్

సోమవారం జరిగిన శ్రీలంక మ్యాచ్ లో ఆస్ట్రేలియా ఓటమిపై స్పందించారు కెప్టెన్ మిచెల్ మార్ష్. అన్ని విభాగాల్లో శ్రీలంక అద్భుతంగా రాణించి.. ఇరగదీసిందన్నారు. కానీ తమ జట్టు మాత్రం దారుణంగా విఫలమైందని తప్పు ఒప్పుకున్నారు మిచెల్ మార్ష్. ఈ ఓటమి తమ జట్టుకు అవమానకరం అంటూ వ్యాఖ్యానించారు. వరుసగా రెండు మ్యాచ్ లలో ఓడిపోవడం దారుణం అన్నారు. ఇది నిజంగా సిగ్గుచేటు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక ఇప్పుడు మా చేతుల్లో ఏమీ లేదు... మా పరువు మొత్తం జింబాబ్వే చేతిలో ఉందని వెల్లడించారు. వాళ్లు ప్రతి మ్యాచ్ లో ఓడిపోతేనే తమకు లాభం జరుగుతుందన్నారు. ఒకవేళ జింబాబ్వే, ఐర్లాండ్ పై విజయం సాధిస్తే.. తమ జట్టు ఎలిమినేట్ కావాల్సి వస్తుందని పేర్కొన్నారు మిచెల్ మార్ష్. దీనికి కూడా అభిమానుల సిద్ధంగా ఉండాలని వెల్లడించారు.

### ఇంగ్లాండ్‌కు ముచ్చెమటలు పట్టించిన ఇటలీ..

# అసాధారణ పోరాటం చేసినా ఓటమే



టీ20 వరల్డ్ కప్‌లో ఇంగ్లాండ్ జట్టు సూపర్-8కు అర్హత సాధించింది. సోమవారం జరిగిన తమ ఆఖరి గ్రూపు మ్యాచ్‌లో ఇటలీపై గెలిచి టోర్నీలో ముందడుగు వేసింది. ఇటలీ ఓడినప్పటికీ అసాధారణ పోరాట పటిమ కనబరిచింది. 200లకుపైగా స్కోరు చేసినప్పటికీ ఇంగ్లాండ్ గెలవడానికి శ్రమించాల్సి వచ్చింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 202 రన్స్ చేసింది. ఈ భారీ స్కోరు చేయడానికి విల్ జాక్స్ కారణం. అతను అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. మెరుపు ఆట ఆడిన అతను 22 బంతుల్లో 53 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. మిగతా వారిలో బాంటన్(30), ఫిలిప్ సాల్ట్(28), బెథెల్(23), సామ్ కర్రన్(25) విలువైన రన్స్ జోడించారు. ఇక, 203 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఇటలీ ఏ మాత్రం బెదరలేదు. మొదట 22 రన్స్‌కే 3 వికెట్లు పడటంతో ఇటలీ 100లోపే ఆలౌట్ అయ్యేలా కనిపించింది. కానీ, బెన్ మానెంటి(60) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అతనికితోడు జస్టిన్ మోస్కా(43) కూడా రాణించాడు. దీంతో ఇటలీ 114/3 స్కోరుతో మంచి స్థితిలో నిలిచింది. స్వల్ప వ్యవధిలోనే మానెంటి, మోస్కా అవుటైనా.. గ్రాంట్ స్టీవార్ట్(45) భారాన్ని మీదేసుకున్నాడు. అతను కూడా దూకుడుగా ఆడాడు. దీంతో ఆఖరి ఐదు ఓవర్లలో 67 రన్స్ చేయాల్సి రావడంతో ఇంగ్లాండ్‌కు ఇటలీ షాకిస్తుందేమో అనిపించింది. కానీ, సామ్ కర్రన్ అద్భుతంగా బౌలింగ్ చేసి ఇటలీని నిలువరించాడు. 20 ఓవర్లలో ఇటలీ 178 పరుగులు చేసి ఆలౌటవవడంతో ఇంగ్లాండ్ 24 పరుగుల తేడాతో విజయ తీరాలకు చేరింది. గ్రూపు-సి నుంచి వెస్టిండీస్, ఇంగ్లాండ్ సూపర్-8కు వెళ్లడంతో స్కాట్లాండ్, ఇటలీ, నేపాల్ ఎలిమినేటర్ అయ్యాయి.

### మహిళలు కేవలం పిల్లల్ని కనే యంత్రాలేనా..

# ఆరోగ్యం వ్యక్తిగత హక్కు కాదా

**అనేక కుటుంబాల్లో మహిళల ఆరోగ్యాన్ని మాతృత్వం, శృంగార దృక్కోణంలోనే చూస్తున్నారని స్త్రీ వాదులు అంటున్నారు.**

పెళ్లై కనీసం ఆర్నెల్లు కూడా కాలేదు. పని ఒత్తిడో, మరేదైనా కారణమో కానీ.. ఈ మధ్య తరచుగా తనకు తలనొప్పి వస్తోందని చెప్పిన రిత్వికకు వాళ్లింట్లో వాళ్లు చెప్పిన జాగ్రత్తలు విని ఒకింత ఆశ్చర్యం వేసింది. ఎందుకంటే.. వారు చెప్పిన దాంట్లో ఈమె తలనొప్పికి సంబంధించిన సమస్యకంటే.. ఆమె భవిష్యత్తులో గర్భధారణకు, తల్లి అయ్యేందుకు అది ఇబ్బందిగా మారుతుందేమోనన్న విషయంపైనే ఎక్కువగా చర్చిస్తున్నారు. ఇలా అయితే భర్తతో సాన్నిహిత్యం వేళ సంతోషంగా ఉండలేవేమో.. పిల్లల్ని కనడం కష్టమవుతుందేమో! అలా జరగకూడదంటే.. జర జాగ్రత్తగా ఉండు అని సలహాలిస్తున్నారు. చాలామందికి ఇందులో తప్పేముంది? అనిపిస్తుండవచ్చు. కానీ ప్రత్యక్షంగా అనుభవించే వారికి మాత్రం ఒక విధమైన బాధ, ఆవేదన వెంటాడుతుంది. ఎందుకంటే.. ఇక్కడ సదరు మహిళ తలనొప్పి తగ్గాలన్న ఆలోచన, ఆరాటం కంటే.. ఆమె మాతృత్వానికి పనికొస్తుందా లేదా అనే విషయంపైనే ఫోకస్ చేస్తున్నారు. ఒక్క రిత్వికనే కాదు.. ఆధునిక కాలంలోనూ అనేకమంది మహిళలు ఎదుర్కొంటున్న సమస్య ఇది.

ఈ రోజుల్లో వివక్ష లేదా

ఈరోజుల్లో మహిళల పట్ల వివక్ష ఎక్కడిది అంటుంటారు చాలామంది. అయితే ఇది వందశాతం నిజం మాత్రం కాదంటున్నారు స్త్రీ వాదులు. ఒకప్పటితో పోలిస్తే పలు విషయాల్లో వివక్ష తగ్గి ఉండవచ్చు. సమానత్వ భావన పెరిగి ఉండవచ్చు. కానీ బయటకు కనిపించని అనేక అంశాల్లో అసమానతలు, అణచివేతలు, మహిళలపట్ల వివక్ష ఏదో ఒక రూపంలో నేటికీ కొనసాగుతోందని చెబుతున్నారు. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదు. పైగా వారు చులకన చేయబడుతున్నారు. కుటుంబాల్లో, సమాజంలో నిర్లక్ష్యం చేయబడుతున్నారు. అందుకు చక్కటి ఉదాహరణ అనేక కుటుంబాల్లో మహిళల ఆరోగ్యాన్ని కేవలం తల్లితనం(మాతృత్వం) దృక్కోణంలోనే చూడటం అంటున్నారు ప్రముఖ స్త్రీ వాద రచయిత ప్రీతి సింగ్. మహిళల శరీరాలను తరచూ భవిష్యత్ పునరుత్పత్తి కోసం ఉపయోగపడే స్థలాలుగా మాత్రమే చూస్తున్నామని ఆమె విమర్శిస్తారు. వారి ఆరోగ్యాన్ని వారి సొంత బాగోగుల కోసం కాకుండా, ఇంకా పుట్టని బిడ్డ కోసం ముందుగా జాగ్రత్త చేసే విధంగా పరిగణిస్తామని చెబుతారు. ఈ విధమైన పురుషాధిక్య లేదా మాతృస్వామ్య భావజాలం నుంచి సమాజం, మహిళలు పూర్తిగా బయటపడాలని సూచిస్తారు.

శృంగారం.. మాతృత్వమే ముఖ్యమా!

మైగ్రేన్, తొలనొప్పి, పీరియడ్ పెయిన్, కడుపు నొప్పి, కాళ్లూ చేతులు లాగడం, కడుపులో ఉబ్బరం.. ఇలా అనేక సమస్యలు సాధారణంగా మహిళలు ఎదుర్కొంటుంటారు. ఆయా సందర్భాల్లో అవి ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులు, చుట్టు పక్కల ప్రజలు, సమాజం బాలికలను, మహిళలను, ముఖ్యంగా కొత్తగా పెళ్లయిన స్త్రీలను చూసే కోణంలో, పరామర్శించడంలో,, సానుభూతి చూపడంలో పురుషులతో పోలిస్తే చాలా తేడా ఉంటుంది.

## వరల్డ్‌కప్,లో జట్టు విజయాల్లో కీలక పాత్ర- 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్'గా స్మృతి మంధాన

**టీమ్‌ఇండియా ఓపెనర్ స్మతి మంధానకు మరో అవార్డు- బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు సొంతం**



టీమ్‌ఇండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకున్నారు. 2025 ఏడాదికి గానూ ప్రతిష్టాత్మక బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి సొంతం చేసుకున్నారు. గతేడాది (2025) టీమ్‌ఇండియా ఐసీసీ వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)ను రెండోసారి ఒమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలబెట్టినందుకు ఆమెకు ఈ అవార్డు దక్కింది.

వైస్ కెప్టెన్, కెప్టెన్‌గా అదుర్స్

2025లో జరిగిన ఐసీసీ ఒమెన్ వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియాకు స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ టోర్నీలో 434 పరుగులు సాధించి భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ క్రమంలో ఆర్సీబీ జట్టుకు వరుసగా రెండోసారి డబ్ల్యూపీఎల్ ట్రోఫీని అందించారు. దీంతో తన నాయకత్వ పటిమను మరోసారి నిరూపించుకున్నారు.

తీవ్ర పోటీ మధ్య స్మృతికి దక్కిన అవార్డు

అయితే తీవ్రమైన పోటీని ఎదుర్కొని 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి మంధాన దక్కించుకున్నారు. టీమ్‌ఇండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, చెస్ సంచలనం దివ్యా దేశ్‌ముఖ్, షూటర్ సురుచి సింగ్, అథ్లెట్ జ్యోతి యర్రాజీ ఈ అవార్డు కోసం పోటీపడ్డారు. అయితే ఆఖరికి 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు స్మృతి మంధానాకే వరించింది.

స్మృతి ఏమందంటే

అయితే తనకు వచ్చిన అవార్డుపై మహిళా క్రికెటర్ స్మృతి మంధాన స్పందించింది. తనకు 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇచ్చినందుకు బీబీసీకి ధన్యవాదాలు తెలిపింది. 2025 మహిళా క్రికెట్‌కు చాలా ప్రత్యేకమైన సంవత్సరమని పేర్కొంది. ముఖ్యంగా వరల్డ్ కప్ గెలవడంలో తన వంతు సహకారం అందించినందుకు చాలా సంతోషంగా ఉందని స్పష్టం చేసింది.

ఇంకా అవార్డుల విజేతలు ఎవరంటే

బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డుల విజేతలను ప్రకటించింది. టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్, పారాలిపింక్ స్టార్ దీపా మాలిక్, లాంగ్ జంప్ ఐకాన్ అంజు బాబీ జార్జ్‌లతో కూడిన గ్రాండ్ జ్యూరీ ఈ అవార్డు విజేతలను ఎంపిక చేసింది. చెస్ గ్రాండ్ మాస్టర్ దివ్యా దేశ్‌ముఖ్ 2025 సంవత్సరానికి గానూ బీబీసీ 'ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును దక్కించుకున్నారు. 2024 పారిస్ పారాలింపిక్స్‌లో అథ్లెటిక్స్ విభాగంలో దేశానికి రెండు కాంస్య పతకాలు అందించిన ప్రీతి పాల్ 'పారా స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికైంది. షూటర్ అంజలి భగవత్ బీబీసీ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును సాధించింది.

కెరీర్ విషయానికొస్తే

కాగా, 16 ఏళ్ల వయసులో స్మృతి మంధాన అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇప్పటివరకు 7 టెస్టులు ఆడి 629 పరుగులు చేసింది. అందులో రెండు సెంచరీలు, మూడు అర్ధ శతకాలు ఉన్నాయి. అలాగే 117 వన్డేల్లో 5,322 రన్స్ బాదింది. అందులో 14 శతకాలు, 34 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 158 టీ20లు ఆడిన స్మృతి ఒక సెంచరీ, 31 అర్ధ శతకాలు చేసింది. ఓవరాల్‌గా పొట్టి ఫార్మాట్లో 4,118 పరుగులు చేసింది. అయితే అన్ని ఫార్మాట్లో కలిపి 17 శతకాలు బాదింది. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్ అన్ని ఫార్మాట్లలో కలిపి అత్యధిక సెంచరీలు చేసిన మహిళా క్రికెటర్‌గా నిలిచేందుకు ఓ అడుగు దూరంలో ఉంది. ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్ మెగ్ లానింగ్ కూడా అంతర్జాతీయ ఫార్మాట్‌లో (17 సెంచరీలు) బాదింది. దీంతో ఈ రికార్డు ప్రస్తుతం ఇద్దరి పేరిట ఉంది.

## ఒకప్పుడు క్రేజీ గేమ్ - ఇప్పుడు వార్ వన్ సైడ్- భారత్ పాక్ మ్యాచ్‌ల లెక్కలు ఏం చెబుతున్నాయి

**భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌ల్లో పోటీతత్వం తగ్గుతోందా?- మునుపటి వాడి వేడి తగ్గిందా టోర్నీ ఏదైనా, వేదిక ఏదైనా దాయాది మ్యాచ్ లో ఏకపక్ష పోరు!**




భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌లో వేడి తగ్గుతోందా? ఒకప్పుడు దాయాదుల పోరులో ఉండే పోటీతత్వం ఇప్పుడు కనిపించడం లేదా మ్యాచ్ లన్నింటినీ భారత్ ఏకపక్షంగా కొట్టేస్తుందా గత కొన్ని టోర్నమెంట్‌ల్లో పరిస్థితి చూసుకుంటే ఈ ప్రశ్నలకు ఔను అనే సమాధానమే వస్తుంది. ఒకప్పుడు క్రికెట్ గ్రౌండ్‌లో దాయాదుల పోరు అంటే ఆ కిక్కే వేరుగా ఉండేది. భారత్- పాక్ జట్లు ఆడుతున్నాయంటే చాలు ప్రపంచం మొత్తం ఆగిపోయి ఆ మ్యాచ్ వైపే చూసేది. ఇరు దేశాల చరిత్ర, రాజకీయ పరిస్థితులు అన్నీ ఒక్కో బంతిపై ఆధారపడి ఉన్నట్లు ఫీల్ అయ్యేవాళ్లు. కానీ గతకొన్ని టోర్నీల్లో ఈ పోరు చూస్తుంటే ఆ సీన్ మొత్తం మారిపోయినట్లు అనిపిస్తుంది. పాత రోజుల్లో ఉండే ఆ థ్రిల్ ఇప్పుడు కనుమరుగైందా? అనే అనుమానం క్రికెట్ అభిమానుల్లో మొదలైంది. అసలు ఇది గట్టి పోటీనా లేక కేవలం వన్ సైడ్ షోనా అని మరికొందరు చర్చించుకుంటున్నారు.

కొలంబోలో టీమ్‌ఇండియా విధ్వంసం!

తాజాగా టీ20 ప్రపంచకప్ లో జరిగిన గ్రూప్- ఏ మ్యాచ్‌లో భారత్ 61 పరుగుల భారీ తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. టాస్ గెలిచిన పాక్ బౌలింగ్ ఎంచుకోగా భారత్ 20 ఓవర్లలో 175 పరుగులు సాధించింది. ఇషాన్ కిషన్ 77 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోర్ అందించాడు. అనంతరం ఛేదనలో పాక్ 18 ఓవర్లలోనే 114 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. భారత బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్య, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ విజృంభించడంతో పాకిస్థాన్ ఇన్నింగ్స్ ఏ దశలోనూ ఛేదన దిశగా సాగలేదు. ఆరంభం నుంచే మనోళ్లు వికెట్లు తీసి పాక్ బ్యాటర్లను కట్టడి చేశారు. దీంతో పాకిస్థాన్ కనీసం పోరాడకుండానే చేతులెత్తేసింది. ఇలా మరోసారి ఇండోపాక్ మ్యాచ్ వార్ వన్‌సైడ్ అయ్యింది.

అప్పట్లో హోరాహోరీ

క్రికెట్ చరిత్రను ఒక్కసారి తిరగేస్తే ఒకప్పుడు ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ అంటే ఊపిరి బిగబట్టి చూసేంత ఉత్కంఠ ఉండేది. హోరాహోరీ మ్యాచ్‌లతో ఫుల్ కిక్ వచ్చేది. కొన్నిసార్లు భారత్‌పై పాకిస్థాన్ నెగ్గింది కూడా. ముఖ్యంగా 1970 నుంచి 2000 వరకు ఇరు దేశాల మధ్య తరచుగా సిరీస్‌లు జరగడం వల్ల పాక్ జట్టు కొన్ని విభాగాల్లో భారత్ పై పైచేయి సాధించింది. టెస్ట్ క్రికెట్‌లో ఇరుజట్ల మధ్య 59 మ్యాచులు జరగ్గా అందులో అత్యధికంగా పాకిస్థాన్ నెగ్గడం విశేషం. ఇందులో పాక్ 12 గెలిస్తే, భారత్ 9 విజయాలకే పరిమితమైంది. మిలిగిన 38 మ్యాచులు డ్రాగా ముగిశాయి. అంటే అప్పట్లో పోటీ ఎంత తీవ్రంగా ఉండేదో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఇక వన్డే సిరీస్‌లు కలిపి చూస్తే పాక్ 73 మ్యాచ్‌ల్లో గెలవగా, భారత్ మాత్రం 58 విజయాలే నమోదు చేసింది.

ఆ తర్వాత సీన్ మారింది

కానీ, 2000 సంవత్సరం తర్వాత సీన్ మారింది. 1970 నుంచి 2000 వరకు పాక్‌కు ఉన్న అడ్వాంటేజ్‌ను టీమ్‌ఇండియా ఇప్పుడు పూర్తిగా తుడిచిపెట్టేసింది. ఓసారి నంబర్స్ చూస్తే మాత్రం భారత్ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. వన్డే వరల్డ్ కప్ లో పాక్‌పై భారత్ రికార్డ్ 8-0 తో ఉంది. ఇక టీ20 ప్రపంచకప్ లో కూడా భారత్ 8-1 తో లీడ్‌లో కొనసాగుతోంది. టీ20లో కేవలం 2021 ఎడిషన్‌లోనే పాక్ ఒక విజయం సాధించగలిగింది. ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం రెండు జట్లు 3- 3 తో సమానంగా ఉన్నా, ఐసీసీ టోర్నీల్లో ఓవరాల్‌గా చూస్తే భారత్ 19- 4 తో అత్యధిక విజయాలతో ఉంది. మారుతున్న క్రికెట్‌కు అనుగుణంగా టీమ్‌ఇండియా తనను తాను అప్డేట్ చేసుకుంటూ పవర్ఫుల్ టీమ్‌గా ఎదిగితే, పాక్ మాత్రం ఆ పాత ఆటతీరు నుంచి బయటపడలేకపోతోంది.

అసలు పోటీయే కాదు!


భారత్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా పాక్‌తో మ్యాచ్ విషయంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. గతేడాది ఆసియా కప్ సమయంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ఈ రైవల్రీ గురించి అడగటం మానేయాలని సూటిగా చెప్పాడు. రెండు జట్లు 15-20 మ్యాచులు ఆడితే అందులో హెడ్ టు హెడ్ 8-7 లేదా 7-7 ఉంటేనే దాన్ని ఒక గట్టి పోటీ అనవచ్చని అన్నాడు. అంతే కానీ 13-0 లేదా 10-1 లాంటి రికార్డులు ఉంటే అది పోటీ అనిపించుకోదని స్పష్టం చేశాడు. వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ కూడా తాము పాక్‌ను కేవలం ఒక ప్రత్యర్థి జట్టుగానే చూస్తున్నామని, ఆ రైవల్రీ గురించి ఆలోచించడం లేదని చెప్పాడు.

దిగ్గజాలు, సెలబ్రిటీల విమర్శలు

మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ భారత్ ఆధిపత్యాన్ని చూసి ఆ జట్టు మీద సెటైర్లు వేశాడు. పాక్ మాజీ స్పిన్నర్ డానిష్ కనేరియా కూడా పాక్ క్రికెట్ ప్రమాణాలు పడిపోవడం వల్లే ఈ మ్యాచ్‌పై హైప్ తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశాడు. పరేష్ రావల్, అజయ్ దేవగన్, ఆయుష్మాన్ ఖురానా లాంటి స్టార్ హీరోలు కూడా సోషల్ మీడియా వేదికగా భారత్ విజయాన్ని కొనియాడారు. డైరెక్టర్ కునాల్ కోహ్లీ అయితే ఇది ఇప్పటివరకు జరిగిన మ్యాచుల్లో అత్యంత బోరింగ్ మ్యాచ్ అని, ప్రస్తుతం ఉన్న పాక్ టీమ్ ఐపీఎల్ జట్లను కూడా గెలవలేదని ఘాటుగా విమర్శించారు.

## భారత్ ఎగుమతులు పెరిగాయ్ జనవరిలో రూ.7.30 లక్షల కోట్ల ఎక్స్‌పోర్ట్స్ వాణిజ్య లోటు డబుల్ కేంద్రం

**2026 జనవరిలో 13.16 శాతం పెరిగిన భారత్ ఎగుమతులు- రూ.6.45 లక్షల కోట్ల నుంచి రూ.7.30 లక్షల కోట్లకు జంప్- రూ.48వేల కోట్ల నుంచి రూ.94వేల కోట్లకు పెరిగిన వాణిజ్య లోటు**



ఈ ఏడాది జనవరిలోనూ విదేశాలకు భారతదేశ వస్తు, సేవల ఎగుమతులు 13.16 శాతం పెరిగాయి. 2025 జనవరిలో భారత్ రూ.6.45 లక్షల కోట్ల ఎగుమతులు చేయగా, ఈ సంవత్సరం అదే నెలలో రూ.7.30 లక్షల కోట్లు విలువైన ఎగుమతులను సాధించింది. ఇక దిగుమతులు సైతం 18.77 శాతం పెరిగాయి. 2025 జనవరిలో విదేశాల నుంచి భారత్ రూ.6.94 లక్షల కోట్లు విలువైన వస్తు,సేవలను దిగుమతి చేసుకుంది. 2026 జనవరిలో మన దేశం చేసుకున్న దిగుమతుల విలువ మరింత పెరిగి రూ.8.24 లక్షల కోట్లకు చేరింది. ఈవివరాలను కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ సోమవారం మీడియాకు వెల్లడించారు. ఈ సంవత్సరం జనవరిలో భారత్ రూ.94వేల కోట్ల (10.38 బిలియన్ డాలర్ల) వాణిజ్య లోటును ఎదుర్కొందని ఆయన తెలిపారు. 2025 జనవరిలో ఏర్పడిన రూ.48వేల కోట్ల (5.39 బిలియన్ డాలర్ల) వాణిజ్య లోటుతో పోలిస్తే ఇది రెట్టింపు అన్నారు. మొత్తం మీద విదేశాలకు వస్తు,సేవల ఎగుమతిలో భారత్ వేగం కొనసాగిందని రాజేశ్ అగర్వాల్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2025 - 2026)లో భారత్ మొత్తం ఎగుమతుల విలువ రూ.78 లక్షల కోట్లు (860 బిలియన్ డాలర్ల) దాటే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఇందులో ఒక్క సేవారంగ ఉత్పత్తుల ఎగుమతుల విలువే రూ.37.19 లక్షల కోట్ల దాకా ఉంటుందన్నారు.

10 నెలల్లో భారత్ సాధించిన ఫలితాలివీ

"2025 జనవరితో పోలిస్తే 2026 జనవరిలో విదేశాలకు భారతదేశ వస్తువులు, సరుకుల ఎగుమతి విలువ రూ.3.29 లక్షల కోట్ల నుంచి రూ.3.31 లక్షల కోట్లకు పెరిగింది. ఇక ఇదే వ్యవధిలో భారతదేశ సేవారంగ ఉత్పత్తుల ఎగుమతి విలువ రూ.3.15 లక్షల కోట్ల నుంచి రూ.3.98 లక్షల కోట్లకు పెరిగింది. 2024 ఏప్రిల్ నుంచి 2025 జనవరి మధ్యకాలంలో రూ.61.59 లక్షల కోట్ల వస్తు,సేవల ఎగుమతులు చేసిన భారత్, 2025 ఏప్రిల్ నుంచి 2026 జనవరి మధ్యకాలంలో రూ.65.38 లక్షల కోట్ల ఎగుమతులు చేసింది. స్థూలంగా ఈ ఆర్థిక సంవత్సరం తొలి 10 నెలల్లో (2025 ఏప్రిల్ - 2026 జనవరి) భారతదేశ ఎగుమతుల విలువ 6.15 శాతం పెరిగింది. ఈ వ్యవధిలో అదనంగా రూ.3.62 లక్షల కోట్ల ఎగుమతులను మనం సాధించగలిగాం. వస్తు,ఉత్పత్తులతో పాటు సేవల ఎగుమతుల్లోనూ పురోగతిని నమోదు చేశాం" అని కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వివరించారు.

ట్రేడ్ డీల్‌పై వచ్చే వారం వాషింగ్టన్‌లో చర్చలు

భారత్ - అమెరికా ట్రేడ్ డీల్‌పై లీగల్ అగ్రిమెంట్‌కు అవసరమైన కార్యాచరణపై వచ్చే వారం వాషింగ్టన్ వేదికగా చర్చలు జరుగుతాయని కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వెల్లడించారు. దీనిపై అమెరికా ప్రతినిధులతో చర్చించేందుకు చీఫ్ నెగోషియేటర్ దర్పణ్ జైన్ సారథ్యంలో భారత ప్రతినిధుల బృందం అమెరికాకు వెళ్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతానికి వాణిజ్య ఒప్పందంపై అమెరికా, భారత్ ప్రతినిధుల మధ్య వర్చువల్‌గా సంప్రదింపులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ డీల్‌పై లీగల్ అగ్రిమెంట్‌ను రాయడానికి, దానిపై ఇరుదేశాలు ఏకాభిప్రాయానికి రావడానికి కొంత సమయం పడుతుందన్నారు. ఈ ఏడాది మార్చి నెలాఖరు కంటే ముందే అమెరికాతో భారత్ ట్రేడ్ డీల్ కుదిరే అవకాశం ఉందని రాజేశ్ అగర్వాల్ పేర్కొన్నారు. కెనడాతోనూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే దిశగా భారత్ ముమ్మర కసరత్తు చేస్తోందన్నారు. దీనితో ముడిపడిన టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లకు భారత్, కెనడాల ప్రతినిధులు ఇప్పటికే తుదిరూపును ఇచ్చారన్నారు.

అమెరికా మార్కెట్ భారత్‌లోని ఆ రంగాలకు ఆరోప్రాణం

"అమెరికా అనేది భారత్‌కు బలమైన మార్కెట్. భారత్‌లోని కార్మిక ఆధారిత రంగాలకు అమెరికా మార్కెట్ ఆరో ప్రాణం లాంటిది. భారత్‌కు చెందిన వస్తు,సేవలపై అమెరికా విధించనున్న 18 శాతం సుంకం విషయానికొస్తే, ఆసియా ఖండంలోనే ఇంతకంటే ఎక్కువ అమెరికా సుంకాలను భరిస్తున్న దేశాలు చాలానే ఉన్నాయి. ఈ సుంకాలను వినియోగదారులు, పరిశ్రమలకు బదిలీ చేస్తే, భారత్‌కు అమెరికా మార్కెట్‌లోకి పూర్తిస్థాయి ప్రవేశం లభిస్తుంది. తప్పకుండా అమెరికా మార్కెట్‌లో ఇతర దేశాలతో భారత వస్తు,ఉత్పత్తులు పోటీపడగలవు. గత క్రిస్మస్ సమయంలో భారత ఎగుమతిదారులు గడ్డుకాలాన్ని చవిచూశారు. అమెరికా మార్కెట్ గిరాకీని వాళ్లు మిస్సయ్యారు. రాబోయే కాలంలో ఈ సమస్య ఉండదు. దేశ రైతులు, మత్స్యకారులు, పాడి రైతులు, డైరీల గురించి ఆలోచించే అన్ని ట్రేడ్ డీల్స్ కుదుర్చుకుంటున్నాం. సున్నిత రంగాలను కాపాడుకుంటున్నాం" అని కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ తెలిపారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com